ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-11-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 280, పేజీలు : 12 వెల : 6.50

## బ్రిటన్ విద్యామంత్రి రాజీనామా

## నేపాల్‌లో భారీ భూకంపం.. ఆరుగురు మృతి

9లో

# గ్రామీణ యువతకు ఉపాధి



## ప్రతి గ్రామంలో ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీలు

## పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటి స్కిల్ యూనివర్సిటీ: సీఎం జగన్

**విజయవాడ.నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ యువతకు ఐటి రంగంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పించేందుకు ప్రాధాన్యతను కల్పిస్తోంది. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా అధికారులు కార్యచరణ చేపట్టారు.ఇప్పటికి గ్రామాల్లో అత్యాధునిక డిజిటల్ లైబ్రరీలు, ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో పనులు చేపట్టింది.వర్క్ ఫ్రం హోమ్ సదుపాయాన్ని సాఫ్ట్‌వేర్‌యువతకు కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టింది. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ యువతకు వ్యవసాయ ఆధారిత రంగాల్లో పనిచేసేందుకు వీలుగా విద్యా కోర్సులను అందుబాటులోకి తీసుకుని వచ్చింది..దాంతో పాటుగా గ్రామీణ యువతకు ఐటిరంగంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కలి ్పంచే దిశలో చర్యలు చేపట్టింది.గ్రామాలన్నింటికి పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటు,డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు,వర్క్ ఫ్రం హోమ్‌నిర్వహణకు అవసరమైన సాంకేతికతను ఏర్పాటు చేస్తోంది. ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగరంగాల్లో అవసరతలకు అనుగుణంగా మానవవనరులను సద్వినియోగంపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మన యువతను తీర్చిది ద్దాలని సీఎం ప్రయత్నిస్తున్నారు.పరిశ్రమల స్థాపనద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటి స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే సీఎం ప్రకటించిన క్రమంలో నూతన పారి శ్రామిక విధానాన్ని అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగానే ఉపాధి అవకాశాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్ర మలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేసారు. గతంలో వారందించిన సమగ్ర నివేదికలకు అనుగుణంగా కార్యచరణ ఉండాలని తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం,అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం.,వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారు. ఇందుకు సంబంధించి ఉత్తమ మానవ వనరులను,పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామి కాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విష యంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల ఏర్పాటుకు అన్ని చర్యలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.మొత్తంగా 162కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు ≫2



బుధవారం రాష్ట్రపతి భవన్‌లో సిజెగా చంద్రచూడ్‌చే ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# 50వ సిజెఐగా జస్టిస్ చంద్రచూడ్

## ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

## రెండేళ్లు పదవిలో కొనసాగనున్న సిజె

**న్యూఢిల్లీ, నవంబరు 9:** భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ బుధవారం ప్రమాణస్వీకారం చేసారు. రాష్ట్రపతి భవన్‌లోజరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో పదవీప్రమాణం చేయించారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్, ప్రధాని మోడీతోపాటు కేంద్రమంత్రులు పలువురు హాజరుకాగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సైతం హాజరయ్యారు. దేశ సర్వోన్నత న్యాయపీఠానికి తండ్రీ కొడుకులు పనిచేయడం ఇదే మొదటిసారి. 44యేళ్ల కిందట జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ యశ్వంత్ విష్ణుచంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసారు. 22 ఫిబ్రవరి 1978నుంచి 1985 జులై 11వరకూ ఏడేళ్ల ఐదునెలలపాటు చీఫ్‌జస్టిస్‌గా కొనసాగారు. సుదీర్ఘ కాలం సిజెఐగా కొనసాగిన వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఇపుడు ఆయన తనయుడు అత్యున్నతపీఠాన్ని అధిరోహిస్తున్నారు. జస్టిస్ చంద్రచూడ్ రెండేళ్లపాటు ఆపదవిలో కొనసాగుతారు. 1959 నవంబరు 11న ముంబయిలో జన్మించిన చంద్రచూడ్ ఢిల్లీ సెయింట్‌స్టీఫెన్స్ కళాశాలలో ఎకనమిక్స్‌లో బిఎ, ఢిల్లీ వర్సిటీ క్యాంపస్ లాసెంటర్‌లో ఎల్లెల్బీ పూర్తిచేసారు. 1983లో అమెరికాలోని హార్వర్డ్ లా స్కూల్‌లో స్కాలర్‌షి మీద ఎల్‌ఎల్‌ఎం డిగ్రీలో చేరి ఆ బ్యాచ్‌లో టాపర్‌గా నిలిచి జోసెఫ్ హెచ్‌బిలే బహుమతి అందుకున్నారు.అదే యూనివర్సిటీ నుంచి జ్యుడిషియల్ సైన్సెస్‌లో పిహెచ్‌డి పూర్తిచేసారు. ముంబయి యూనివర్సిటీ, అమెరికాలోని ఒక్లహోమా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లాలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా కూడా కొన్నాళ్లు పనిచేసారు.అమెరికా నుంచి వచ్చిన తర్వాత మహారాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకుని బాంబే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ప్రాక్టీస్ ≫2

# ముసాయిదా ఓటర్ల జాబితా ఖరారు



## 3,98,54,093 సాధారణ, సర్వీస్ ఓటర్లతో ముసాయిదా

## 2,01,34,621 మహిళా ఓటర్లు, 1,9715,614 పురుష ఓటర్లు

## 3858 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు

## 2023 జనవరి 1 నాటికి 18యేళ్లు నిండేవారు ఓటర్లుగా నమోదు అయ్యేందుకు అర్హులు

## నిరాశ్రయులకూ ఓటరు కార్డు ఇవ్వాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయం

## 2023 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణ

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

**సచివాలయం, నవంబరు 9 ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా తెలిపారు. బుధ వారం అమరావతి సచివాలయం నాల్గో బ్లాక్‌లోని పబ్లిసిటీ సెల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్‌మీనా మాట్లాడుతూ మొత్తం 3,98,54, 093 మంది సాధారణ, సర్వీస్ ఓటర్లతో ఈ ము సాయిదా జాబితా ఖరారు చేయడం జరిగింద న్నారు. ఈ మొత్తం ఓటర్లతో 3,97,85,978 మంది సాధారణ ఓటర్లు కాగా మిగిలిన 68,115 మంది సర్వీసు ఓటర్లని తెలిపారు. ఈ ఓటర్లలో 2,01,34,621మంది మహిళా ఓటర్లు, 1,97,15, 614 మంది పురుష ఓటర్లు కాగా మిగిలిన 3858 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. తుది ఓటర్ల జాబితా 2022 తదుపరి ఈ ముసా యిదా ఓటర్ల జాబితాలో 2,41,463 మంది ఓట ర్లుగా నమోదు చేయడం జరిగిందని, 11,23,829 మందిని తొలగించడం జరిగిందన్నారు. ఈ తొల గించిన ఓటర్లలో 40,345మంది మరణించినట్లుగా, 31,158మంది వేరే ప్రాంతాలకు తరలి పోయి నట్లుగా మరియు 10,52,326మంది ఓటర్ల పేర్లు పునరావృతం అయినట్లుగా గుర్తించడం జరిగిం దన్నారు. గత ఏడాది ఓటర్ల జాబితాతో పోలిస్తే ప్రస్తుతముసాయిదా ఓటర్ల జాబితాలో 8,82,336 మంది ఓటర్లు తగ్గినట్లుగా మీనా తెలిపారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం అత్య ధిక స్థాయిలో ఓటర్లు ఉన్న జిల్లాలు వరుసగా అనం తపురం (19,13,813 ఓటర్లు), కర్నూలు (19,13, 654 ఓటర్లు), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (18,99,103 ఓటర్లు) జిల్లాలు కాగా, అత్యల్ప స్థాయిలో ఓటర్లు ఉన్న జిల్లాలు వరుసగా అల్లూరి సీతారామరాజు (7,15,990 ఓటర్లు), పార్వతీ పురం మన్యం (7,70,175 ఓటర్లు), బాపట్ల (12,66,110 ఓటర్లు) జిల్లాలు ఉన్నాయన్నారు. ముసాయిదాఓటర్ల జాబితాకు సంబంధించిన క్లైమ్స్ మరియు అభ్యంతరాలను ఈ ఏడాది డిశంబర్ 8వ తారీకు వరకూ స్వీకరించడం జరుగుతుందనా న్నరు. ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు నవంబర్ 19,20 మరియు డిశంబర్ 3,4 తేదీల్లో ప్రత్యేక క్యాంపైన్లను కూడా నిర్వహించడం జరుగు తుందన్నారు. 2023 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే వాళ్లు ఓటర్లుగా నమోదు అయ్యేందుకు అర్హులని, 2023 ఏప్రిల్, జూలై మరియు అక్టోబర్ 1 నాటికీ 18ఏళ్లు నిండే వాళ్లు కూడా ఓటర్లుగా నమోదుఅయ్యేందుకు ముందుగా ధరఖాస్తు చేసుకో వచ్చునన్నారు. ఈసారి నిరాశ్రయులకూ ఓటరు కార్డు ఇవ్వాలని భారతఎన్నికల సంఘం నిర్ణయిం చిందని, ఎలాంటి గుర్తింపు లేకపోయినా విచారణ అనంతరం వారికి ఓటరు కార్డు జారీ చేయడం జరు గుతుందన్నారు. 2023జనవరి 5వ తేదిన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని మీనా తెలిపారు. ఓటరు కార్డుకోసం ఆధార్‌ను తప్పని సరి చేయడం జరగలేదని,అయితే ఓటరుకార్డుతో ఆధార్ అనుసంధాన ప్రక్రియ ఇప్పటికే 60శాతం మేర పూర్తయిందన్నారు.ఓటరు నమోదు ప్రక్రియలో వాలంటీర్ల సేవలను వాడుకోవద్దని ≫2

## జగన్ నైతికంగా పతనం: చంద్రబాబు

**మంగళగిరి, నవంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన పాలనాతీరు, విద్వేష రాజకీయాల కారణంగా తనను ఎన్నుకున్న పులివెందులకు చెడ్డపేరు తెస్తున్నారని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్‌రెడ్డి తన రివర్స్ పాలనతో సొంత నియోజకవర్గ ప్రజల నుంచి కూడా వ్యతిరేకత తెచ్చుకున్నారని చంద్రబాబు పేర్కొన్నారు.వివేకా హత్యపై సమాధానం చెప్పలేక,విద్వేష రాజకీయాల కారణం ≫2

## అయ్యన్న భూకబ్జా కేసుపై దర్యాప్తు కొనసాగించవచ్చని హైకోర్టు ఆదేశం

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం నాయకుడు,మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు భూమికబ్జా వ్యవహారంలో నమోదు చేసిన కేసును సిఐడి దర్యాప్తు కొనసాగించవచ్చునని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.అయన్నపై నమోదైన కేసులో సెక్షన్ 467 చెల్లదని కోర్టు తెలిపింది. సీఆర్‌పీసీ నిబంధనల ప్రకారం 41ఏ కింద నోటీసులు జారీ



చేసి విచారణ చేపట్టాలని సిఐడి అధికారులకు ఏపీ హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది.ఈ కేసులో నమోదు చేసిన అంశాలకు అనుగుణంగా సిఐడి దర్యాప్తు చేసుకోవచ్చునని న్యాయస్థానం తెలిపింది.కేసు విచారణ సిఐ డికి అయ్యన్న పాత్రుడు కచ్చితంగా సహ కరించాలని ఆదేశించింది. నకిలీ ఎన్‌ఓసీ సమర్పించి 0.16 సెంట్ల జలవనరులశాఖ భూమిని కబ్జా చేసారని ఆరోపిస్తూ సిఐడి అయ్యన్నపాత్రుడు,ఆయన ఇద్దరు కుమారుల పైన కేసును నమోదు చేసింది.ఈ కేసు అక్రమమని,తాను ఎలాంటి కబ్జాల ≫2



బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, భోజనం రుచి చూస్తున్న ఎంపీడీవో శ్రీహరి

# కోడి గుడ్లు కాకులెత్తుకెళ్లాయి!

## నిర్వాహకుల సమాధానంపై ఎమ్మెల్యే ఆగ్రహం

## నాణ్యత లేని కూరలు, చిమిడిన పలావు

## వేగూరు ఉన్నత పాఠశాలలో ఇదీ పరిస్థితి

**కోవూరు, నవంబరు 9 ప్రభాతవార్త :** ఇది సాంబారా, లేక కుర్మానా.. మీ బిడ్డలకు అయితే ఇదే విధంగా వండి పెడతారా.. 150మంది పిల్లలు ఉంటే 115 గుడ్లే వండితే మిగిలిన 35 మంది ఏం తినాలి.. ప్రభుత్వం ఏమో జగనన్న గోరుముద్ద పథకానికి కోట్లాది రూపాయల నిధులు వ్యయం చేస్తుంటే పలు పాఠశాలల్లో మాత్రం విద్యార్థులకు నీళ్ల కుర్మా, చిమిడిన పలావు, చాలినన్ని గుడ్లు కూడా ఇవ్వకపోతే వారిలో పౌష్టికాహార పాళ్లు ఎలా వస్తాయంటూ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వేగూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్నభోజన పథక తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. బుధవారం విద్యార్థులకు కుర్మా, కోడిగుడ్డు, వెజిటబుల్ పలావు మెనూలో అందించాల్సి ఉంది.అయితే ≫2





బుధవారం న్యూఢిల్లీలో సిజెఐ చంద్రచూడ్ దంపతులకు శ్రీవారి ఆశీస్సులు అందజేస్తున్న వేద పండితులు

# కోడి గుడ్లు కాకులెత్తుకెళ్లాయి!

≫ ఈపాఠశాలలో 150 మంది విద్యార్థులు ఉండగా కేవలం 115 గుడ్లు మాత్రమే ఏజెన్సీ వండి పెట్టడం గమనార్హం. దీనికి తోడు విద్యార్థులకు వడ్డించే కుర్మా కూడా నీళ్ల సాంబారులా ఉండే తప్ప కుర్మా లాగాలేదు. దీనికి తోడు వండి తెచ్చిన వెజిటబుల్ పలావ్ కూడా పూర్తిగా చిమిడిపోయి ఉంది. దీనిని ఎంపీడీవో శ్రీహరి తిని రుచి చేశారు. అసలు అది తినేందుకు సైతం బాగాలేదని ఎంపీడీవో చెప్పడంతో ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఏజెన్సీ పైన, సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపైన ఆవేదన వ్యక్తం చేశారు. మన ఇంట్లో మన పిల్లలకు ఇదేవిధంగా పెడతామా అంటూ ఆయన ప్రశ్నించారు. ఒకవైపు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్ద పథకానికి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తుండగా మరోవైపు పాఠశాలల్లో పలుప్రాంతాల్లో ఏజెన్సీలు, ప్రధానోపాధ్యాయులు కుమ్మక్కై నాణ్యతలేని భోజనాన్ని, చాలినన్ని గుడ్లు కూడా అందించలేకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మాత్రం విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నా ఇక్కడ మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. పాఠశాల విద్యాశాఖ ఏం చేస్తుంది, ప్రధానోపాధ్యాయులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ వారు తాము 150గుడ్లు వండామని, 35గుడ్లు మాత్రం కాకులు ఎత్తుకెళ్లాయని చెప్పడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎక్కడైనా 1,2, గుడ్లు కాకులు ఎత్తుకెళ్తాయి కానీ 35గుడ్లు ఎలా ఎత్తుకెళ్తాయని ఏజెన్సీని ప్రశ్నించారు. అధికారులు మధ్యాహ్న భోజన పథకంపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ప్రభుత్వం ఉంది, తాము ఉన్నాము, అధికారులు ఉన్నారని, మీరు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రి కేవలం మీ కోసమే నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మార్చడమే కాకుండా బలవర్ధకమైన ఆహారం మీకు అందించేలా మెనూను కూడా పూర్తిగా మార్పుచేశారన్నారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజనపథకం ఏజెన్సీలు తమ తీరు మార్చుకుని నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. 35 గుడ్లు కాకులు ఎత్తుకెళ్లాయని చెప్పిన ఏజెన్సీని వెంటనే మార్చివేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అక్కడ నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేపట్టి నాణ్యమైన భోజనం అందించేలా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జునరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఆత్మ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్దన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు శివకుమార్‌రెడ్డి, చిరంజీవి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఇరిగేషన్ డీఈ కృష్ణమోహన్, వివిధ శాఖల ఏఈలు వెంకటేశ్వర్లు, పరమేశ్వరలింగం జగదీష్, భాస్కర్‌రెడ్డి, నల్లపరెడ్డి రాజేంద్రరెడ్డి, నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లుతదితరులు ఉన్నారు.

## సుప్రీం సిజెఐ జస్టిస్ చంద్రచూడ్‌కు శ్రీవారి ఆశీస్సులు

**తిరుమల,నవంబరు 9(ప్రభాతవార్త)ప్రతినిధి:** భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసిన జస్టిస్ ధనంజయ యశ్వంత్ చంద్రచూడ్‌కు బుధవారం టిటిడి వేదపండితులు శ్రీవారి ఆశీస్సులందజేశారు. కొత్త ఢిల్లీలో బుధవారం జరిగిన నూతన భారత ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం అనంతరం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అర్చకులు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా జస్టిస్ చంద్రచూడ్‌ను అర్చకులు వేదాశీర్వచనం చేసి, వెంకన్న ఆశీస్సులందజేశారు. స్వామివారి తీర్థప్రసాదాలుఅందజేశారు. నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు బహూకరించారు.

# 50వ సిజెఐగా జస్టిస్ చంద్రచూడ్

≫ ప్రారంభించారు. 1998నుంచి అదనపు సొలిసిటర్‌జనరల్‌గా పనిచేసారు. బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా 2000వ సంవత్సరం మార్చి 29న బాధ్యతలుచేపట్టిన చంద్రచూడ్ 2013 అక్టోబరు 31 అలహాబాద్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై బదలీ అయ్యారు. 2016 మే 13న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన 734 తీర్పుల్లో భాగస్వాములయ్యారు. అందులో 520 వరకూ ఆయన సొంతంగా రాసారు. జస్టిస్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు కమిటీ ఛైర్మన్‌గా ఉన్న కాలంలోనే కోర్టు విచారణలను ప్రత్యక్షప్రసారం చేసే మౌలికవసతులు కల్పించారు. న్యాయవాదిగా ఉన్న కాలంనుంచే సామాజిక అంశాలపై సూక్ష్మదృష్టి సారించిన వ్యక్తిగా మంచిపేరు సంపాదించారు. హెచ్ఐవిసోకిన కారణంగా ఉద్యోగం కోలన్పయిన ఓ కార్మికుడి తరపున 1997లో వాదించి ఆతడికి న్యాయం జరిగేలాచూసారు. వెట్టిచాకిరీలో కూరుకుపోయిన మహిళలు, మత భాషాపరమైన అల్పసంఖ్యాకుల హక్కులకోసం న్యాయస్థానాల్లో బాధితల పక్షాన నిలిచి పోరాడారు.

**జస్టిస్ యుయు లలిత్ వారసుడిగా..** జస్టిస్ యుయు లలిత్ వారసుడిగా తన భుజాలపై బృహత్తర బాధ్యతలు ఉన్నాయని, ఆయన ప్రారంభించిన మంచి పనిని కొనసాగించాలని ఆశిస్తున్నానని భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సుప్రీం కోర్టుబార్ జస్టిస్ యుయు లలిత్‌కు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, 49వ సిజెఐకి విశేషమైన నాయకత్వం ఉందన్నారు. అయితే జస్టిస్ చంద్రచూడ్ నవంబరు 10, 2024 వరకు రెండేళ్లపాటు ఈపదవిలో ఉంటారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు 65యేళ్లకే పదవీ విరమణ చేస్తారు.అక్టోబరు 11న ఆయనను తన వారసుడిగా సిఫార్సు చేసిన జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. సిజెఐ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, పీయూష్ గోయల్, కిరణ్‌రిజిజు తదితరులు హాజరయ్యారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా ఖరారు

≫ ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలను జారీచేశామన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రులు, టీచర్ల ఓటర్ల నమోదు ప్రక్రియపై ఫిర్యాదులు వచ్చాయని, వాటిపై వాచారణ జరిపి తప్పుడు ధృవీకరణ ఇచ్చే అధికారులపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా తెలిపారు.

# అయ్యన్న భూకబ్జా కేసుపై దర్యాప్తు

≫ కు పాల్పడలేదని,తనపై కావాలని సెక్షన్ 467 వేసారని అయ్యన్న ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం ఈ కేసు విచారణ సందర్భంలో అయ్యన్న పాత్రుడు తరపున న్యాయవాది వాదిస్తూ ఆయనపై సెక్షన్ 467 చెల్లదని హైకోర్టుకు వివరించారు.అయితే ఈ కేసులో అయ్యన్న నకిలీ ఎన్ఓసీకి సంబంధించి పలు అక్రమాలకు పాల్పడ్డారని సిఐడీ న్యాయవాది హైకోర్టుకు వివరించారు.దీనినిపై జలవనరుల శాఖ ఈఈ ఫిర్యాదు చేస్తే ఆయనను బెదిరించడం, భయపెట్టడం వంటి చర్యలకు అయ్యన్న పాల్పడ్డారన్నారు. అందువలనే ఆయన కేసులో సెక్షన్ 467వర్తిస్తుందని సీఐడీ తరపున న్యాయవాది కోర్టుకు వివరించారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించింది. అయ్యన్నపై కేసుల సెక్షన్ 467 వర్తించదని స్పష్టీకరించింది.

# జగన్ నైతికంగా పతనం: చంద్రబాబు

≫ గా ముఖ్యమంత్రి నైతికంగా పతనం అయ్యాడని తెలిపారు.బాబాయ్ హత్యకేసులో స్వయంగా ముఖ్యమంత్రి దోషులను కాపాడటం స్థానిక ప్రజలకు కూడా మింగుడు పడడం లేదని అన్నారు.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలతో రివ్యూలలో నేతలతో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.ఒక్కచాన్స్ అంటూ వచ్చిన జగన్‌కు అదే చివరి చాన్స్ అవుతుందని, ప్రజల్లో ఎక్కడ చూసిన ఈ చర్చే కనిపిస్తుందని నేతలతో అన్నారు.సొంత నియోజకవర్గ ప్రజల్లో కూడా వ్యతిరేకత తెచ్చుకున్న ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి నిలిచిపోతారని వివరించారు.అన్ని వర్గాల్లో వైసీపీ ప్రభుత్వం పూర్తి వ్యతిరేకత తెచ్చుకున్న పరిస్థితిని రాజకీయంగా తెలుగుదేశం అనుకూలంగా మార్చుకోవాలని నేతలకు సూచించారు.ప్రజా సమస్యలపై పోరాటం,పార్టీ కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు.ఇప్పటివరకు 126నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో చంద్రబాబు రివ్యూలు చేశారు.మంగళ, బుధవారం కలిపి 6 నియోజకవర్గాలకు చెందిన ఇన్‌చార్జీలతో సమీక్షచేశారు. ఈ రెండు రోజుల్లో పులి వెందుల,వెంకటగిరి, నూజివీడు, తుని, పాడేరు,పాలకొండ నియోజకవర్గాలపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గాల్లో పార్టీ కమిటీలు, మెంబర్‌షిప్, పార్టీ కార్యక్రమాల నిర్వహణపైనా నేతలతో అధినేత సమీక్షలు జరిపారు.గ్రామస్థాయి వరకు గ్రూపులు అనే అంశమే ఉండకూడదని, ఇన్‌చార్జీలు అందర్ని కలుపుకుని వెళ్ళాలని సూచించారు.ఇన్‌చార్జీలతో రివ్యూల అనంతరం వారి పనితీరులో మార్పువచ్చిందా లేదా అనే అంశంపైనా సమాచారం తెప్పించుకుంటున్నామని చంద్రబాబు అన్నారు.పార్టీ అధిష్టానం ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా నేతలు పనితీరు మెరుగుపరచుకోకపోతే దానికి అనుగుణంగా నిర్ణయాలు ఉంటాయని నేతలకు చంద్రబాబు స్పష్టంచేస్తున్నారు. సమీక్షల అనంతరం కూడా కొందరు నేతలు యాక్టివ్ అవ్వలేదని తన దృష్టికి వచ్చిందని, అటువంటి నేతల విషయంలో త్వరలో నిర్ణయాలు ఉంటాయని చంద్రబాబు అన్నారు.



బుధవారం రాజంపేటలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నారాయణస్వామి

# కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులు సిఎం దుర్వినియోగం

## ప్రధాని మోడీ ఆదేశాలతోనే జిల్లాల పర్యటన

## అన్నమయ్య ప్రాజెక్టు యేడాది తర్వాత కూడా పనులు ప్రారంభించకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం: కేంద్రమంత్రి నారాయణస్వామి

**రాజంపేటఅర్బన్, నవంబరు 9 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల నిధులను రాష్ట్రంలో జగన్ సర్కార్ దుర్వినియోగం చేస్తుందని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారకశాఖ మంత్రి నారాయణస్వామి మండిపడ్డారు. బుధవారం అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడి ఆదేశాల మేరకే జిల్లాల పర్యటన చేస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో నేరుగా మాట్లాడటం ద్వారా కేంద్రం అమలు చేస్తున్న పథకాల పరిస్థితులను తెలుసుకొంటున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారాన్ని సిఎంకు నివేదిక పంపుతామన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులు అమలు చేయకుండా నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పూర్తిగా నిధులను దారి మళ్లిస్తోందని పేర్కొన్నారు. అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. రాజంపేటలో అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి యేడాది కావస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రాజెక్టు ఆయకట్టు రైతులు దీనివల్ల ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జిల్లాలో కేంద్రం పేదలకు మంజూరు చేసిన పక్కాఇళ్ల నిర్మాణం దారుణంగా ఉందన్నారు. పక్కా ఇళ్ల నిర్మాణంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకొన్నామన్నారు. సమావేశంలో బిజెపిరాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్,రాష్ట్రకార్యదర్శి నాగోతు రమేష్‌నా యుడు, అసెంబ్లీ ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు,సీనియర్‌నేత డాక్టర్‌సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు ఉపాధి

≫ తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు.పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు..మన రాష్ట్రంలో అపార మానవ వనరులున్నాయన్నారు. వివిధరంగాల్లో ఈ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు. పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి.కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి.అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హాల్ లారెన్‌స్టెన్ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్, డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఒయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు.పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.ప్రభుత్వం పట్టణాలు,నగరాలకు దీటుగా పల్లెల్లోను ఆధునీకతను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు చెప్పారు.

## వారం - వర్జ్యం

10-11-2022 గురువారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
విదియ సా.04-27; రోహిణి తె.3-55
వర్జ్యం రా.07-22 ల 09-04
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు పోటీ పరీక్షలకు విజయం. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**మిథునం:** రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కర్కాటకం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**సింహం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు శుభ యోగం. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**తుల:** ప్రయాణం లాభిస్తుంది. వివాదాలకు దూరంగా ఉండండి.నూతన వాహన యోగం.

**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.ఉద్యోగులకు పదోన్నతి.

**ధనుస్సు:** వ్యవసాయదారులకు బాగుంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**మకరం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. భూ వివాదాలు తీరుతాయి.

**కుంభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు. గృహ ప్రాప్తి.


**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తెలంగాణలో కొత్తగా 33పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్9:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 33 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,702పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6668 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,88,567మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.

ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,164మంది కోలుకోగా (99.46శాతం) మంగళవారం 71 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 394కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 26 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.



## కరోనా సమాచారం

ప్రపంచంలో
మొత్తం బాధితులు 63.85కోట్లు
మరణాలు-66.08 లక్షలు

దేశంలో
తాజా కేసులు - 930
మరణాలు - 2

తెలంగాణలో
తాజా కేసులు- 33
మృతులు -0

## అమరావతి మాస్టర్ ప్లాన్‌లో చేసిన సవరణలపై

# సీఆర్డీఏ బహిరంగ నోటీసులు

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్త,ప్రతినిధి:** అమరావతి మాస్టర్ ప్లాన్‌లో చేసిన సవరణలపై సీఆర్డీఏ బహిరంగ నోటీసులు ఇచ్చింది.సీఆర్డీఏ అమరావతి పరిధిలో ఆర్‌ఫైవ్ జోన్ ఏర్పాటు చేసింది. అందులో 900 ఎకరాలు కేటాయించింది.ఈ భూమిలో రాజధాని బయట ప్రాంతాలకు చెందిన అన్ని వర్గాల పేదలకు ఇళ్ళ స్థలాలుగా సెంటు భూమి చొప్పున కేటాయించింది.అయితే ఇందుకు అమరావతి రైతులు అభ్యంతరాలు తెలుపుతున్నారు. ఇటీవల వారు ఈ అంశంపై విజయవాడలో సీఆర్డీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేసారు.ఈ భూములు ఇతర ప్రాంతాల వారికి కేటాయించడానికి వీలులేదని స్పష్టం చేసారు.తమ ఆందోళన మేరకు సీఆర్డీఏ కార్యాలయంలో అమరావతి రైతులు వినతి పత్రం కుడా అందజేసారు.అమరావతి మాస్టర్ ప్లాన్‌లో చేసిన సవరణలపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని సీఆర్డీఏ అధికారులు రైతులకు నోటీసులు ఇచ్చేందుకు వెళ్ళారు.వారిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.మాస్టర్ ప్లాన్‌లో మార్పులపై 15 రోజుల్లో అభ్యంతరాలు తెలపాలని అధికారులు రైతులకు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు.రైతులు ఈ నోటీసులు తీసుకోలేదు,మాస్టర్ ప్లాన్‌లో మార్పులకు అవకాశం లేదని రైతులు తీవ్రంగా వాదించారు. రైతులు నోటీసులు తీసుకునేందుకు తిరస్కరించటంతో అధికారులు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. సవరణలపై అభ్యంతరాలను సీఆర్డీయే వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని ప్రకటనలో సీఆర్డీఏ కమిషనర్ పేర్కొన్నారు. దీంతో రైతులు మాస్టర్ ప్లాన్‌లో మార్పులపై హైకోర్టులో సవాల్ చేసారు.ఈ కేసు విచారణ హైకోర్టు ధర్మాసనం ముందుకు విచారణకు రానున్నట్లు సమాచారం.

## ఢిల్లీ లిక్కర్ స్కాం...అభిషేక్ రావు బెయిలు పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా కలకలం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన హైదరాబాదీ అభిషేక్ రావు బెయిలు పిటిషన్‌పై ఢిల్లీలోని సిబిఐ కోర్టులో బుధవారం జరిగిన విచారణ మరో సారి వాయిదా పడింది. అభిషేక్ రావుకు బెయిలు ఇవ్వవద్దని సిబిఐ కౌంటర్ దాఖలు చేయగా దీనిపై అభిషేక్ రావు తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. లిక్కర్ స్కాం విచారణ కీలక దశలో వుందని, ఈ తరుణంలో అబిషేక్ రావుకు బెయిలు ఇస్తే సాక్ష్యాలు, ఆధారాలు తారుమారు అవుతాయని, ఇదే సమయంలో అతను సాక్షులను ప్రభావితం చేస్తాడని, దేశం విడిచి పారిపోయే అవకాశం కూడా వుందని సిబిఐ దాఖలు చేసిన కౌంటర్ పిటిషన్‌లో వుంది. ఈ క్రమంలో అతని బెయిలు పిటిషన్‌ను కొట్టి వేయాలని సిబిఐ అధికారులు సిబిఐ కోర్టును కోరారు. అయితే సిబిఐ పిటిషన్‌ను అభిషేక్ రావు తరపు న్యా యవాది ఖండించారు. లిక్కర్ స్కాంలో అభిషేక్ రావు పాత్రపై సిబిఐకి ఎలాంటి ఆధారాలు లభించలేదని ఆయన సిబిఐ కోర్టుకు తెలిపారు. నెల రోజులుగా అభిషేక్ రావు జైల్లో వున్నాడని, కేవలం నగదు లావాదేవీలకు సంబంధించిన అభియోగాలు మాత్రమే వున్నా యని ఆయన వాదించారు. ఒక దిన పత్రికలో అభిషేక్‌రావుకు వాటావున్నట్లు సిబిఐ చెబుతున్నదాంట్లో ఎలాంటి వాస్తవాలు లేవని న్యాయవాది వాదించారు. ఇరుపక్షాల వాదనలు విని బెయిలు పిటిషన్‌పై విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 469548
2nd Prize Rs.7000/- 09686
3rd Prize Rs.3500/-
06396 13360 29924 36537 39840
58363 77412 80011 83667 91087
4th Prize Rs.200/-
1010 1049 1503 3940 4548 4848 5697
6320 7102 8541
5th Prize Rs.100/-
0453 0957 4469 4603 5159 7342 7421
7804 8823 9919
6th Prize Rs.50/-
0131 1602 3183 4421 7176 8214 8912
0171 1644 3204 4563 7269 8230 8978
0233 1728 3233 4601 7445 8242 8992
0410 1804 3345 4747 7458 8258 9244
0452 1808 3715 5088 7568 8333 9458
0511 1981 3752 5171 7616 8408 9578
0540 2002 3836 5195 7637 8560 9709
0730 2232 3884 6260 7734 8579 9781
0854 2353 3960 6299 7742 8649 9782
0937 2355 3976 6729 7758 8658 9950
0960 2357 3990 6819 7865 8690
1112 2473 4089 6833 7915 8736
1143 2474 4208 6867 7958 8778
1302 2640 4324 7113 7976 8860
1521 2665 4390 7163 8047 8907

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 524126
2nd Prize Rs.7000/- 57186
3rd Prize Rs.3500/-
07878 29858 36926 42527 59270
62638 74681 80441 84512 90410
4th Prize Rs.200/-
4744 5593 5678 6795 6945 7144 7156
7166 7459 9525
5th Prize Rs.100/-
0135 0933 2575 6299 6721 6843 7388
7844 7909 8471
6th Prize Rs.50/-
0045 1427 2791 3900 5158 6139 7848
0046 1503 2838 3933 5183 6218 8256
0141 1548 2850 4091 5321 6543 8351
0144 1559 2996 4197 5389 6672 8464
0230 1760 3045 4367 5436 6865 8687
0338 1765 3101 4397 5538 6981 8773
0414 1848 3121 4416 5554 7011 9126
0445 1878 3156 4611 5624 7185 9163
0575 2054 3263 4674 5661 7192 9290
0601 2127 3414 4816 5746 7242 9875
0932 2230 3538 4899 5828 7363
1095 2321 3629 4929 5896 7544
1220 2492 3668 4933 5919 7566
1314 2554 3886 4963 6039 7591
1362 2578 3897 5063 6067 7766

## ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 714345
2nd Prize Rs.7000/- 74217
3rd Prize Rs.3500/-
27085 27574 31923 32312 47345
63181 69420 72384 81372 91068
4th Prize Rs.200/-
2074 3383 4092 5047 6494 6862 7789
8066 8074 8444
5th Prize Rs.100/-
0058 1658 2185 2782 2904 4768 4969
5607 5862 8559
6th Prize Rs.50/-
0607 1982 3060 4745 5785 7595 9186
0633 2007 3061 4756 5796 7988 9251
0641 2099 3123 4790 5852 8029 9527
0719 2351 3140 4819 5972 8191 9533
0784 2461 3387 4858 6007 8218 9537
0791 2581 3486 4956 6099 8433 9557
0847 2629 3490 4979 6194 8445 9562
1079 2693 3682 5164 6272 8491 9590
1107 2708 3903 5272 6630 8594 9644
1160 2807 3954 5312 6659 8850 9734
1259 2920 4022 5374 6939 8899
1318 2926 4574 5437 7006 8948
1721 2943 4577 5443 7047 8974
1853 2962 4678 5666 7236 9029
1861 2999 4690 5722 7496 9067

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 332864
2nd Prize Rs.7000/- 18977
3rd Prize Rs.3500/-
06407 08659 15165 32679 35491
42580 62253 74639 83778 98326
4th Prize Rs.200/-
1135 1645 3349 4303 5690 6106 6145
6730 6894 7463
5th Prize Rs.100/-
1419 3101 4198 4540 5332 5973 7255
7400 9025 9864
6th Prize Rs.50/-
0028 1363 2881 4149 5865 7515 9041
0032 1480 2963 4246 5911 7528 9069
0055 1597 3121 4294 5938 7638 9147
0164 1637 3293 4330 6229 7693 9345
0220 1675 3430 4339 6252 7826 9421
0390 1765 3440 4359 6462 8048 9616
0569 1850 3510 4556 6646 8049 9777
0663 1892 3589 4646 6664 8144 9891
0752 1927 3597 4759 6682 8278 9911
0831 1934 3611 5191 6814 8327 9974
0859 2358 3828 5488 6858 8508
0906 2532 3843 5580 7085 8670
0966 2697 3906 5585 7153 8888
0997 2789 3924 5815 7319 8912
1268 2829 4140 5831 7454 8948

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 689593
2nd Prize Rs.7000/- 87416
3rd Prize Rs.3500/-
00623 20905 59905 60457 67099
68083 68270 77293 85591 99011
4th Prize Rs.200/-
1784 4493 4591 4989 5188 6492 7213
7665 7851 8313
5th Prize Rs.100/-
2117 4864 5740 6714 6753 7176 7394
7661 8478 9063
6th Prize Rs.50/-
0073 1759 3567 4895 6321 7729 9079
0312 1960 3625 5039 6436 7926 9251
0429 2042 3650 5060 6488 7932 9374
0545 2062 3652 5096 6490 8247 9389
0567 2656 3784 5282 6767 8326 9452
0632 2706 3980 5379 7031 8427 9492
0649 2722 3991 5437 7089 8475 9768
0846 2774 4106 5445 7209 8547 9821
0946 3167 4255 5484 7241 8592 9951
1233 3224 4340 5488 7306 8698 9978
1316 3227 4382 5494 7412 8789
1347 3395 4521 5723 7468 8848
1383 3423 4725 5806 7624 8929
1474 3429 4777 6041 7696 8930
1757 3452 4875 6207 7712 8956

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 152639
2nd Prize Rs.7000/- 66223
3rd Prize Rs.3500/-
04909 16393 35130 39661 47882
49583 62192 65140 70216 98332
4th Prize Rs.200/-
1180 1396 1592 3560 4102 4524 4782
7196 7747 9234
5th Prize Rs.100/-
1178 1932 3124 3445 4953 5659 6016
6374 7140 8842
6th Prize Rs.50/-
0058 1184 2427 4112 6609 8071 9152
0224 1194 2616 4631 6857 8183 9161
0283 1225 2807 4693 6887 8249 9221
0309 1288 2808 4786 6997 8258 9298
0318 1442 3007 5120 7039 8267 9308
0352 1508 3087 5204 7048 8328 9376
0451 1593 3459 5394 7164 8438 9462
0517 1699 3487 5571 7177 8625 9731
0661 1793 3567 5998 7182 8631 9742
0762 1831 3617 6045 7192 8797 9749
0910 1863 3668 6055 7193 8819
1044 1980 3771 6132 7239 8861
1062 2090 3891 6227 7255 8887
1102 2204 4020 6249 7262 9002
1119 2279 4047 6557 7264 9042

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 163942
2nd Prize Rs.7000/- 53968
3rd Prize Rs.3500/-
00195 12737 14413 23481 26306
29700 35491 66902 73121 96124
4th Prize Rs.200/-
0405 3047 3969 4164 4565 5777 5926
5986 6351 7622
5th Prize Rs.100/-
0300 1778 3836 4051 4257 4367 6813
9235 9284 9725
6th Prize Rs.50/-
0140 1967 3290 3965 4950 6232 8244
0155 1997 3343 3991 5157 6380 8417
0210 2050 3375 4033 5160 6563 8507
0241 2065 3384 4035 5183 6639 8642
0440 2187 3412 4346 5325 6895 8686
0482 2234 3451 4394 5359 6987 8688
0626 2310 3493 4410 5466 7042 8736
0801 2495 3606 4582 5537 7208 8820
0864 2680 3647 4654 5572 7325 9919
1140 2847 3650 4736 5601 7328 9982
1259 2852 3719 4737 5748 7372
1525 2855 3786 4791 5911 7493
1602 2942 3789 4796 5919 7549
1769 3213 3817 4882 5974 7745
1908 3229 3902 4899 6136 8211

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 682682
2nd Prize Rs.7000/- 39180
3rd Prize Rs.3500/-
01602 15396 21834 23932 35672
38799 43391 54928 57362 83251
4th Prize Rs.200/-
0770 1034 3501 4626 6005 6402 7016
7819 7998 9286
5th Prize Rs.100/-
0520 1958 2666 5091 5143 7360 7728
8120 8450 9766
6th Prize Rs.50/-
0057 1740 2805 4101 6077 7100 8565
0060 1830 2962 4147 6095 7157 8575
0209 1863 3084 4149 6272 7334 8627
0252 1913 3144 4157 6290 7352 8748
0264 1951 3180 4199 6338 7483 8788
0624 2144 3281 4441 6435 7491 9545
0716 2288 3544 4551 6481 7560 9634
0774 2336 3603 4713 6579 7611 9676
0816 2360 3639 4838 6723 7740 9887
0899 2370 3640 4883 6777 7777 9920
1302 2496 3795 5466 6892 7925
1469 2508 3799 5722 6896 8039
1531 2661 3842 5771 6902 8106
1613 2695 3878 5903 6910 8193
1676 2732 3960 5993 7092 8282

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 748218
2nd Prize Rs.7000/- 36529
3rd Prize Rs.3500/-
03547 26241 26646 32518 46781
52264 55265 73201 88071 97887
4th Prize Rs.200/-
0185 0308 0984 2103 2483 3783 5170
6343 8723 9926
5th Prize Rs.100/-
4501 5374 5702 6259 7013 7964 8057
8097 8313 8868
6th Prize Rs.50/-
0022 1387 3530 5271 6217 7535 9237
0033 1720 3696 5292 6272 7554 9240
0175 2166 3831 5298 6279 7567 9323
0249 2239 3889 5389 6363 7629 9477
0273 2344 3923 5423 6386 7736 9497
0336 2428 4105 5498 6859 7753 9517
0452 2558 4120 5543 6968 7905 9527
0499 2604 4346 5575 7007 8035 9549
0549 2735 4352 5690 7052 8080 9897
0582 2847 4410 5788 7145 8256 9978
0907 2968 4566 5794 7216 8296
0960 3108 4639 5822 7363 8625
1283 3164 4680 5838 7473 8732
1329 3296 4900 6007 7527 8791
1360 3301 5208 6167 7529 9031

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 135172
2nd Prize Rs.7000/- 72435
3rd Prize Rs.3500/-
10347 12013 26841 56696 58735
59690 64153 76822 79467 95577
4th Prize Rs.200/-
0765 1695 2058 4333 4712 6767 7103
8392 8777 9655
5th Prize Rs.100/-
0319 0778 1185 4834 5381 7302 7364
7775 9006 9549
6th Prize Rs.50/-
0140 1404 3276 4560 5797 7308 9363
0217 1633 3342 4607 6033 7437 9383
0219 1966 3374 4645 6118 7583 9420
0442 1967 3611 4773 6255 7745 9473
0547 2000 3721 4894 6289 7976 9541
0667 2008 3791 4919 6337 8016 9582
0896 2209 3793 4978 6625 8261 9617
1152 2347 3874 5028 6729 8322 9835
1165 2384 3912 5181 6774 8366 9884
1179 2511 3962 5221 6836 8393 9902
1196 2763 3996 5239 6860 8398
1227 2773 4036 5320 6952 8448
1231 2872 4284 5575 6961 8600
1275 3062 4381 5660 7015 9263
1341 3234 4474 5686 7281 9323

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:09/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 449499
2nd Prize Rs.7000/- 16995
3rd Prize Rs.3500/-
16447 27636 38703 49927 51941
73125 73543 84332 84709 95827
4th Prize Rs.200/-
0478 1440 2533 3012 4143 5848 7098
8247 8626 9377
5th Prize Rs.100/-
0988 2697 2886 3289 4365 4453 6198
7353 7984 8435
6th Prize Rs.50/-
0166 1530 2721 4780 6372 7477 8992
0169 1565 2894 4915 6441 7693 9261
0216 1696 3101 4956 6462 7728 9319
0344 1834 3226 4973 6540 7822 9329
0655 1884 3610 5178 6633 7836 9332
0669 2003 3701 5211 6834 7959 9350
0714 2150 3720 5272 6861 7980 9390
0721 2240 3925 5356 6892 8108 9895
0966 2292 4105 5486 6974 8191 9991
0995 2351 4272 5553 7012 8224 9999
1115 2424 4376 5599 7228 8492
1227 2472 4512 5828 7272 8493
1300 2486 4539 5855 7289 8619
1336 2521 4554 6078 7416 8789
1446 2570 4741 6207 7423 8918

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 948152
2nd Prize Rs.7000/- 26896
3rd Prize Rs.3500/-
15584 26178 37327 48684 59459
61388 72560 83414 83992 94397
4th Prize Rs.200/-
0228 0728 2511 3757 3761 5471 5887
6473 9400 9592
5th Prize Rs.100/-
0582 3766 5803 6098 6127 6594 7514
7828 7902 8812
6th Prize Rs.50/-
0012 1788 3312 4848 5913 7169 9243
0176 1883 3333 4863 6159 7219 9248
0281 2285 3342 4913 6237 7309 9444
0415 2337 3362 4944 6257 7489 9596
0592 2473 3730 5171 6280 7490 9644
0732 2522 3805 5203 6382 7845 9649
1020 2634 3840 5241 6436 8278 9746
1044 2730 3962 5274 6499 8481 9844
1228 2840 4022 5336 6539 8605 9973
1289 2862 4451 5359 6540 8667 9995
1354 2949 4561 5435 6631 8935
1450 2980 4680 5536 6667 9108
1463 3032 4697 5635 6728 9116
1607 3040 4717 5664 7038 9141
1727 3249 4757 5721 7125 9148

# రెండు నెలలు..నాలుగు రాకెట్లు

## శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో సందడే సందడి

**శ్రీహరికోట (తడ), నవంబరు 9 ప్రభాతవార్త:** రాకెట్ ప్రయోగాలకు రాచబాటగా మారిన శ్రీహరికోట వరుస ప్రయోగాలతో వెలిగిపోతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో సందడి నెల కొంది. విభిన్న రాకెట్ల ప్రయోగాలకు ఈ కేంద్రం వేదిక అయ్యింది. రాబోయే రెండు నెలల్లో మూడు ప్రయోగ వేదికలు అంతరిక్షానికి రాకెట్లను మోసుకెళ్లడానికి సిద్ధ మవుతున్నాయి. అందులోనూ భారత అంతరిక్ష పరిశో ధనా సంస్థ నాలుగు విభిన్న తరహా రాకెట్లను ప్రయోగిం చడానికి రెడీగా ఉంది. ఇటీవల యుకెకి చెందిన 36 ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించిన తర్వాత ఇస్రో ప్రైవేటువారితో ఒప్పందాలను వేగవంతం చేసింది.

**ప్రైవేటు 'ప్రారంభం':** ఇప్పటిదాకా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ వందల సంఖ్యలో విదేశీ ఉపగ్రహాలను కూడా మన శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఉంది. ఇటీవలి కాలంలో ప్రైవేటు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి అలవోకగా చేర్చి వాణిజ్య లాభాలను ఆర్జించింది. అయితే ప్రస్తుతం ఏకంగా ప్రైవేటు రాకెట్లనే మన సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి తొలిసారి ప్రయోగి స్తున్నారు. స్కై రూట్ ఏరో స్పేస్ సంస్థ రూపొందించిన రాకెట్‌ను మన షార్ నుంచి ఈ నెల 12వైన ప్రయోగి స్తున్నారు. ఇది ఇస్రోకు ఒక చారిత్రాత్మక పరిణామంగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ తొలి ప్రయోగానికి ప్రారంభ్ అనే పేరుతో ఇస్రో తన ప్రైవేటు ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. అతి తక్కువ ఖర్చుతో ప్రైవేటు వారు రూపొందించిన ఈ రాకెట్ తర్వాత మరికొన్ని సంస్థలు కూడా తమ రాకెట్లను రూపొందించి ఇస్రో ద్వారా శ్రీహరికోట నుంచి ప్రయోగించే అవకాశం దగ్గరలోనే ఉంది. షార్‌లో సౌండింగ్ రాకెట్లను ప్రయోగిస్తున్న కాంప్లెక్స్ నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు.



షార్ కేంద్రం

**పీఎస్ఎల్‌వీ సీ-54 ఈ నెలలోనే..:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రపంచ ప్రఖ్యాతి కీర్తిపతిష్టలు తెచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ నెలలోనే పీఎస్ఎల్‌వీ సీ-54 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాల శ్రేణిలో మొత్తం 4 ఉపగ్రహాలను తక్కువ కాకుండా ఈ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపించనున్నారు. ఇప్పటికే రాకెట్ నిర్మాణం పూర్తి చేసుకొని, ఉపగ్రహాలు సైతం ఒక్కొక్కటిగా షార్‌కు చేరవేస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలలో ఇస్రో ఇంత వాణిజ్య లాభాలను ఆర్జించిందంటే దానికి పీఎస్ఎల్‌వీ రాకెట్లే కారణమని వేరే చెప్పక్కర్లేదు.

**జీఎస్ఎల్‌వీ మార్క్3 త్వరలోనే..:** భారత బాహుబలి రాకెట్ జీఎస్ఎల్‌వీ మార్క్3 మరోసారి గగనయానానికి సిద్ధమైంది. ఎల్‌వీఎం3ఎం3 పేరుతో ఈ రాకెట్‌ను ఇస్రో రూపొందిస్తోంది. ఇటీవల ఇదే తరహా రాకెట్‌తో 36 యూకే ఉపగ్రహాలను ప్రైవేటు వారి సౌజన్యంతో అంత రిక్షంలోకి చేర్చి శభాష్ అనిపించుకున్న ఇస్రో శాస్త్ర వేత్తలు ఆ ఒప్పందాన్ని కొనసాగిస్తున్నారు. సరిగ్గా మరో 36 ఉపగ్రహాలను ఎల్‌వీఎం3 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి చేర్చి ప్రపంచంలోనే ఇతర దేశాలను ఆకర్షించే పనిలో ఉన్నారు. అతిపెద్ద ఉపగ్రహాలను సైతం లో ఎర్త్ ఆర్బిట్‌లో ఆయా దేశాల అవసరాల కోసం ప్రయోగించే సామ ర్థ్యాన్ని నిరూపించుకున్న భారత్ ఈ తరహా రాకెట్లను మరిన్ని తయారు చేయనుంది. ఈ రాకెట్‌ను షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు.

**వైఫల్యం తర్వాత ఎస్ఎస్ఎల్‌వీ:** భారీ రాకెట్లను కూడా విజ యవంతంగా అంతరిక్షంలోకి చేరవేస్తున్న మన శాస్త్రవేత్తలు అతి తక్కువ బరువైన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగంలో సక్సెస్ సాధించలేక పోయారు. ఆగస్టులో ప్రయోగించిన ఎస్ఎస్ఎల్‌వీ సిరీస్ తొలి రాకెట్ ప్రయోగం విఫలం కావడంతో దానికి కారణాలను అన్వేషించి సరిచేసుకొని అదే తరహా రాకెట్‌ను ఇస్రో రూపొందించింది. ఈ సారి గురి తప్పకుండా రోదసి లోకి రాకెట్‌ను పంపించడానికి శాస్త్రవేత్తలు ఉవ్విళ్లూ రుతున్నారు. శ్రీహరికోట నుంచి డిసెంబర్‌లోనే ఈ ప్రయోగం జరగనుంది.



## ఆలస్యమైనా..ఆన్‌లైన్‌లో రేపు ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్లు

### రోజుకు 30వేల టిక్కెట్లు విడుదల

**తిరుమల,నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శ నాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం ఎప్పుడూ డిసెంబర్ నెలకు సంబం ధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను శుక్రవారం ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఉదయం 10గంటలకు విడుదల చేస్తున్న టిక్కెట్లను ఆయా రోజులకు సంబంధించి భక్తులు ముందుగానే సులభంగా బుక్‌చేసుకునేలా టిటిడి ఐటి విభాగం చర్యలు తీసుకుంది. సాధారణంగా ఈ టిక్కెట్లను గతనెల చివరివారంలో విడుదల చేయాల్సి ఉంది. అయితే డిసెంబర్‌నెలకు సంబంధించి వీఐపీ బ్రేక్ దర్శనాల్లో సమయం మార్పుచే యడంతో ఆ దిశగా ఈ ప్రత్యేక ప్రవేశ దర్శనాలు 300 రూపాయల టిక్కెట్లు ఆన్‌లైన్ లో విడుదల కాస్త ఆలస్యంగా చేపడుతున్నారు. ఇప్పటికే రోజువారీగా ఆన్‌లైన్‌లో 30వేల టిక్కెట్లు భక్తులు అందుకుని రోజువారీగా తిరుమలకు చేరుకుని శ్రీవారిని సంతృప్తికరంగా దర్శించుకొంటున్నారు. శుక్రవారం ఉదయం డిసెంబర్ నెలకు సంబం ధించిన 300రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనం కోటాను రోజుకు 30వేలు లెక్కన అందుకోనున్నారు. ఇలా ఉండగా ఇప్పటికే తిరుపతిలో సామాన్యభక్తులు ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం సమయ నిర్దేశిత ఉచిత టోకెన్లను తిరుపతిలో ఏ రోజు దర్శనం ఆదే రోజు టోకెన్లు జారీచేస్తున్నారు.

## పోలవరంపై ప్రధాని ప్రకటన చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మంతెన సీతారామ్



**రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త:** ఈనెల 11 తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశాఖ పర్యటనలో పోలవరం ప్రాజెక్టుపై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మంతెన సీతారామ్ వెల్లడించారు. బుధవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో సిపియం పార్టీ మండలనాయకులు తాటితూరి శ్రీను ఆద్వర్యంలో జరిగిన సిపియం విస్త్రృతస్థాయి సమావేశానికి సీతారామ్ వచ్చారు. ఈసందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నా కేంద్ర సహకారం లేదన్నారు. విశాఖ రైల్వేజోన్, విజయనగరం గిరిజన విశ్వవిద్యా లయం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి పలుసమస్యలుపై ప్రధాని పర్యటనలో సమాధానం చెప్పాలని సీతారామ్ ఆరోపించారు. పోల వరం నిర్మాణ పనుల్లో నిర్వాసితులు పరిహారం విషయంలో కేంద్ర సం బంధం లేదనటం పద్దతి కాదన్నారు. 1951 సం.లో మొట్టమొదటిగా పోలవరం పునాదిరాయి వేసారన్నారు. పోలవరం ముంపు వలన లక్ష కుటుం బాలకు అన్యాయం జరుగుతుంటే కేవలం 5వేల మందికి మాత్రమే దేవీప ట్నం మండలం ఇందుకూరుపేట, గోకవరం మండలం కృష్ణునిపాలెంలో నిర్వాశితులు కాలనీలో ఇళ్ళను ఇచ్చారన్నారు. భూమికిభూమి ఇవ్వలేదని, కాలనీ భవనాలు కూడా నాణ్యతగా లేవని అన్నారు. రంపచోడవరం జిల్లాగా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని ప్రకటించారని, ఇప్పుడు పోలవరం పూర్తి అయిన తర్వాతే రంపచోడవరం జిల్లా ఏర్పాటు అనడం ఎంతవరకూ సమంజసమని అన్నారు. పోలవరం, రంపచోడవరం నియోజక వర్గాలను కలిపి ప్రత్యేకంగా రంపచోడవరం జిల్లా చేయవచ్చునని సీతారామ్ వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూములను ఇచ్చిన వారికి ప్రభుత్వం నుండి నేటికీ పరిహారం అందలేన్నారు. ప్రత్యేకహోదా ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి నష్టం జరుగుతున్నా అధికార, ప్రతిపక్ష పార్టీలో బిజెపితో స్నేహం చేస్తున్నాయని ఆరోపించారు. జనసేన పార్టీ బిజెపితో కలిసిపోయిందన్నారు. ఈకార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వాణిశ్రీ, మండల నాయకులు లోతా రామారావు, కుంజం జగ న్నాధం, కోండ్ల సూరిబాబు, కాళ్ళ రాజబాబు, తెడ్ల అబ్బాయి, పి.రాంబాబు, కోసూరి అప్పలరాజు పాల్గొన్నారు..

## రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

### పలు రైళ్ల రాకపోకలు రద్దు

**రాజమహేంద్రవరంసిటీ, నవంబరు9, ప్రభాతవార్త బ్యూరో:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఈ సంఘటనతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కార్ల లోడుతో ఈ రైలు కలకత్తా వెళ్తోంది. అయితే రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ నుండి ఐఎల్‌టిడీ సమీపానికి వచ్చే సరికి ఆ పరిధిలో ఉన్న పట్టాలు ఒక్కసారిగా తప్పాయి. దీంతో వీటికి గానూ మరమ్మతులను రైల్వే అధ కారులు చేపడుతున్నారు. రాజమహేంద్రవరంలో సరుకులు రవాణా కార ణంగా పట్టాలు తప్పిన కారణంగా రత్నాచల్ , శివాజీ , ఉదయ్, కాకినాడ టు విజయవాడ, విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలు గుంటూరు నుండి సాయం త్రం 4.45గంటలకు, విజయవాడ నుండి 9.45గంటలకు బయలుదేర్వాలిన గుంటూరు విజయవాడ గుంటూరు రైళ్ల రాకపోకలు బుధవారం రద్దు చేసి నట్లు అధికారులు వెల్లడించారు.

## జంగారెడ్డిగూడెం డీఎస్పీ నియామకమెప్పుడో?

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరుజిల్లా జంగారెడ్డగూడెం సబ్ డివిజ నల్ పోలీసు అధికారి వారి కార్యాలయానికి డీఎస్పీ నియామకం ఎప్పటికి జరగనున్నదో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో తాజాగా జరి గిన డీఎస్పీల బదిలీల్లో మంగళవారం డీజీపీ కేవీ.రాజేంద్రరెడ్డి రాష్ట్రంలోని 30 మంది డీఎస్పీలను బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ నుంచి బదిలీ అయి వెయిటింగ్‌లో ఉన్న డాక్టర్ బి.రవికిరణ్‌ను కూడా ఈ ఉత్తర్వులలో ఏసీపీ దక్షిణ, విజయవాడకు బదలిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. రవికిరణ్ జంగారెడ్డిగూడెంలో ఈ ఏడాది జనవరి 12 వరకు పనిచేసి బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో ఏలూరు జిల్లాలో దిశా డీఎస్పీగా పనిచేస్తున్న కేవీ.సత్యనారాయణ పూర్తి బాధ్యతలతో ఈ ఏడాది జనవరి 12న ఇక్కడ విధుల్లో చేరారు. రవికిరణ్ బదిలీ అయి పది నెలలైనా ఇప్పటి వరకు పర్మినెంట్ డీఎస్పీని నియమించలేదు. మంగళ వారం రాష్ట్ర డీజీపీ రాజేంద్రరెడ్డి జారీ చేసిన ఉత్తర్వుల్లో కూడా జం గారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్‌కు డీఎస్పీ నియామకం జరగలేదు. జం గారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ రిధిలో చింతలపూడి, జంగారెడ్డిగూడెం సర్కిళ్ళు, ఐదు పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ప్రస్తుతం ఇన్‌ఛార్జిగా ఉన్న డీఎస్పీ సత్యనారాయణ, ఏలూరుజిల్లాకు దిశా డీఎస్పీగా ఉండటంతో రెండు బాధ్య తలను నిర్వహించవలసి వస్తోంది. అందువల్ల ఆయన జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండలేకపోతున్నారని, ఆయన ను స్వయంగా కలుసుకొని తమ గోడును, ఫిర్యాదులను వివరించడానికి అవకాశం కల గడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉం డగా జిల్లా ప్రధాన కేంద్రమైన ఏలూరులో పర్మినెంట్‌గా డీఎ స్పీ నియామకం జరగలేదు. రాష్ట్రంలో ఏలూరు, రాజమ హేంద్రవరం, జంగారెడ్డిగూడెం తదితర ఐదుపోలీస్ సబ్‌డివిజన్లలో పర్మి నెంట్‌గా డీఎస్పీలు లేక ఇన్‌ఛార్జీలతో పోలీసు శాఖ విధులు నిర్వహిస్తోంది. జంగారెడ్డిగూడెం వాణిజ్య కేంద్రంగా, ఆర్డీవో కేంద్రంగా, అధిక జనాభాతో ఉన్న జంగారెడ్డిగూడెంకు త్వరలోనే పర్మినెంట్ డీఎస్పీని నియమించి ప్రజ లకు మేలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. జం గారెడ్డిగూ డెంకు డీఎస్పీఎప్పుడు రానున్నారో? పోలీసు అధికారులకే తెలియాలి.





## ప్రధాని మోడీ విశాఖ పర్యటనకు వ్యతిరేకంగా

# రాష్ట్ర వ్యాప్త నిరసనలు: రామకృష్ణ

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ విశాఖ పర్యటనకు వ్యతి రేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11,12 తేదిల్లో నిరసన కార్యక్రమం చేపడతామని సీపీఐ రా ష్ట్ర సమితి కార్యదర్శి.మాజీ ఎంఎల్ఎ కె.రామకృష్ణ తెలిపారు.ప్రధాని నరేంద్రమోడీ ఏపీని అన్ని విధాలుగా మోసం చేసారన్నారు.సిగ్గులేకుండా రాష్ట్రానికి వస్తున్నారని విమర్శించారు. వామ పక్షపార్టీల నేతలు బుధవారం ఉదయం విజయ వాడలో సమావేశం అయ్యారు.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఏపీ పర్యటన నేపథ్యంలో అను సరించాల్సి న కార్యాచరణపై చర్చించారు. ఇందుకు సంబంధించిన అంశాలను సీపీఐ రా ష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ మీడియాకు వివరించారు. మోడీని ఏపీని అన్ని విధాలుగా వంచించా రన్నారు. ప్రత్యేక హోదా వాగ్దానం అమలు కాలే దన్నారు.పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేదన్నారు. విభజన హామీలు అమలు చేయలేదన్నారు.మోడీ మెడలు వంచుతామని సీఎం జగన్ గొప్పలు చెప్పారన్నారు. తీరా చూస్తే ప్రధాని ముందు తలవంచుతున్నారని ఎద్దేవా చేసారు.భారతీయ జనతాపార్టీ తమ కార్యక్రమంగా చెప్పుకుంటే, విజయసాయిరెడ్డి వారి కన్నా అత్యుత్సాహంతో ప్రకటన చేస్తున్నారన్నారు. మోడీ అంటే భయ మా? లేక కేసులు నుంచి బయటపడేందుకా? అని ప్రశ్నించారు. విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం చేయవద్దని వామపక్షనేతలు పోరాటాలు చేస్తున్నారన్నారేఉ. స్టీల్‌ప్లాంట ప్రభుత్వ ఆధీ నంలో ఉంచుతామని చెప్పిన తరువాతే ప్రధాని నరేంద్రమోడీ ఏపీలో అడుగుపెట్టాలని డిమాండ్ చేసారు.ఆ రెండు రోజులు నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజల కుడా నల్లజెండాలతో నిరసన తెలపాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. మోడీ పర్యటనకు వ్యతిరేకంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొనా లన్నారు.ఏపీ అభివృద్ధికి నిరంతరం అడ్డంకులు సృష్టిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ గురించి భారతీయ జనతాపార్టీ నేతలు ఢంకా మ్రోగించడం ప్రహసనం మాదిరిగా ఉందన్నారు. ఆ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు.బిజెపి ప్రజలను మతత్వ రాజకీయాలతో ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు పట్టి ంచుకోవడం లేదన్నారు. బిజెపి విధానాలపై వామపక్షాలు సం ఘటితంగా ఉద్యమిస్తాయన్నారు.



సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి కె.రామకృష్ణ

## కపిలేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా చండీయాగం



**తిరుపతి,నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో టిటిడి అను బంధ శైవాలయం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శాస్త్రోక్తంగా చండీయాగం అర్చకులు నిర్వహించారు. ఆలయంలో ఉదయం విశేష పూజ, హో మాలు, మహోత్సవాల్లో భాగంగా 7వరోజు కామాక్షి అమ్మవారు సరస్వతిదేవి అలం కారంలో భక్తులను కటాక్షించారు. తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం దంపతులు యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని పోటు, యాగశాల, కల్యా ణకట్ట, కార్యా లయం, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. స్వామివారి పుష్కరిణి అభివృద్ధి, ఆలయ ప్రహరీగోడ మరమ్మతులు చేయాలన్నారు. జలపాతం నుంచి నీరు బయటకు వెళ్ళేమార్గంలో గోడలు పటిష్టంగా ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారు లను ఆద ేశించారు.భక్తులకు మరింత ఆహ్లాదకర, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలన్నారు.

## సిపిఎం నుంచి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జమలయ్య బహిష్కరణ

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.జమలయ్యను ఆ పార్టీనుంచి బహిష్కరించారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివా సరావు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి కుడా తప్పించినట్లు తెలిపారు.జమలయ్య సిపిఎం సైద్ధాంతిక విధానాలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు.ఆయన పార్టీలో ఉం టూ తీవ్రమైన అవినీతి,ఆర్థిక అవతవకలకు పాల్పడినట్లు గుర్తించామన్నారు.ఆయనను రాష్ట్రపార్టీ నిర్ణయం మేరకు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామన్నారు. జమలయ్యకు సీపిఎం పార్టీకి ఎటువంటి సంబంధాలు ఇక ఉండబోవన్నారు.



## టిడిపిలో చేరిన ఆచంట నియోజకవర్గ దళితనేతలు

**మంగళగిరి, నవంబరు 9, ప్రభాతవార్త** :రాష్ట్రంలో ప్రజావేదికతో ప్రారంభమకైన విధ్వంసం రాష్ట్రం అంతటా విస్తరించిందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.పవన్ కల్యాణ్ సభ నిర్వహణకు స్థలం ఇచ్చారని ఇప్పటంలో రోడ్డువిస్తరణ పేరుతో ఇళ్లకూల్చేశారని చంద్రబాబు ఆరోపించారు.విశాఖలోనూ పేదల ఇళ్ళు కూల్చే శారని,ఇది పేదవాళ్ళ జీవితాలను కూల్చే ప్రభుత్వం అని చంద్రబాబు మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆచంట నియోజకవర్గానికి చెందిన దళిత నేత చిర్రా బాలాజీ బుధవారం తన అనుచరులతో కలసి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు.దళితులకు సంబంధించిటిడిపి హాయాంలో అమలుచేసిన 25కార్యక్రమాల ను జగన్‌ప్రభుత్వం రద్దుచేసిందని చంద్రబాబు అన్నారు.వైసీపీకి వ్యతిరేకంగా పోరాడ టానికి అన్నివర్గాలు సమాయత్తం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.తలపై తుపాకీ పెట్టి ప్రజల ఆస్తులు వైసీపీ నేతలుకొట్టేస్తున్నారని చందబ్రాబు ఆరోపించారు. కార్యక్ర మంలో మాజీమంత్రి పితాని సత్యనారాయణ,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు వకుళమాత ఆలయం నుంచి చెర్లోపల్లికి రూ.30కోట్లతో లింకురోడ్డు


### బెంగళూరు,చెన్నై యాత్రీకులకు మరింత సౌలభ్యం





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వ రస్వామి మాతృమూర్తి వకుళమాత కొలువైన తిరు పతి రూరల్ పేరూరు వద్ద నుంచి సులభంగా తిరుమలకు చేరుకునేందుకు వీలుగా అలిపిరి మార్గాన్ని కలుపుతూ లింకురోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. 80అడుగుల వెడల్పుతో ఈ లింకురోడ్డు నిర్మాణం విషయంపై ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి కూడా ఆమోదించింది. ఇందుకు అవస రమైన 30కోట్ల రూపాయలు నిధులు మం జూరుకు అనుమతించారు. ఈ మార్గం వల్ల అటు కర్నాటక బెంగుళూరు వైపు నుంచి తిరుమలకు వచ్చే భక్తులు, ఇటు తమిళనాడు చెన్నై వైపు నుంచి కొండకు చేరుకునే భక్తులతోబాటు యాత్రీకులకు ఈ మార్గం మరింత సౌలభ్యం కానుంది. సుమారు 1.5కిలోమీటరు మేరకు లింకురోడ్డు కార్యరూపం దాల్చనుంది. ఇక్కడ అవసరమైన 15 ఎకరాల వరకు భూసేకరణ విషయంగా కూడా టిటిడి,రెవెన్యూ, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా శ్రీకారం చుట్టారు. జాతీయరహదారి పూతలపట్టు-నాయుడుపేట మార్గంలో పేరూరు వకుళమాత ఆలయం ఉంది. ఈ లింకురోడ్డు పూర్తయితే చాలా వరకు యాత్రికుల వాహనాలు తిరుపతినగరం లోనికి ప్రవేశించకుండా బైపాస్‌లో చెర్లోపల్లి కూడలి నుంచి ఎస్వీజూపార్కు మీదుగా అలిపిరి వరకు సాఫీగా సాగిపోవడానికి అవకాశం ఏర్పడు తుంది. అంతేగాక భూసేకరణలో భాగంగా రెవెన్యూశాఖ నుంచి సంబంధిత రైతులకు ఆర్థికసాయంగా మరో 30కోట్ల రూపాయల వరకు వ్యయం చేయనున్నారు. టిటిడి నిధులతో ఈ లింకురోడ్డు పనులు మొదలుకానున్నాయి. ఈ పనులు 2023 నూతన సంవత్సరంలో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడం, ఇక్కడ నుంచి భక్తులు వకుళమాత దర్శనానికి వెళుతూన్నారు. కొందరు చెన్నై, బెంగుళూరు వైపు నుంచి వచ్చే యాత్రికులు తొలుత వకుళమాత దర్శనం చేసుకుని ఆ తరువాత తిరుమలకు వస్తున్నారు. రానున్న రోజుల్లో తిరుపతి టూరిజం ప్యాకేజీలో వకుళమాత ఆలయం కూడా చేరనుంది. ఇప్పటికే ఈ ఆలయం వద్ద టిటిడి అన్ని విధాలా అభివృద్ధి పనులు చేపట్టింది. ఇంకా మరింత ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు చూడనుంది.

## ప్రత్యామ్నాయ మార్గాలతో రూ.280కోట్లు తగ్గిన నష్టాలు



ఏలూరులో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విజయవాడ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు

**ఈ యేడాది రూ.127 కోట్లకే పరిమితమైందన్న ఆర్టీసి జోనల్ ఈడి వెంకటేశ్వరరావు**

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో ప్రత్యా మ్నాయ ఆదాయ మార్గాలతో ఏపిఎస్ఆర్టీసి నష్టాలు ఊబి నుండి బయట పడే విధంగా చర్యలు చేపట్టినట్లు విజయవాడ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విజయవాడ జోన్ పరిధిలో రూ.280 కోట్లు నష్టాలను తగ్గించగలిగామని చెప్పారు. ఆర్టీసి ఆదాయం లో భాగంగా కార్గో సేవలు సం తృప్తికరంగా వున్నాయని ప్రజల నుండి మంచి స్పందన లభి స్తుందన్నారు. ప్రయాణీకులకు మరింత మెరుగైన సేవలు అం దించేందుకు ఏపిఎస్ఆర్టీసి కృషి చేస్తుందన్నారు. బుధ వారం ఏలూరులోని ఆర్టీసి బస్టాండ్, డిపోలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసిన అనంతరం డిపిటిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపిఎస్ఆర్టీసి ప్రభుత్వంలో విలీ నమైన తర్వాత గతంతో పోలిస్తే ప్రస్తుతం చాలా వరకు నష్టాలను తగ్గించామన్నారు. గత ఏడాది 2021-2022 సంవత్సరం ఆర్టీసి విజయవాడ జోనల్ పరిధిలోని ఏడు జిల్లాల్లో మొత్తం రూ.406 కోట్లు నష్టాలు చవిచూడగా 2022-23 ఆర్థికసంవత్సరంలో ఆనష్టాలను రూ.280 కోట్లకు తగ్గించా మన్నారు. ప్రస్తుతం జోన్ పరిధిలో రూ.127 కోట్లు ఆర్టీసి నష్టాల్లో ప్రయాణం చేస్తుందని ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి నష్టాలు అంచ నాలను మరింతగా తగ్గిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆర్టీసికి ప్రధాన ఆదాయ వన రులుగా ప్రయాణీకుల రవాణాతోపాటు ఆర్టీసి స్థలాలను లీజుకు ఇవ్వడం, ఆర్టీసిడిపో, బస్టాండ్‌ల్లో దుకాణాలను అద్దె కు ఇవ్వడంతోపాటు మరొక ప్రధాన ఆదాయంగా కార్గో రవాణా సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్గో సేవలు ద్వారా జోన్ పరిధిలోని ఏడు జిల్లాల్లో ప్రతి రోజు రూ.6.50 లక్షలు ఆదాయం ఆర్జిస్తున్నా మన్నారు. అదే విధంగా ఏడు జిల్లాల పరిధిలో వున్న 2,700 ఆర్టీసి బస్సుల ద్వారా ప్రతి రోజు 10 లక్షల మందిని గమస్థానాలకు సురక్షితంగా చేరుస్తున్నామని, అలాగే ఏలూరు జిల్లాలో ప్రతి రోజు 80 వేల మందిని గమ్య స్థానాలకు చేర్చుతున్నా మన్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాకు 13 నూతన బస్సులను కేటా యించగా వాటిలో ఆరు బస్సులను ఇప్పటికే ప్రయాణీకులకు అందుబాటులోనికి తీసుకు రావడం జరిగిందని త్వరలోనే మిగిలిన బస్సులను అందు బాటులోకి తీసుకువస్తామన్నారు. అదే విధంగా గత కొంత కాలంగా పలు కారణాలతో నిలిచిపోయిన నూజివీడు- రమణ క్కపేట-ధర్మాజీగూడెం బస్సు సర్వీసును తిరిగి పునరుద్ద రించడం జరిగిందన్నారు. అలాగే ప్రయాణీకుల కోరిక మేరకు ఆశ్వారావుపేట నుండి జంగారెడ్డిగూడెం మీదుగా పోలవరం వరకు బస్సు సర్వీసును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అలాగే ఏలూరులో విద్యార్థులు, ఉద్యోగుల కోసం ఏలూరు పాతబస్టాండ్ నుండి వట్లూరు వరకు బస్సు సర్వీసు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్తీక మాసం దృష్టిలో వుంచుకుని ఏలూరు జిల్లా నుండి పంచారామ క్షేత్రాలకు దైవ దర్శనానికి వెళ్ళే భక్తుల కోసం 21 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే శబరిమల యాత్రకు వెళ్ళే భక్తులకోసం ఆరు బస్సులను సిద్ధం చేశామని, 20222-23 సంవత్సరానికిగాను 21,220 మంది విద్యార్థులకు బస్ పాసులు జారీ చేశామన్నారు. ఔత్సాహిక వ్యాపారస్తుల కోసం ఏలూరు కొత్త బస్టాండ్ పరిధిలో ఖాళీగా వున్న స్థలం బిఓటి పద్ధతిపై ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వ్యక్తులు టెండర్ల దాఖలులో పాల్గొనవచ్చని సూచించారు. ఏలూరులో ఆర్టీసి పరిధిలో ఏర్పాటు చేసిన ఆర్టీసి ఆయిల్ ఫిల్లింగ్ పెట్రోల్ బంక్‌కు మంచి ఆదరణ లభించిందన్నారు. ఈ సమావేశంలో డిపిటిఓ ఎ.వీరయ్య చౌదరి, ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి,కార్గో ఏటిఎం గిరిధర్ కుమార్, ఏఓ వెం కటేశ్వరరావు, ఆర్ఎంకార్యాలయ సూపరింటెండెంట్ వేణుగో పాలరావు, పిఆర్ఓ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా భక్త కన్నప్ప కొండ పరిసరాలు

### పనులను పరిశీలించిన చైర్మెన్

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ఆధ్యాత్మిక కేంద్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి భక్తి శ్రద్దలతో వస్తున్న భక్తులకు ఆహ్లాదాన్ని కల్పించుటకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరిం చారు.ఈ నేపథ్యంలో ఆలయానికి సమీపంలోని భక్త కన్నప్ప కొండపై జరుగుతున్న ఆధునీకరణపనులను చైర్మెన్ పరిశీలించారు. బుధవారం అంజూరు తారక శ్రీని వాసులు మాట్లాడుతూ ఆలయానికి సమీపంలోని భరద్వా జతీర్థం,భక్తకన్నప్ప కొండ పరిసరాలను 'పర్యాటక కేంద్రా లుగా' తీర్చి దిద్దుటకు పనులు చేపట్టినట్లు ఆయన వివరిం చారు. కైలాసగిరుల్లో ఎన్నో పురాతన ఆలయాలున్నాయని ప్రస్తుతం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో రూ.18కోట్లతో చక్కటి రోడ్డు నిర్మించామని వివ రించారు. ఈ నేపథ్యంలో పనస కోన,రామాపురం రిజర్వాయర్‌వద్ద అంజూరు వారి మండపం, వేయి లింగాల కోన, దక్షిణ కాళీమాత ఆలయం సమీపంలోని కాలభైరవ ఆలయాన్ని అనుసంధానం చేసుకుంటూ పర్యటక కేంద్రంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి సిద్ధం చేసామన్నారు.ఇక్కడి కైలాసగిరి సోయగాయాలను భక్తులు తిలకించే రీతిలో ఉచిత బస్సు సదుపాయానికి కూడా కమిషనర్ అనుమతి కోసం ప్రతిపాదన పంపామన్నారు.

**భక్త కన్నప్ప కొండ అభివృద్ధికి చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో మొదటి పూజలు ఆయన భక్తుడు భక్త కన్నప్పకు ఇచ్చారని అం తేకాక ఆయన వెనుకనే కైలాసగిరి పర్వత పంక్తుల్లో పైన అవకాశం కల్పించారన్నారు.ఈ ప్రాంతాన్ని ఆహ్లాదంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు.భక్త కన్నప్ప వైభవం నలుచెరుగులా వ్యాప్తి చెందేలా రూపొదిద్దుతున్నట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు.ఇక్కడి ఆలయంలో మహాశివరాత్రి సందర్బంగా మొదటి పూజలు కన్నప్పకు అందిస్తారని అప్పుడుఅష్టదిక్పాలకులను ఆహ్వానిస్తామన్నారు.శివరాత్రి సందర్బంగా ఉత్సవ మూర్తిని కొండపైకి తీసుకెళ్ళటానికి కొండమెట్లు ఎత్తుగా ఉండటంతో వాటిని సరిచేసి తక్కువ ఎత్తుతో సులభంగా నడచివెళ్లనట్లు మెట్లను ఆధునీకరి స్తున్నట్లు వివరించారు. కొండపై ధ్వజస్థంభం చుట్టూ ఉన్న ప్రహరిగోడను విస్తరింపజేసి ధ్వజారోహణం సందర్బంగా తిరిగేటట్లు చర్యలు చేపట్టామన్నారు. ఇక్కడ రైలింగ్‌ను విస్తరింపజేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ నుంచి పట్టణ శోభను తిలకించే రీతిలో చర్యలు చేపట్టినట్లు వివరిం చారు.వ్యూ పాయింట్లను ఏర్పాటు చేస్తూ, కొండపైకి వెళ్ల టానికి రోప్‌వేను ఏర్పాటుకు శాసనసభ్యులు ఆదేశించారని వివరించారు. ఉమామహేశ్వరుల విగ్రహాల వద్దకు వెళ్ల టానికి మెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మెన్ వివరిం చారు.పనులు యుద్ద ప్రాతిపదికపై నిర్వహిస్తున్నట్లు వివ రించారు.మహాశివరాత్రి నాటికి పనులు చేపట్టనున్నట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు.



భక్తకన్నప్ప కొండపై పనులు పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు


కత్తిపోటు కన్నా మాటల పోటు బలంగా గుచ్చుకుంటుంది.

-రాబర్ట్ బర్టన్

# హిమాచలంలో ఎన్నికల వేడి

హిమాచల్‌ప్రదేశ్‌ను ఎన్నికల ప్రచార వేడి సెగలు చుట్టుముట్టాయి. శీతల వాతావరణానికి కేంద్రం అయిన ఆ రాష్ట్రంలో ఈసారి ప్రచారాల హోరు పోటెత్తుతున్నది. ఇప్పటివరకు ద్విముఖ పోటీగా ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి త్రిముఖ పోటీ జరుగుతున్నది. అక్కడ అనాదిగా కాంగ్రెస్, బిజెపిల మధ్యనే హోరాహోరీ పోటీ జరిగేది. ఒకసారి కాంగ్రెస్ గెలిస్తే మరొకసారి బిజెపి దక్కించుకుంటూ వస్తున్నది. కానీ మొట్టమొదటిసారిగా అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీపార్టీ రంగంలోకి దిగడంతో త్రిముఖపోటీ అనివార్యమైంది. ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మూడు రాజకీయ పార్టీలు పావులు కదుపుతుండడంతో హిమసీమ రాజకీయం రసవత్తరంగా మారిపోయింది. 1971 జనవరి 25న హిమాచల్‌ప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటి నుంచి అధికారాన్ని కాంగ్రెస్, బిజెపి పార్టీలే దక్కించుకున్నాయి. ఒకరి తర్వాత ఒకరు అన్నట్లుగా విజయపరంపర కొనసాగుతున్నది. ఆ ఆనవాయితీ ప్రకారం అయితే ఈసారి కాంగ్రెస్‌కు అధికార పీఠం కైవసం కావాల్సి ఉంది. కానీ దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీన్ని ఉపయోగించుకునే బిజెపి అధికారపీఠాన్ని ఈసారి నిలబెట్టుకునేందుకు గట్టిప్రయత్నమే చేస్తున్నది. జాతీయ స్థాయి నేతలు నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఆ పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా లాంటి పెద్దలు విస్తృతంగానే ప్రచారం చేస్తున్నారు. రెండోసారి అధికారంలోకి వస్తే ఉమ్మడిపౌరస్మృతిని అమలు చేస్తామని, మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, 33శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తామని లాంటి హామీలతోపాటు ఆపిల్ రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు గట్టి కృషిచేస్తామని, పన్నెండు శాతం కంటే జిఎస్టీ మించకుండా చర్యలు చేపడతామని, మూడు ఉచిత సిలిండర్లు, దశలవారీగా ఎనిమిది లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు హామీలు గుప్పిస్తున్నారు. ఆరు నుండి పన్నెండో తరగతి చదివే బాలికలకు ఉచిత సైకిళ్లు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత మోపెడ్ వాహనాలను అందిస్తామని మేనిఫెస్టోలోనే బిజెపి ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఏమాత్రం తగ్గకుండా లక్షన్నర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, రూ.680 కోట్లు అంకురనిధి, ఒక్కొక్క నియోజకవర్గంలో ఉపాధికల్పన పథకాలకు పదికోట్ల రూపాయలు, ఆంగ్లంలో బోధించే పాఠశాలల ఏర్పాటు, ఆపిల్‌కు గిట్టుబాటు ధర కల్పించడం లాంటి వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆకర్షించేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం అరవైఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో గత ఎన్నికల్లో ఎన్డీయే 44 స్థానాలు దక్కించుకోగా, కాంగ్రెస్ 21కే పరిమితమైంది. అయితేఓట్లపరంగా చూస్తే బిజెపి కంటే కాంగ్రెస్ కేవలం ఏడుశాతంమాత్రమే తక్కువగా ఉంది. బిజెపికి గత ఎన్నికల్లో 49 శాతం ఓట్లు దక్కగా కాంగ్రెస్‌కు 42 శాతం వచ్చాయి. అరణ్యాలతో నిండిన హిమసీమ పర్వతప్రాంతాల్లో దాదాపు ఇరవై వేలకు పైగా గ్రామాలు విస్తరించి ఉన్నాయి. పరిస్థితిని అంచనా వేసుకొని అక్కడి సమస్యలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించుకొని వ్యూహాత్మకంగా ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి రంగంలోకి దిగింది. గ్రిప్ కోసం పంజాబ్‌లో మాదిరిగా అక్కడ కూడా కేజ్రీవాల్ భారీఎత్తునే ప్రచారానికి తెరలేపారు. పంజాబ్‌లో ఆయన వ్యూహాలు, ఎత్తులు, ఫలించి ఆప్ మొట్టమొదటిసారిగా ఘనవిజయం సాధించింది. ఇక్కడకూడా తాను ఢిల్లీలోచేపట్టిన కార్యక్రమాలుపంజాబ్ ప్రజలకు ఇచ్చిన తీర్పును ఉదహరిస్తూ ఆప్ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ మరొక కీలకమైన అంశంఉంది. చిన్నరాష్ట్రం కావడంతో హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఉద్యోగులే ఓటర్లుగా ఉండడంతో వారి అవసరాలను బట్టి పార్టీలు ఎన్నికల వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. ఇక ఇతర రాష్ట్రాల్లోలాగానే వర్గపోరు, అసంతృప్తుల సెగలు ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాయని విశ్లేషణలు జరుగుతున్నాయి. బిజెపిలో వర్గపోరు సగానికిపైగా స్థానాల్లోఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక కాంగ్రెస్‌పార్టీలో ముఖ్యమంత్రి స్థానానికి పోటీపడే అభ్యర్థులు ఎక్కువగా ఉండడంతో కొంత గందరగోళంగా ఉన్నట్టే చెప్పొచ్చు. అంతర్గత పోరులో కాంగ్రెస్‌కు నష్టం జరిగే అవకాశం ఉందని చెప్తున్నారు. ఏదిఏమైనా హిమాచల్‌ప్రదేశ్‌లో కులప్రాధాన్యత అంతగా ప్రభావంచూపదని అంచనా. ఇంకొకపక్క రాచరికం పోయినా ఆ రాష్ట్రంలో రాజకీయాల్లో రాజకుటుంబాల ప్రభావం చూపుతూనే ఉంది. రాంపుర్, బుష్‌హర్ రాజకుటుంబానికి చెందిన వీరభద్రసింగ్ ముఖ్యమంత్రిగా, ఎంపిగా దాదాపు ఐదు దశాబ్దాల బాటు హిమాచల్ ప్రదేశ్ రాజకీయాలను శాసించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు విక్రమాధిత్య సిమ్లా గ్రామీణ సీటు నుంచి పోటీపడుతున్నారు. చంబ రాజకుటుంబానికి చెందిన ఆశ కుమారి డల్హౌసీ సీటు నుంచి కాంగ్రెస్ టిక్కెట్‌పై ఆరోసారి పోటీలో ఉన్నారు. ఇప్పటికీ ఆమె ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇలా ఎందరినో రాజకుటుంబీకులకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వగా బిజెపి వ్యూహాత్మకంగా సామాన్యులను పోటీకి దించి, రాచరికంపోయినా రాజకుటుంబాల పెత్తనానికి చరమగీతంపాడి ప్రజాస్వామ్యంలో రాచరికానికి స్థానం లేదని ఓట్ల ద్వారా రుజువు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం విస్తృతంగానే చేస్తున్నారు. మొత్తం మీద హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి త్రిముఖపోటీతో ఉత్కంఠగా మారింది.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి చేసుకున్న ఖర్మమేమి? మధుర భాష వల్లనే మర్యాద వస్తుంది.



కరుణశ్రీ

## ప్రజావాక్కు



### మీ బలం సరిపోదు!

గూండా రాజ్యం కూల్చేద్దాం అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారు. అయితే కూల్చివేయడానికి జనసేన పార్టీ అంతపటిష్టంగా లేని విషయం పవన్‌కళ్యాణ్ గుర్తించాలి. అలాగే ఆయనమిత్రపక్షంగా ఉన్న బిజెపిబలంకూడా అంతంతమాత్రమే. ఇంకో విషయం అసలుమిత్రపక్షంగా బిజెపిని విశ్వసించవచ్చా? ఇప్పటికీ ఆ పార్టీ అధికారపక్షంతో లాలూచి రాజకీయం చేస్తున్న వైనం పవన్‌కళ్యాణ్ తెలుసుకోవాలి. రాజకీయాల్లో ఆవేశం కన్నా వ్యూహం ముఖ్యం. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రజాస్వామ్య లౌకిక పార్టీలన్ని ఐక్యంగా పోరాడితేనే లక్ష్యం సాధించగలరు. ఈ దిశగా పవన్ కళ్యాణ్ తన పార్టీ వ్యూహాన్ని ఖరారు చేసుకోవాలి. వారు ఇప్పటికీ పార్ట్‌టైం రాజకీయ నాయకుడిగానే సమయాన్ని కేటాయిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనా వచ్చే అవకాశంఉంది. గెలుపు సాధించాలంటే రాజకీయ నిర్ణయాలు సరైన సమయంలో సరైన విధంగా ఉండాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చిత్రపరిశ్రమ దారి మళ్లుతోందా?

ఇప్పుడు సమాజంలో అభద్రత కల్పించేందుకు సినిమా రంగం కూడాసిద్ధమైంది. సమాజం బలహీనతలను కథావస్తువుగాతీసుకొని డబ్బులు పోగు చేసుకోవడానికి ఉపక్రమించింది. కేవలం ధనార్జనే ధ్యేయంగా చేసుకొని తనని పెంచిపోషిస్తున్న ఆదరిస్తున్న సమాజంపట్ల కనీసబాధ్యతను విస్మరించి చిత్ర నిర్మాణంలో కొత్తమార్గాలను అనుసరిస్తోంది. గతంలో పౌరాణికాలు, జానపదాలు, సాంఘికాలు అంటూ వర్గీకరించి చక్కని సందేశాలనుఅందించే ఆహ్లాదపరిచే కథావస్తువుల్ని ఎంచుకొని చిత్రాలు నిర్మిస్తూ వాటి ద్వారాలాభపడుతూ సమాజాన్ని మేల్కొలిపేందుకు ఇష్టపడేది. ఇప్పుడు చిత్ర పరిశ్రమ ఆ స్పృహను కోల్పోయి లాభాపేక్షే లక్ష్యంగా చేసుకొని చిత్రాల నిర్మాణం సాగిస్తోంది. సమాజంపై దానిప్రభావం చాలా అధికంగా ఉంటుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### బస్సులను ఆపాలి

కొన్ని ప్రాంతాలలో కొందరు డ్రైవర్లు సిటీ బస్సులను ఆపకుండా వెళ్లిపోతున్నారు. మరికొందరు బస్టాప్స్‌లలో కాకుండా కాస్త దూరంగా ఆపుతున్నారు. దీనివల్ల కొందరు వృద్ధులు, వికలాంగులు ఆడవాళ్లు చాలా అవస్థలు పడుతున్నారు. అంతేకాదు కొంతమంది ఆటోలను, ప్రైవేట్ వాహనాలను బస్టాపులలో నిలిపి ఉంచుతున్నారు. దీనివల్ల ఎందరో ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు వీటిపైన మరింత దృష్టి సారించాల్సి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి

ప్రతిపక్ష పార్టీలకు మద్దతిచ్చే వారిపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగడం చాలాబాధాకరం. మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామంలో జనసేన ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చారని, ఆ గ్రామంలోఇళ్లను రోడ్డువెడల్పు పేరుతో కూల్చివేయడంచాలా దారుణం. వారిని పరామర్శించడానికి వెళ్తున్న పవన్ కళ్యాణ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించడం మంచి పద్ధతికాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఏ పార్టీలకైనా మద్దతు తెలిపే హక్కు ఉంటుంది. అధికార పార్టీ వారు ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రతిపక్ష పార్టీలపై దాడులు, కక్షసాధింపు చర్యలు ఆపాలి. భవిష్యత్తులో అన్ని పార్టీలు ఇదే నిర్ణయాన్ని అవలంబిస్తే అప్పుడు మొత్తం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది.

-భావన నరేష్‌చంద్ర, అంబేద్కర్ కోనసీమజిల్లా

### సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన పేదలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. వీరికి 10 శాతంకోటానుకల్పించడం రాజ్యాంగ మూల స్వరూపాన్ని ఉల్లంఘించినట్టు కాదని సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తెలిపింది. ఇందులో ఎలాంటి వివక్ష లేదనిచెప్పింది. చీఫ్‌జస్టిస్ యూయూ లలిత్ నేతృత్వంలోని ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించింది. ఈ రిజర్వేషన్లను నలుగురు జడ్జిలు సమర్థించగా జస్టిస్ రవీంద్రభట్ మాత్రం వ్యతిరేకించారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు చారిత్రాత్మకం. 2019ఎన్నికలకుముందు ఈరిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేదలకు కల్పించిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు సమర్థించడం అగ్రవర్ణ పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వంతెనలకు అమాయకులు బలికారాదు

సాంకేతిక, నిర్మాణలోపాలు, నిర్వహణ సమస్యలే గుజరాత్‌లోని తీగలవంతెన ప్రమాదానికి కారణం. బ్రిడ్జికి కేవలం నూట పాతికమందికే సామర్థ్యంఉండగా నియంత్రిత సిబ్బందిలేని కారణంగా ఐదువందల మంది పైబడి ప్రయాణించడం, వంతెన మధ్య భాగంలో సెల్ఫీలు తీసుకోవడం, అటుఇటుఊపడం వంటిసవాలక్ష కారణాలతో నూటయాభై మంది అసువులు బాయడం అందరిని కలచివేసింది. భవిష్యత్తులో ఇటువంటి విపత్తులురాకుండా చర్యలు చేపట్టాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలను తొలగించేదెలా?

ఈ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మరొక భయంకరమైనటువంటి సమస్య ఆర్థిక అసమానతల మూలంగా 80 శాతం సంపద కేవలం 20 శాతం మంది ప్రజలలోనే కేంద్రీకృతమైంది. కేవలం 20 శాతం సంపద 80 శాతం మంది చేతులలో ఉంది. ఇలాంటి అసమానతలను రూపుమాపకుండా పెద్దపెద్ద కంపెనీలకు కాంట్రాక్టులు ఇస్తున్న తీరు ప్రభుత్వాలు అసమానతలను పెంచి పోషించే విధంగా ఉన్నాయి తప్ప రూపుమాపడానికి ఎలాంటి కృషి అనేది జరగడం లేదు. పైన పేర్కొన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఎంత ఘనంగా వజ్రోత్సవాలు జరిపినా సామాన్య ప్రజానీకానికి ఒరిగేదేమీ లేదు. 2047 సంవత్సరంలో జరగబోయే శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాల సమయానికైనా సమస్యలన్నింటిని పరిష్క రించి భారతదేశం ఒక నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి.

రాగిపని బ్రహ్మచారి

క్రీస్తు శకం 1600 సంవత్సరాల ప్రారంభంలో భారతదేశాన్ని బ్రిటిష్‌వారు తమ వలస రాజ్యాంగ ఏర్పర్చుకొని వ్యాపారం ప్రారంభించారు. ఇలా వ్యాపారాన్ని ప్రారంభించిన ఆంగ్లేయులు క్రమక్రమంగా భారతదేశ రాజుల అనైక్యతను ఆసరాగా చేసుకొని పరిపాలన వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం జరిగింది. భారతదేశంలో ఆంగ్లేయులు 1757 సంవత్సరంలో జరిగిన ప్లాసీ యుద్ధం ద్వారా భారతదేశ పరిపాలన వ్యవహారాలు ఆంగ్లేయుల చేతిలోకి వెళ్లడం జరిగింది. పాలన అధికారాలను హస్తగతం చేసుకున్న బ్రిటిష్‌వారు భారతీయ ప్రజల మీద అనేక రకాలైన పన్నులు విధించి వివక్షపూరితమైన ధోరణి ప్రదర్శించడం వల్ల భారతీయ ప్రజలు అభద్రత భావానికి గురయ్యారు. ఇలాంటి తరుణంలో భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సత్యాగ్రహాల ద్వారా బ్రిటిష్ పాలకుల నుండి 1947 ఆగస్టు 15న దేశాన్ని విడిపించుకుని స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను భారతీయ ప్రజలు పొందారు. 1947 నుండి 2022 వరకు 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలనుఎన్డీయే ప్రభుత్వం జరుపుకుంటున్నది. కానీ ఇలాంటి తరుణంలో నిజమైన స్వాతంత్ర్య ఫలాలు ఎవరికి అందాయి? అభివృద్ధి, నిరుద్యోగం పేదరికం ఆర్థిక అసమానతలు మొదలైనటువంటి అనేక అంశాలు భారత సమాజాన్ని పట్టిపీడిస్తున్న చీడపురుగుల వలె తయారయ్యాయి. వీటన్నింటికి కారణం ప్రభుత్వ పథకాలను అమలు పరుస్తున్న తీరు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్న భారతదేశానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నది. మొదటిది ప్రపంచ ప్రారంభ నాగరికతలో ఒకటైన సింధు నాగరికత ఆనాడు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నాగరికతలలో ఒకటి. ఇలాంటి గొప్ప నాగరికత మనదేశానికి చెందినది కావడం మనదేశ ప్రజల గర్వకారణం. ఈ నాగరికతను మెడిటరేనియన్ (ద్రవిడ) జాతికి చెందిన ప్రజలు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో సమానత్వంతో, శాస్త్ర సాంకేతిక రంగాలలో గొప్ప అభివృద్ధిని ప్రదర్శిస్తూ తమ నాగరికతను నిర్మించుకున్నారు. మన పూర్వీకుల నుండి అందిపుచ్చుకున్న వారసత్వం ఇప్పుడు భారతదేశంలో కనుమరగైందా లేక వారి వారసత్వాన్ని అంటరానితనంగా ఆమడదూరంలో ఉంచామా అనే ప్రశ్న ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నది. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత సమాజంలో సాంఘిక రుగ్మతలను రూపుమాపుకొని అభివృద్ధి వైపు ప్రయాణించడానికి నెహ్రూ ప్రభుత్వం 1929-30 మధ్య కాలంలో ప్రపంచాన్ని గడగడలాడించిన ఆర్థిక మాంద్యాన్ని ఎదురొడ్డి నిలిచి రష్యా ప్రభుత్వం అనుసరించిన పంచవర్ష ప్రణాళికలను అరువుకు తెచ్చుకోవడం మన దూరదృష్టికి ముందు




చూపుగా పేర్కొనవచ్చు. ఇలా 1950 మార్చ్ 12న ప్రణాళిక సంఘాన్ని ఏర్పర్చుకొని 1951నుండి 2017 వరకు 12 పంచవర్ష ప్రణాళికలను రూపొందించుకొని వాటిని అమలు పరుచుకోవడం జరిగింది. ఈ 12 పంచవర్ష ప్రణాళికలు అమలు విధానంలోనూ, రాజకీయ నాయకుల స్వార్థ బుద్ధితోను ప్రణాళికలు ఆశించినంత అభివృద్ధిని సాధించలేకపోయాయి. అయినా కూడా భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు అవసరమైన ఉద్యోగాలను కల్పించలేక నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చింది. ప్రపంచంలో డెమోగ్రఫీ డివిడెండ్ ఎక్కువగా ఉన్న దేశాలలో భారతదేశం ముందు వరుసలో ఉన్నది. ఇలా అత్యధికంగా డెమోగ్రఫీ డివిడెండ్ ఉన్నా కూడా సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించలేక నిరుద్యోగ సమస్యలు ప్రభుత్వాలనే అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయి. విపరీతంగా పెరుగుతున్న నిరుద్యోగ సమస్య వల్ల పేదరికం పెరగడానికి పరోక్షంగా దోహదపడుతుంది. భారత ప్రభుత్వాలు ఎన్నో నిరుద్యోగ నిర్మూలన పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ఉదాహరణకు ప్రధాన మంత్రి ముద్ర యోజన, రెండు ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, స్కిల్ ఇండియా మిషన్, గంగా కళ్యాణ్ యోజన మొదలైనటువంటి నిరుద్యోగ నిర్మూలన పథకాలు నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపలేకపోయాయి. అవి కేవలం పేపర్ ప్రకటనల్లాగే మిగిలిపోయాయి. ఇదే కాకుండా పేదరిక నిర్మూలన కోసం ఎఫ్‌డబ్ల్యుపి, ఎన్ఆర్ఇజిపి, భారత్ నిర్మాణ్, ఎమ్‌జిఎన్ఆర్ఇజిపి మొదలైన పథకాలు ఆశించిన స్థాయిలో భారతదేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించలేకపోయాయి అనడానికి నిదర్శనం. 2004లో 2009 ఏర్పడిన రమేష్ టెండూల్కర్ కమిటీ (37.2), రంగరాజన్ కమిటీ (29.4) పేదలు ఉన్నారని అంచనా వేసింది. ఈ గణాంకాలే భారతదేశంలో ఉన్న పేదవారి శాతాన్ని తెలియచేస్తాయి. ఇవేగాక ఇప్పటికీ భారతదేశంలో అనేకమైనటువంటి సమస్యలు ఉన్నాయి. వాటిలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో బతుకుతున్న ఈ నాగరికత సమాజంలో ఆదివాసీలు అనాగరికులుగానే మిగిలిపోతున్నారు. ఇప్పటికీ అనేక వందల గ్రామాల ఆదివాసి గూడాలకు అవస్థాపన సౌకర్యాలు లేక అభివృద్ధికి ఆమడదూరంలో నివసిస్తున్నారు. ఈ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మరొక భయంకరమైనటువంటి సమస్య ఆర్థిక అసమానతల మూలంగా 80 శాతం సంపద కేవలం 20 శాతం మంది ప్రజలలోనే కేంద్రీకృతమైంది. కేవలం 20 శాతం సంపద 80 శాతం మంది చేతులలో ఉంది. ఇలాంటి అసమానతలను రూపుమాపకుండా పెద్దపెద్ద కంపెనీలకు కాంట్రాక్టులు ఇస్తున్న తీరు ప్రభుత్వాలు అసమానతలను పెంచి పోషించే విధంగా ఉన్నాయి తప్ప రూపుమాపడానికి ఎలాంటి కృషి అనేది జరగడం లేదు. పైన పేర్కొన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఎంత ఘనంగా వజ్రోత్సవాలు జరిపినా సామాన్య ప్రజానీకానికి ఒరిగేదేమీ లేదు. 2047 సంవత్సరంలో జరగబోయే శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాల సమయానికైనా సమస్యలన్నింటిని పరిష్కరించి భారతదేశం ఒక నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి. ●

# తెలుగు భాషాభానుడు బ్రౌన్‌దొర

డా.దేవులపల్లి పద్మజ

తెలుగు సూరీడు, భాషోద్యమ వీరుడు, చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు ప్రజల గుండెల్లో నిలచిపోయిన అతి కొద్ది మంది తెల్లదొరలలో తెలుగు జాతికి సేవచేసిన నలుగురు ఆంగ్లేయులుగా గుర్తింపబడ్డారు. వారుసర్ ఆర్థర్‌కాటన్, కాలన్ మెకంజీ, థామస్ మన్రో, ప్రిన్స్ చార్లెస్ బ్రౌన్. అందులో ఒకరు తొలి తెలుగు శబ్దకోశమును ప్రచురించిన బ్రౌన్‌దొరవారు. ఆంధ్ర భాషోద్ధారకుడు. వేమన పద్యాలను సేకరించడమనే మహాయజ్ఞం తలపెట్టి వ్యయ ప్రయాసలకోర్చి సేకరించి, ప్రచురించి, ఆంగ్లంలోకి అనువదించి ఖండాంతరాలకు మన మాతృభాషను పరిచయం చేసి వ్యాప్తి చేసిన మహనీయుడు బ్రౌన్. కలకత్తా నగరంలో 10 నవంబరు 1778న జన్మించారు. తండ్రి ఆల్డిన్ బ్రౌన్, తల్లి కౌలి ఇచ్చిన స్ఫూర్తితో సి.పి.బ్రౌన్ బహుభాషలు నేర్చారు. గ్రీక్, లాటిన్, పార్సీ, సంస్కృత భాషలలో పట్టును సాధించాడు. తండ్రి మరణించడంతో భారతదేశం వదలి బ్రౌన్ కుటుంబాన్ని ఇంగ్లండుకు మార్చారు. ఇంగ్లాండులోనే హిందూస్తానీ భాష నేర్చుకున్నారు. 1814లో హైయిలేబరీ కళాశాలలో రెండు సంవత్సరాలు చదువు కొనసాగించారు. 1816లో భారత ప్రభుత్వ రైటర్ పదవి ఇచ్చి, మద్రాసు సివిల్ సర్వీసుకు కేటాయించడం జరిగింది. 1817లో ఫోర్టుసెంటు జార్జి కళాశాలలో ప్రవేశించి తెలుగు, మరాఠీ చదవడం నేర్చుకుని, 1820లో ఉత్తీర్ణతతో కళాశాల నుండి వచ్చారు. స్నాతకోత్సవంలో థామస్ మన్రో ఉపన్యాసంతో బాగాప్రభావితం కావడం జరిగింది. ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మద్రాసులోని కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించారు. నన్నయ, తిక్కన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, రామరాజభూషణుల కృతుల సేకరణ ముద్రణ వంటి మహత్తర కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేశారు. 1820వ సంవత్సరంలో కడపలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాలలో పనిచేసినప్పుడు తెలుగుభాషలో మాట్లాడడం రాక నేర్చుకునే ప్రయత్నంలో సులభమైన, శాస్త్రీయమైన పద్ధతి లేకపోవడం వలన పండితులు తమ తమ సొంతరీతిలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు భాష నేర్చుకోవడం ఇబ్బందిగాఉండేది.



నేడు సి.పి.బ్రౌన్ జయంతి

భాష నేర్చుకోవటంలోని ఇబ్బందులను సవరించడానికి బ్రౌనును తెలుగుభాష పరిశోధనకై పురికొల్పింది. ఫలితంగా మన భాషపై విశేషమైన పరిశోధనలు చేసి ప్రాచీన కావ్యాలను వెలికి తీసి ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా పరిష్కరించి ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, నిఘంటువు రూపొందించడానికి దారి తీసింది. 1824లో వేమనను కనుగొనటం, వేమన పద్యాల తాళపత్ర ప్రతుల సేకరణ, అధ్యయనం, అనువాదం, శుద్ధ ప్రతుల నిర్మాణంలో వచ్చే సమస్యల పరిష్కారం కోసం ఆలోచించడం తెలుగు ఛందస్సును స్వయంగా అధ్యయనం చేయడం ప్రారంభించారు. 19వ శతాబ్ది తొలిపాదం చివరలో అంటే 1825 నాటికి తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలు పెట్టేనాటికి నెలకొని ఉన్న స్థితిగతులను బ్రౌన్ ప్రమిదలో దీపం కొడిగట్టే విధంగా ఉందని తెలియచేశారు. అది వాస్తవం. తాను 30 సంవత్సరాలు కృషి చేసి పునఃప్రతిష్ఠ చేసానన్నాడు. ఇది అతిశయోక్తి కాదు. 1827 నాటికే బ్రౌన్ 'ఆంధ్రగీర్వాణ ఛందము' పుస్తకం రాసినప్పటికీ ఎక్కువ కీర్తితెచ్చినది 1829లో వెలికి తీసినవేమన శతకం. ఐదు సంవత్సరాల విశేషకృషిచేసి 693పద్యాలకు ఆంగ్లానువాదంతోపాటు విస్తారమైన పదకోశం కూడా సమకూర్చారు. 1827లో కడపలో కాలేజీతెలుగుశాఖను ప్రధానంగా సంప్రదించి గ్రంథాలయాన్ని నెలకొల్పాడు. మరొక దశాబ్దం తర్వాత1839లో 1164 పద్యాలవరకు విస్తరింపచేసి తిరిగి వేమనశతకం ముద్రించాడు. 1841లో నలచరిత్రను, ఆంధ్రమహాభారతము, శ్రీమద్భాగవతము ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రచించాడు. 1844లో వసుచరిత్ర, 1851లో మనుచరిత్ర ప్రచురించాడు. 1852లో పలనాటి వీరచరిత్ర ప్రచురించాడు. బ్రౌన్ ఉత్తమ మానవత్వం కలిగిన వ్యక్తి. కడపలోను, మచిలీపట్నంలోనూ పాఠశాలలుఏర్పాటు చేసి ఉచితంగా చదువు నేర్పించాడు. విద్యతోపాటు భోజనవసతి కల్పించాడు. 1853లో అతనికి మెదడువాపు వ్యాధి సోకటం విచాకరమైన విషయం. 1 మే, 1854న పదవీ విరమణ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. 1866లో బ్రౌన్ తనఆత్మకథను ప్రైవేట్ సర్క్యులేషన్‌కొరకు ముద్రించి అందుబాటులోకితెచ్చాడు. 1884 డిసెంబరు12న బ్రౌన్ మనకి భాషా సంపదను కానుకగా ఇచ్చిభౌతికంగా దూరమైనా భాషాభిమానుల హృదయంలో శాశ్వత ఫలకమైనిలిచాడు. అనేక భాషలు నేర్చి పాండిత్యం సంపాదించుకున్నబ్రౌన్ అధికశాతం తెలుగుభాషకు తనజీవితకాలం అంకితంచేసి బ్రహ్మచారిగా మిగిలిపోయాడు. ●

# ప్రపంచ శాంతి కోసం సైన్స్ వినియోగపడాలి



సుంకవల్లి సత్తిరాజు

ఒకవైపు రష్యా, ఉక్రెయిన్ల మధ్య కొనసాగుతున్న యుద్ధోన్మాదం, మరోవైపు అణ్వస్త్రాల పేరిట కొనసాగుతున్న భయోత్పాతం, ఇంకోవైపు ఉగ్రవాదుల తెంపరితనం, సామ్రాజ్యవాద శక్తుల రాజ్యవిస్తరణ కాంక్ష, ఇలాంటి విపరీత, వినాశకరమైన పోకడల మధ్య బిక్కుబిక్కుమని బతుకీడ్చడం ఆధునిక విజ్ఞానానికి అవమానం. ప్రపంచ శాంతి కోసమే సైన్స్ వినియోగపడాలి. ఈఉద్దేశ్యంతోనే ప్రపంచ సైన్స్ దినోత్సవం జరుగుతున్నది. సైన్స్ అంటే ఒక సత్యం. సైన్స్ అంటే ఒక ప్రత్యక్ష సాక్ష్యం. సైన్స్ అంటే ఒక అనుభవం, సైన్స్ అంటే వాస్తవాలను వెలికి తీసే ఒక పరిశోధన, మానవాళికి ఉపయోగపడే ఒక మహత్తరమైన పరిశీలనా దృక్పథం. ఎన్నో ఆవిష్కరణలు సైన్స్ ఫలితంగా మాత్రమే సుసాధ్యమైనాయి. ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి. శాస్త్రీయత లేని ఆలోచనలు సమాజానికి హానికరం. ప్రతీ విషయాన్ని తార్కికంగా ఆలోచించడం తమను తామే ప్రశ్నించుకుని తమ ఆలోచనలను పదునుపెట్టి, పరిశోధనలు సాగించి, పలు ఆవిష్కరణలకు తెరతీసి, ప్రజల జీవన విధానాన్ని సమూలంగా మార్చేసిన శాస్త్రవేత్తలను గుర్తుచేసుకోవడం మన కనీస బాధ్యత. సోక్రటీస్, అరిస్టాటిల్, ప్లేటో వంటి తత్వవేత్తలు తత్వశాస్త్రం నుండి విజ్ఞానాన్ని వెలికితీశారు. ఎంతోమంది తమ జీవిత సర్వస్వం ధారవోసి, శాస్త్రీయ ఫలాలతో ప్రజలకు ఎనలేని సేవ చేశారు. ఒకప్పుడు దైవధిక్కరణగా భావించిన సైన్స్ నేడు ప్రజలకు పూజ్యనీయంగా మారింది. ప్రజల్లో శాస్త్రీయదృక్పథం గతంలో కంటే వర్తమానంలో మెరుగైనది. విజ్ఞాన శాస్త్రం అందించిన ఫలాలను అనుభవిస్తున్న ప్రజలకు వాస్తవాలపై అవగాహన కలగాలి. మానవాళికి చేటు తెచ్చే మూఢనమ్మకాలను ప్రోత్సహించడం ముమ్మాటికీ తప్పే. అవి ప్రపంచానికి ముప్పే. మానవాళిని అపసవ్యమైన దిశలో పయనింపచేసే మూఢభావాలను త్యజించి సమాజాన్ని సక్రమంగా నడిపించే నైతిక విలువలతో కూడిన ఆధ్యాత్మిక భావాన్ని అలవరుచుకుంటూనే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. శాస్త్రీయ కోణంలో ఆలోచించి ప్రజలకు శాస్త్ర పరిశోధనల వలన చేకూరుతున్న ప్రయోజనాలను వివరించాలి. కోతి నుంచి పరివర్తన చెందిన మానువులు ఇతర ప్రాణుల కంటే భిన్నమైనవి. మానవునికి, ఇతరజీవరాశులకు ప్రధాన వ్యత్యాసం ఆలోచనా శక్తి, విచక్షణ, అపారమైన మేధస్సు. ఈ లక్షణాలు ఇతర జీవరాశుల్లో లేకపోవడం వలన అవి క్రూర మృగాలుగానో, మూగ జీవాలుగానో మిగిలిపోయాయి. అడవుల్లో దొరికే జంతువులను వేటాడి, పచ్చిమాంసంతినే ఆది మానవుడు నిప్పును కనిపెట్టి వంటచేయడమే మానవ విజ్ఞానానికి తొలి మెట్టుగా భావించవచ్చు. ప్రకృతి విపత్తులనుండి క్రూరమృగాల నుండి తనను తాను కాపాడుకోవడానికి అడవుల్లో దొరికే వస్తువులతో నివాసాలను ఏర్పరుచుకోవడం, నగ్నత్వం విడిచిపెట్టి నాగరికతవైపు పయనించడం విజ్ఞాన వికాసానికి మలిమెట్టుగా భావించవచ్చు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా మానవ మస్తిష్కం




లో ఆలోచనలు పెరగసాగాయి. తన మేధస్సులో పెరిగిన ఆలోచనాపరంపరలను ఆచరణలో పెట్టి అనేక పరిణామాల అనంతరం ఆధునిక మానవునిగా అవతరించాడు. కొత్త ప్రదేశాలకు సముద్ర మార్గాలను కనిపెట్టడం, రహదారులను నిర్మించడం, నగరాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండాశాస్త్ర సాంకేతిక రంగాలలో అనన్య సామాన్యమైన ప్రతిభను కనబరచి, భూమండలాన్నే కాకుండా నింగిలోసైతం ఆధిపత్యాన్ని ప్రదర్శించడం మానవుని మేధాసంపత్తికి నిలువెత్తు నిదర్శనం. అనేక రకాలైన అంటువ్యాధులతో పిట్టల్లా రాలిపోయే జనానికి వైద్యశాస్త్రంలో అనేక ఆవిష్కరణలు చేసి నివారణోపాయాలను కనిపెట్టి మానవ ఆయుష్షును పెంచడం జరిగింది. వైద్యశాస్త్రంలో చోటు చేసుకుంటున్న ఆవిష్కరణలు ఆశ్చర్యాన్ని కలిగించక మానవు. వైద్యశాస్త్రంలోనే కాకుండా ఖగోళ శాస్త్రంలోను, సాంకేతిక రంగంలోను నూతన విప్లవం మొదలైంది. పెరుగుతున్న జనాభాకు సరిపడా ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడం, అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం వైజ్ఞానికరంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులే కారణం. న్యూటన్, ఐన్‌స్టీన్, థామస్ అల్వా ఎడిసన్, సి.వి.రామన్ లాంటి శాస్త్రవేత్తల కృషి ఫలాలనే నేడు మనం అనుభవిస్తున్నామన్న సంగతి మరువరాదు. నేటి ఆధునిక సమాజంలో కూడా ఇంకా మూఢవిశ్వాసాలు ప్రబలంగా ఉండడం, వాటిని వ్యాపింపచేయడం పరమ జుగుప్సాకరం. ప్రాచీన కాలం నాటి అంధవిశ్వాసాలు ఆధునిక యుగంలో కూడా కొనసాగడం, యుగాలు మారినా, తరాలు మారినా మారని తలరాతలకు మచ్చుతునకలు. అజ్ఞానాంధకారంలో అలమటించడం ఆధునిక ప్రపంచ నాగరికతకు గొడ్డలిపెట్టు. గతానికి, వర్తమానానికి అజ్ఞానంలో సారూప్యత గోచరించడం, అంధవిశ్వాసాల వెంట పరుగు పెట్టడం సిగ్గుచేటు. ఎన్నో పరిశోధనలు సైన్స్ పట్ల నమ్మకాన్ని కలిగించినా, వాస్తవ ప్రపంచాన్ని ఆవిష్కరించినా ఇంకా మూఢ విశ్వాసాల వెంటబడడం అవివేకం. నిజం తెలిసి కూడా అంధవిశ్వాసాల వైపు పయనించడం, అంధ విశ్వాసాల వలన జరుగుతున్న అవాంఛనీయ పరిణామాలను నడుస్తున్న చరిత్ర నిరూపిస్తున్నా మనలో ఇసుమంత చైతన్యం కలగకపోవడం, ఇంకా ఇలాంటి విశ్వాసాల వెంట పరుగెత్తడం హాస్యాస్పదం. మనలోని విజ్ఞానం మానసిక దౌర్భల్యానికి కాకుండా మానసిక పరివర్తనకు దోహదం చేయాలి. ఆనాడే సమాజంలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలకు చరమగీతం పాడవచ్చు. విజ్ఞానశాస్త్ర పురోగమనం మానవాళి శ్రేయస్సుకు కాకుండా విధ్వంసానికి వినియోగించడం క్షంతవ్యం కాదు. విజ్ఞాన శాస్త్రఫలాలు మానవాళి మనుగడకు ముప్పుగా మారకుండా చూడవలసిన తరుణం ఆసన్నమైంది. అన్ని దేశాలు అంతర్జాతీయ సంస్థలు విజ్ఞాన శాస్త్ర విప్లవం కారణంగా పుట్టుకొస్తున్న సమస్యలను రూపుమాపి, ప్రకృతి పరిరక్షణకు నడుంబిగించాలి. శాస్త్రీయత, ఆధ్యాత్మికత అనేవి మానవ ప్రపంచ మనుగడకు రెండుకళ్లుగా మారిన నేపథ్యంలో విమర్శనాత్మక దృక్పథంతో విశ్లేషించుకుని ముందుకుసాగాలి. ఏదివాస్తవమో, ఏది అవాస్తవమో తెలియని సందిగ్ధతంలో నలిగిపోవడం కంటే మానవ జీవితాన్ని సక్రమంగా నిలబెట్టగలిగి, జనజీవితాలను శాసించే మూఢనమ్మకాలకు తావులేని ఆధ్యాత్మికవాదాన్ని పాటించడంలో తప్పులేదు. మానసిక ప్రశాంతత, పాపభీతి, సద్వర్తనానికి, మానవీయ విలువలకు చోటుంటే ఆధ్యాత్మిక భావాన్ని అనుసరిస్తూనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవడం అత్యుత్తమం. మానవ నాగరికతా వికాసంలో సైన్స్‌పోషించినపాత్ర ప్రశంసనీయం. భారతదేశం ఆధ్యాత్మికంగాను, శాస్త్రీయంగాను అత్యంత బలమైన దేశం. ప్రాచీనకాలంలోనే ప్రపంచానికి సైన్స్‌ను పరిచయం చేసిన భారతదేశంలో అనేకమంది శాస్త్రవేత్తలు తమ పరిశోధనా ఫలితాల ద్వారా ప్రజలకు విశేష కృషి చేశారు. అలాంటి శాస్త్రవేత్తలను స్మరించుకుని ప్రపంచ శాంతి కోసం సైన్స్‌ను వినియోగించడమే ప్రపంచ సైన్స్ దినోత్సవ ఉద్దేశ్యం. ●

విజయవాడ వార్త



నర్సు వృత్తికి న్యాయం చేస్తూ ఇటీవల రాష్ట్రపతి అవార్డును అందుకున్న నర్సు మిరియాల ఝాన్సీరాణిని ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుతో సత్కరించిన మంత్రి రజనీ.(గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# రెవెన్యూ క్రీడలకు వర్సిటీ ముస్తాబు

**- ఈనెల 11 నుంచి 13దాకా నిర్వహణ: - క్రీడలతో పాటు కల్చరల్ మీట్‌కు ఏర్పాట్లు**
**- రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెల్లడి**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు9, ప్రభాతవార్త: ఏఎన్‌యు వేదికగా 6వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా, సాంస్కృతిక పోటీలు ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడించారు. క్రీడల నిర్వహణపై బుధవారం వర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బొప్పరాజు మాట్లాడుతూ




మూడేళ్ళకొకసారి నిర్వహించే రెవెన్యు క్రీడలకు ఈ ఏడాది నాగార్జున విశ్వవిద్యాలయం వేధిక అయ్యిందన్నారు. ఈ మూడు రోజులు ఒక పండుగ వాతావర ణంలో రాష్ట్రంలోని విఆర్‌ఏ నుంచి డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారుల వరకు ఉన్న రెవెన్యు ఉద్యోగులు ఈ క్రీడా, సాంస్కృతిక పోటీలలో పాల్గొంటారని వివరించారు. క్రీడల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమకు అండగా ఉండి క్రీడల నిర్వహణకు అడ్డంకులు లేకుండా పూర్తి సహకారం అందించారని, మూడు రోజుల పాటు ప్రత్యేక సెలవులు మంజూరుచేసినట్లు పేర్కొన్నారు. ఈ క్రీడా, సాంస్కృతిక పోటీలలో పాల్గొనేందుకు ఉమ్మడి 13 జిల్లాల నుంచి 1200మంది రెవెన్యు ఉద్యోగులు హాజరౌతున్నారని చెప్పారు. 11న ఉదయం 9గం॥లకు ఈక్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డా॥సమీర్ శర్మ, సిసిఎల్‌ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌లు ముఖ్యఅతిధులుగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఒలింపియన్ పి.వి.సింధు, వరల్డ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ కిడాంబి శ్రీకాంత్‌లు హాజరౌతారని చెప్పారు. గుంటూరు జిల్లా కలెక్టర్,రెవెన్యు విభాగాల ఆధ్వర్యంలో ఈ క్రీడలు జరుగుతున్నాయని వివరించారు. ఈ సమావేశంలో ఏపి డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర రపధాన కార్యదర్శి ఎం.విశ్వేశ్వరనాయుడు, ఏపిఆర్‌ఎస్‌ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి, కోశాధికారి వివి గిరికుమార్, ఉపాధ్యక్షుడు ఆర్.వి.రాజేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం.మాధురి, విఆర్‌ఓ అసోసియేషన్ అధ్యక్ష్య కార్యదర్శులు కోనా ఆంజనేయకుమార్, సాంబశివరావు, పి.ప్రసన్న, సుధాకర్ ఛౌదరి, అనుపమ, సత్యన్నారాయణ, గుంటూరు జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

**గుంటూరు, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 11న సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు మెడికల్ కళాశాలలో పర్యటన నిమిత్తం ఏర్పాట్లను మంత్రి విడదల రజనీ పరిశీలించి అధికారులు తగు సూచనలు చేశారు. గుంటూరు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్ పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈనెల 11న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడిన పల్నాడు, గుంటూరు జిల్లాల్లో పర్యటించను న్నారని తెలిపారు. పల్నాడుజిల్లాలో స్పైసెస్ పార్క్ ప్రాసెస్

## అధికారులకు మంత్రి రజనీ సూచనలు

యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరలో జరిగే మైనారిటీ డే వేడుకల్లో పాల్గొననున్నారని మంత్రి రజనీ తెలిపారు. అనంతరం మెడికల్ కళాశాలలో పైలాన్‌ను సిఎం ఆవిష్కరిస్తారని తెలిపారు. రాష్ట్రంలో సిఎం జగన్ వైద్యఆరోగ్య రంగానికి సంబంధించి ప్రజలకు మెరుగైన , ఉచితంగా వైద్యసౌకర్యాలను ఏరాష్ట్రంలోనూ కల్పించని విధంగా ఇక్కడ అందిస్తున్న గొప్ప నేత అని అన్నారు. ఈ సందర్భంగా నర్సు వృత్తికి న్యాయం చేస్తూ ఇటీవల రాష్ట్రపతి



అవార్డును అందుకున్న నర్సు మిరియాల ఝాన్సీరాణిని ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, ఎపిఎంఎస్‌ఐడిసి వైస్‌చైర్మన్, ఎండి మురళీధర్‌రెడ్డి, వైద్యవిధాన పరిషత్ కమిషనర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, 'తూర్పు', 'పశ్చిమ' ఎమ్మెల్యేలు మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు,డిప్యూటీ మేయర్ సజీలా, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖ రరావు, గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభా వతి, డిస హెచ్‌ఎస్ డాక్టర్ హను మంతరావు, తదితర అధికారులు పాల్గొన్నారు

## సిఎం స్పెషల్ సెక్రటరీ డాక్టర్ హరికృష్ణ రాక

**గుంటూరు, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా శ్రీ వెంక టేశ్వర విజ్ఞాన మందిరం, గుంటూరు మెడికల్ కళాశాల వద్ద చేపడుతున్న



ఏర్పాట్లను బుధవారం సిఎం స్పెషల్ సెక్రటరీ డాక్టర్ ఎం.హరికృష్ణ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, అడిషనల్ ఎస్పీ సుప్రజ, జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలిసి పరిశీలించారు. విజ్ఞాన మందిరంలో ఎల్ఇడి స్క్రీన్స్ ఏర్పాటు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, లైటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకరరెడ్డి, జిల్లా మైనారిటీవెల్ఫేర్ ఆఫీసర్ మహమ్మద్ ఘనీ,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సమీక్ష

**గుంటూరు, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతినిపురస్కరించుకుని ఈనెల 11న గుంటూరు పట్టణంలో జాతీయ విద్య దినోత్సవ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికా రులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో



ఈమేరకు సిఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సిఎం వైఎస్‌జగన్ పల్నాడు జిల్లాలో జరిగేకార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం గుం టూరు జిల్లాకు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారన్నారు. తొలుత శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే జాతీ య విద్య దినోత్సవ వేడుల్లో పాల్గొంటారని, అనంతరం గుంటూరు మెడికల్ కళాశాలలో పైలాన్‌ను ఆవిష్కరించను న్నారని తెలిపారు.. కార్యక్రమంలో జెసి జి.రాజకుమారి, జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్ర శేఖరరావు, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకరరెడ్డి, జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డిఆర్డీఎ, డ్వామా పీడీలు హరిహరనాథ్, యుగంధర్ కూమార్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ షేక్ ఖరీం,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి మహమ్మద్ ఘని, అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్

విజయవాడ క్రైం,నవంబరు 9,ప్రభాతవార్తఫ ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు నగరం లోని ముఖ్య ప్రదేశాల్లో మోటారు వాహన చట్టం ఉల్లంఘించిన వారిపై స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. వివిధ ప్రదేశాల్లో




మోటారు వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిపై 8 కేసులు,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న మైనర్ యువకులపై కేసులు నమోదు చేసారు. అనంతరం వారికి బుధవారం ట్రాఫిక్ విభాగం లోని మూడవ ట్రాఫిక్ ఇనస్పెక్టర్ అబ్దుల్ సలాం,బందరు రోడ్డు,వ్యాస్ కాంప్లెక్స్ లోని ట్రాఫిక్ కార్యాలయంలో మోటారు వాహన చట్ట ఉల్లంఘనలకు,రోడ్డు ప్రమాదాల వలన జరిగే నష్టాల గురించి వివరించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రత్యేకంగా మైనర్ల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చప్పారు. ఇంకెప్పుడూ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించమని వారిచే ప్రతిజ్ఞ చేయించారు.

# బిసి, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలి

విజయవాడ, నవంబరు 9, ప్రభాతవార్త : బిసి ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలి, ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు పున:సమీక్షించాలని బిసి జాతీయ సంక్షేమ సంఘం స్టేట్ కన్వీనర్ బోను దుర్గా నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లపై తీర్పు విచారకరమని, 15 నుండి 80శాతం పదవులు పొందుతున్న ఓసి'లకు రిజర్వేషన్లు అవసరమా



అని దుయ్యబట్టారు. దేశ సంపదలో 90శాతం అగ్రకులాలదే, విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెట్టడం రాజ్యాంగ విరుద్దమని, 11 మంది జడ్జీలు రాజ్యాంగ ధర్మాసనం 50శాతం రిజర్వేషన్లు మాత్రమే హక్కు కావున వెంకటనే సమీక్షించి తీర్పు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిలకు న్యాయం జరగకుంటే మా జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో బిసిలంతా ఏకమై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దర్నా నిర్వహించి మా రిజర్వేషనుల సాధించుకు తీరతామన్నారు. 1986లో మురలీధర్ కమీషన్ సిఫార్సు మేరకు టిడిపి ప్రభుత్వం ఎన్‌డిఎ హయాంలోనే బిసిలకు 44% రిజర్వేషన్ కల్పించగా హైకోర్టు 50% సీలింగ్ దాటుతుందనే వంకతో నిలిపివేసింది. 50శాతం సీలింగ్ సమస్య నేటివరకు లేదు కనుక బిసిలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రంలో బిసిలు ఏకతాటిపై నిలిచి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు సాయికిరణ్, బిసి మహిళ నాయకురాలు వెండి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి సిఎం జగన్ విప్లవాత్మక కార్యక్రమాలు

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు

**గుంటూరు, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** అణచివేతకు గురవుతున్నఆదివాసీలు, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందించేలా పరిపాలన వ్యవస్థ కృషి చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులోప్రభుత్వ శాఖల్లో గిరిజన ఉద్యోగుల రూల్ ఆఫ్ రిజర్వేషన్, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, గిరిజనుల అభివృద్ధిపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు, జిల్లా కలెక్టర్






ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, రాష్ట్ర ఎస్టీ కమిషనర్ సభ్యులు వడిత్యా సోమశంకర్ నాయకర్, చిచ్చుడి మురళీతో కలిసి జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవిబాబు మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధికి లక్షల కోట్లలతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ప్రత్యేకచట్టాలు చేసినా పరిపాలన వ్యవస్థలో ఉన్న సమన్వయ లోపం, నిర్లక్ష్యం కారణంగా ఆశించిన స్థాయిలో ఫలితాలు కన్పించటం లేదన్నారు. గిరిజన ప్రజానీకానికి విద్య,వైద్య సౌకర్యాలతోపాటు ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశం కల్పించి వారిని ప్రథమ శ్రేణి పౌరులుగా తీర్చిదిద్దేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక, వినూత్న కార్యక్రమాల అమలు చేస్తున్నారని తెలిపారు. గుంటూరు నగర పరిధిలో బావోజీ నగర్‌లో ఎస్టీ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలో ఇళ్లు నిర్మించుకున్న వారికి స్థలాలు రిజిస్ట్రేషన్ సమస్యను రెండు నెలల్లో పరిష్కరించి యాక్షన్ టేకన్ రిపోర్టును కమిషన్‌కు అందించాలన్నారు. జిల్లా కలక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ,జిల్లాలో గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాల అభివృద్ధికి, గిరిజనులకు సంక్షేమ పథకాల అమలుకు ప్రణాళిక ప్రకారంచర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇటీవలే నంబూరులోని ఎస్టీ కాలనీని సందర్శించటం జరిగిందని, అక్కడ అర్హత ఉన్న వారికి ఇంటి స్థలాలు సంక్షేమ పథకాలు అమలు చేయటం జరుగుతోందన్నారు. కమిషన్ తెలియజేసిన ఇతర అంశాలను వెంటనే పరిష్కారదిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.అనంతరం డాక్టర్ కుంభా రవిబాబు శాఖల వారీగా గిరిజన ఉద్యోగుల రూల్ ఆఫ్ రిజర్వేషన్,బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, గిరిజనుల అభివృద్ధికార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిసూచనలు అందించారు. కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా పోమశంకర్ నాయక్, డిఆర్వోచంద్రశేఖరరావు, అడిషినల్ ఎస్సీ శ్రీనివాసరావు,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటేశ్వరరావు, జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి,డిపిఒ కేశవరెడ్డి, డిఇఒ శైలజ, డిఎంహెచ్‌ఓ డాక్టర్ సుమయా ఖాన్, జిఎంసి అదనపు కమిషనర్ పెద్ది రోజా, జిల్లా అధికారులు ఉన్నారు.

# వైకాపా పాలనలో రాష్ట్రంలో విధ్వంసం ఎక్కడా చూసిన జేసిబి పాలన

## ఇప్పటం పర్యటనలో నారా లోకేష్ ఆగ్రహం



వివరాలు మెయిన్‌లో

# అతావుల్లా ఉరుసు సందర్భంగా అన్నదానం

విజయవాడ, నవంబరు 9, ప్రభాతవార్త : అతావుల్లా బాబా వారి ఉరుసు మహోత్సవం సందర్భంగా బుధవారం నగరంలో యజ్‌దాన్, ఫైజన్, సల్మాన్'లు విరివిగా పేదలకు అన్నార్తులకు కులమ తాలక తీతంగా అన్నదానం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక, ధార్మిక, సమాజ సేవలో అన్న ప్రసాదం స్వీకరించిన వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వీరు అల్లాని ప్రార్థించారు.



ఉరుసు సందర్భంగా అన్నదానం చేస్తున్న యజ్‌దాన్, ఫైజాన్, సల్మాన్ తదితరులు

# ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## --ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,నవంబరు 9 ప్రభాతవార్త:** ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని



దావులూరుపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 95 శాతం మూడేళ్ళలోనే ముఖ్యమంత్రి అమలు చేసారన్నారు.గడప గడప కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు.ఈ కార్య క్రమంలో ప్రజలు చెప్పిన సమస్యలను 6 నెలల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహాశీల్దార్ నాంచారయ్య,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,ఎంపీటీసీ అవుతు బసవపున్నారెడ్డి,మర్రెడ్డి మాధవి,మాజీ సర్పంచ్ బొమ్ము శ్రీనివాసరెడ్డి,కొల్లి రాఘవారెడ్డి,ఈమని హరికోటిరెడ్డి,ఏమినేని శేషగిరి,తోటా సుబ్బారావు,గుర్రాల రమేష్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల కార్పోరేషన్ పునరుద్ధరణకు రూ.200 కోట్లు కేటాయించాలి

## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అద్యక్షుడు కంచర్ల వెంకటేశ్వరరావు

**కొల్లిపర,నవంబరు 9 ప్రభాతవార్త:** కల్లుగీత కార్మికుల కార్పొరేషన్ పునరుద్దరణకు రూ.200 కోట్లు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అద్యక్షుడు కంచర్ల వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో కల్లుగీత కార్మికులు తమ కోర్కెల సాధన కొరకు ర్యాలీ నిర్వహించి. .తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా



వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చెట్లపై నుండి పడి వికలాంగులైన వారికి రూ.5 లక్షలు,పాక్షికంగా దెబ్బతిన్నవారికి రూ.2 లక్షలు కేటాయించాలన్నారు.ఇప్పటికే చెట్లపై నుంచి పడి వికలాంగులైన వారికి కలెక్టర్ మంజూరు చేసిన రూ.3 లక్షల 60 వేలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.కల్లుగీత కార్మికులకు రిలీజ్ చేసిన ఎక్సైజ్ పాలసీ ఏ మాత్రం ఉపయోగకరంగా లేదన్నారు.అనంతరం తహాశీల్దార్‌కు కల్లుగీత కార్మికులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసారు.కార్యక్రమంలో కల్లుగీత సంఘం జిల్లా కార్యదర్శి పరిశా శ్రీనివాసరావు,కార్మిక సంఘ నాయకులు మోర్ల వేణుగౌడ్,మోర్ల నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ..వార్డు సచివాలయ వ్యవస్థపై సెంట్రల్ టీం సమీక్ష

**కొల్లిపర,నవంబరు 9 ప్రభాతవార్త:** గ్రామ..వార్డు సచివాలయ వ్యవస్థపై సెంట్రల్ టీం అధికారి రష్మిసిన్హా తన బృందంతో కలసి బుధవారం స్థానిక మండల పసరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు .దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఏపి ప్రభుత్వం గ్రామ..వార్డు సచివాలయ వ్యవస్థ తీసుకు వచ్చిందని వాటి యొక్క పనితీరు ఎలా ఉందని అధికారులను అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.సచివాలయంలో పనిచేస్తున్న వలంటీరు ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ రకాల సేవల గురించి సంబందిత అధికారులను ప్రశ్నించి వివరాలు సేకరించారు.వలంటీర్లు వారికి కేటాయించిన కుటుంబాలతో ఏ



విధంగా వారికి సహాయ పడుతున్నారని వారి విధి విధాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో తహాశీల్దార్ నాంచారయ్య,ఎంపీడీఓ శ్రీనివాసులు,పంచాయతీరాజ్ ఏఈ రవిశంకర్,ఏడిఏ వెంకట్రావు,ఎస్ఐ రవీంద్రరెడ్డి,ఈఓపిఆర్డి సమతావాణి,ఏపిఎం ప్రియదర్శిని,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

# నేడు నాగేంద్రస్వామి దేవాలయంలో కానుకలు లెక్కింపు

**పొన్నూరు, నవంబర్ 8,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి దేవస్థానం(పుట్ట) స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించనున్నట్లు మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల ఇన్‌స్పెక్టర్ వి.శ్యామల పర్యవేక్షిస్తారని చెప్పారు. భక్తులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొనాలని శ్రీనివాసరావు కోరారు.

# సంక్షేమ రథ సారధి సిఎం జగన్

**రేపల్లె, నవంబరు 9, ప్రభాతవార్తః**
సంక్షేమ రథసారధి సిఎం జగన్ అని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. బుధవారం మండలంలోని అరవపల్లి పంచాయితీలోని నెల్లూరివారిపాలెంలో నిర్వహించిన గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయాలేదా అని అడిగి తెలుసుకున్నారు.

# నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలలో మౌంట్‌ఫోర్ట్ విద్యార్థుల ప్రతిభ

**రేపల్లె, నవంబరు 9, ప్రభాతవార్తః**
స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించిన రేపల్లె నియోజకవర్గస్థాయి ఆటల పోటీలలో తమ విద్యార్థులు అత్యధిక స్థానాలు గెలుచుకున్నారని మౌంట్‌ఫోర్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్‌కుమార్ తెలిపారు. అండర్ 14 విభాగంలో 7గురు, అండర్ 17 విభాగంలో 8 మంది, అథ్లెటిక్స్ అండర్ 14లో 6గురు, అండర్ 17లో 6గురు ప్రతిభ కనబర్చారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు అబినందించారు.

# తల్లిబిడ్డల ఆరోగ్యం సమాజ వికాసానికి తొలిమెట్టు

**రేపల్లె, నవంబరు 9, ప్రభాతవార్తః**
ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకునేందుకు కుటుంబంలో తల్లి బిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్‌డిఓ జగన్నాధం పార్థసారధి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అనుమైబేబి హాస్పటల్ నిర్వహించిన తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణ శిభిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పిహెచ్‌సిల వద్ద శిభిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, డాక్టర్ బాషా, డాక్టర్ మణి, మార్కెటింగ్ మేనేజర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఓటర్ల జాబితాను సరిచూసుకోండి

## - డిప్యూటీ తహాశీల్దార్ సివిఎల్ ఫణికుమార్

**పొన్నూరు, నవంబర్ 8,ప్రభాతవార్త:**
ఓటర్ల ముసాయిదా-2023జాబితాను బుధవారం విడుదల చేసినట్లు డిప్యూటీ తహాశీల్దార్(ఎన్నికలు) సివిఎల్ ఫణికుమార్ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల సందర్శనార్థం ఉంచినట్లు చెప్పారు. ముసాయిదా జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వచ్చే నెల 8వ తేదీ లోపు తెలియజేవచ్చన్నారు. విడుదల చేసిన ఓటర్ల జాబితాలో పొన్నూరు నియోజకవర్గంలో మొత్తం 2,29,974మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. వీరిలో 1,11,174పురుషులు, 1,18,780మహిళలు, ఇతరులు-20మంది ఉన్నట్లు చెప్పారు. చేబ్రోలు మండలంలో పురుషులు-29,494, మహిళలు-30,92, ఇతరులు-6, మొత్తం 60,425మంది ఉన్నట్లు చెప్పారు. పెదకాకాని



మండలంలో పురుషులు-30,707, మహిళలు-33,157, ఇతరులు-5, మొత్తం 63,869మంది అని చెప్పారు. పొన్నూరు పట్టణంలో పురుషులు-25,087, మహిళలు-27,374, ఇతరులు-7, మొత్తం 52,468మంది ఉన్నారన్నారు. పొన్నూరు రూరల్ మండలంలో పురుషులు-25,886, మహిళలు-27,324, ఇతరులు-2, మొత్తం 53,212మంది నమోదైనట్లు చెప్పారు. ముసాయిదా ఓటర్ల జాబితాను అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేసినట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలు తప్పులు, డబుల్ ఎంట్రీలు ఇంకేమైనా సవరణలు, అభ్యంతరాలుంటే తెలియపరచుకోవచ్చన్నారు.

# వరిలో ఆకుముడత పురుగు తీవ్రత

**పొన్నూరు, నవంబర్ 8,ప్రభాతవార్త:** వరి పైరులో ఆకుముడత పురుగు తీవ్రత ఎక్కువగా ఉందని జిల్లా వనరుల కేంద్రం ఉప ప్రాజెక్టు డైరెక్టర్, సహాయ వ్యవసాయ సంచాలకులు పి.రామాంజనేయులు చెప్పారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో వరిపైరును గుంటూరు లాం శాస్త్రవేత్తలు, డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు, బాపట్ల వరి పరిశోధనాస్థానం శాస్త్రవేత్తలు పరిశాలించారు. ఈసందర్భంతగా వారు వరిపైరులో ఆకుముడత తెగులు ఉన్నట్లు గుర్తించారు. పురుగు తీవ్రత తగ్గించేందుకు రైతులు వాడిన మందులను అడిగి తెలుసుకొన్నారు. వరిపైరుకి దుక్కిలో అంకురం ఏర్పడే దశలో



పొటాష్‌ను తప్పనిసరిగా వాడినట్లయితే ఆకుముడత పురుగు ఉధృతిని బాగా తగ్గించవచ్చన్నారు. వరిలో వచ్చే సుడిదోమను గుర్తించి ఆర్థిక నష్టస్థాయి పరిమితి దాటిన వెంటనే సంబంధిత పురుగుమందులైన ఫైరోమెట్రిజన్ 50శాతం, 120గ్రాములు ఎకరానికి లేదా పెక్సలాన్ 0.94మి.లీ. ఎకరానికి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఆకుముడత నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం 250గ్రాములు ఎకరానికి వాడాలని డాక్టర్ యన్. సాంబశివరావు సూచించారు. ఈ కార్యక్రమంలో లాం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.కిశోర్‌బాబు,డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీలతవాణి, సీనియర్ సైంటిస్ట్ జిబిపి ప్రవీణ్, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులరాలు సిహెచ్ సరిత, రైతులు పాల్గొన్నారు.

# 80మందికి వైద్య పరీక్షలు

**పొన్నూరు, నవంబర్ 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వవిద్యార్థి సంఘం(1981-82) బ్యాచ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షుగర్, గ్యాస్ట్రిక్ సమస్యలున్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులును పంపిణీ



చేశారు. సుమారు 80మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శ్రీబాలాజి హాస్పటల్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో వైద్యులు, సిబ్బందితోపాటు పూర్వవిద్యార్థులు జక్కా శ్రీనివాసరావు, యేమినేని బ్రహ్మం, షేక్ కరీముల్లా, అజ్మతుల్లా, ప్రశాంత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయానికి లోక్ అదాలత్‌లు

## - ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి

**పొన్నూరు, నవంబర్ 8,ప్రభాతవార్త:** సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి సూచించారు. మండల న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ సేవా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్జి సత్యకుమారి మాట్లాడుతూ కక్షిదారులు సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాల



న్నారు. న్యాయవాదులు కూడా అదాలత్ కార్యక్రమాలపై కక్షిదారుల్లో అవగాహన కల్పించాలన్నారు. అదాలత్‌లను ఆశ్రయించడం ద్వారా వ్యయ ప్రయాసలకు లోనుకాకుండా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొనిగల అంకమ్మరావు, న్యాయవాదులు ఎఆర్‌కెఎస్టీ సాయి, పొందుగల జయరాజు, గండు శ్రీనివాసరావు నక్కా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.58లక్షలు తోటమ్మతల్లి ఆదాయం

**పొన్నూరు, నవంబర్ 8,ప్రభాతవార్త:** పట్టణంలోని తోటమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు. రూ.1,58,003ఆదాయం వచ్చినట్లు దేవాలయం మేనేజర్ డాక్టర్ ఆర్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. కార్యక్రమాన్ని బాపట్ల ఇన్‌స్పెక్టర్ వి.శ్యామల పర్యవేక్షించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ గోపిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేకా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్చకస్వామి వడ్లమూడి అమర్నాధ్‌శర్మ భక్తులు పాల్గొన్నారు.



# చిత్రకళా ప్రదర్శనకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు9, ప్రభాతవార్త:**
ఏఎన్‌యులో విద్యార్థులు గీసిన చిత్రాలకు త్వరలో ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేస్తామని ఏఎన్‌యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల చిత్ర కళా ప్రదర్శనను ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ అండ్ మెకానికల్ విభాగంలో



ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వీసి మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను అందరికి తెలియజెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రదర్శనను ప్రారంభించామన్నారు. ఎన్ఐడి డైరెక్టర్ శేఖర్ ముఖర్జీ మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన చిత్రాలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ మాట్లాడుతూ విద్యార్థులు కొన్ని చిత్రాలకు జీవం పోశారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి ప్రదర్శనలను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామన్నారు. ప్రతీ ఒక్కరు ఈప్రదర్శనను ఉచితంగా తిలకించవచ్చునని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనను తిలకించిన వారిలో సైన్స్, ఆర్ట్స్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య స్వరూపరాణి, ఆచార య సిద్దయ్య, ఫైన్‌ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

**గుంటూరు క్రైం, నవంబరు 9, ప్రభాతవార్తః**
గుర్తుతెలియని వ్యక్తి మృతిపై బుధవారం నగరంపాలెం పోలీసులు విచారణ చేపట్టారు. ఈనెల 6వ తేదీన ఏటి అగ్రహారంకు ప్రాంతంలో ఒక వ్యక్తి కిందపడి పోయాడు. విషయం గుర్తించిన స్థానికులు అతన్ని గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో చేర్పించారు. అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని ఆచూకీ కోసం పోలీసులు అతని ఫోటో ఆధారంగా పరిసర ప్రాంతాల్లో ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం మృతదేహం ప్రభుత్వ వైద్యశాల శవాగారంలో ఉందని, వివరాలకు నగరంపాలెం పోలీసులను సం ప్రదించాలని సీఐ హైమారావు కోరారు.

# ఇప్పటంలో మరో వైఎస్సార్ విగ్రహం తొలగింపు

**తాడేపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :**
ఇప్పటంగ్రామంలో రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగంగా రెండో వైఎస్సార్ విగ్రహం స్వచ్ఛందంగా బుధవారం తొలగించడం జరిగిందని వైసీపీ తాడేపల్లి మండల యువజన విభాగ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి అన్నారు.రోడ్ల విస్తరణకు సంబంధించి అడ్డంకుల తొలగింపులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహమా? ఎన్టీఆర్ విగ్రహమా అనేది కాదని అవసరమైతే గ్రామంలోని ప్రజలందరం కూర్చొని మాట్లాడుకొని రోడ్డువిస్తరణకు



ఆటంకంగా ఉన్న దేవాలయాలను కూడా స్వచ్ఛంధంగా తొలగించుకుంటామని ప్రత్యామ్నాయంగా మరో స్థలంలో ఏర్పాటు చేసుకుంటామని అన్నారు.అంతేకానీ ఎవరికో భయపడి తొలగించడం లేదని స్పష్టం చేశారు.

# నగరంలో స్వాత్మానందేంద్ర సరస్వతి పర్యటన

**గుంటూరు కల్చరల్, నవంబర్ 9, ప్రభాతవార్త :**
స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాన్న సందరి ్శంచిన విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూప నందేంద్ర స్వామివారి శిష్యులు పీఠం ఉత్తరాధికారి శ్రీ



స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి నగర పర్యటనలో భాగంగా బృందావన్ శ్రీనివాసుని దర్శించుకున్నారు.ఆలయన పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,ఆధ్యాత్మిక గురువవు బొల్లేపల్లి సత్యనారాయణ,లంక విజయబాబు,అచ్యుతరామయ్య,పాలక వర్గ సభ్యుల నిర్వహణలో ఆలయ ప్రధాన పూజారి మాధవస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.స్వాత్మానంద స్వామివారు శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని,ధార్మిక ప్రాంగణంలోని యాగశాలను దర్శించుకొని భక్తులకు,పాలకమండలి వారికి ఆశీసు ్సలు అందించారు.

# ఆర్టీసిలో స్మార్ట్ టికెట్లు, పాస్‌లు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:**
తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలో (టిఎస్ ఆర్టీసీ) బస్ టికెట్లు, పాస్‌ల జారీలో స్మార్ట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. టికెట్ల జారీకి ఐటిమ్స్ యంత్రాలు, బస్ పాస్‌లకు మొబైల్ యాప్‌ను వినియోగించాలని సంస్థ అధికారులు నిర్ణయించారు.

ప్రస్తుతం బస్‌లో టిమ్స్ యంత్రాల ద్వారా ప్రయాణీకులకు టికెట్లు జారీ చేస్తుండగా, వీటికి బదులుగా ఇంటెలిజెంట్ టికెట్ జారీ యంత్రాలను (ఐటిమ్స్) వినియోగించనున్నారు. ఐటిమ్స్ యంత్రాలు, స్మార్ట్ కార్డులు, మొబైల్ యాప్ నిమిత్తం ఆర్టీసీ అధికారులు తాజాగా టెండర్లను కూడా అహ్వానించారు. ఈ స్మార్ట్ కార్డులను తొలి దశలో హైదరాబాద్ జోన్ పరిధిలో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. హైదరాబాద్ జోన్ పరిధిలోని 3,087 బస్ సర్వీసుల్లో 3,500 ఐటిమ్స్ యంత్రాలను సమకూర్చాలని నిర్ణయించారు. మెట్రో రైళ్లలో ఇస్తున్న తరహాలో స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకు రానున్నారు.

# సుడి తిరిగిన సన్నాలు

## మద్దతు కంటే మించిన ధరకు కొనుగోళ్లు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** సన్నాలకు సుడి తిరిగింది. సన్న రకం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు పోటీ పడుతున్నారు. దీంతో సన్నాలకు మంచి డిమాండ్ ఏర్పడి గిట్టుబాటు ధర వస్తోంది. సన్నరకం వరి ధాన్యానికి తాజాగా రికార్డు స్థాయిలో ధర పలికింది. క్వింటాలుకు గరిష్టంగా 2,150 రూపాయల మేర ధర లభించడం విశేషం. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఈ విధంగా సన్న రకం ధాన్యానికి వ్యాపారులు క్వింటాలుకు మద్దతు ధర కంటే 100 రూపాయలు అదనంగా ఇచ్చి మరీ కొనుగోలు చేశారు. ఈ ఏడాది కేంద్రం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు 2,060 రూపాయలు, సాధారణ రకానికి 2,040 రూపాయలుగా ధర నిర్ణయించింది. ప్రస్తుతం మద్దతు ఝధర కంటే దాదాపు 100 రూపాయల ఎక్కువ లభిస్తుండడంతో సన్న రకం వరి పండించిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా వానాకాలంలో సాగు చేసే సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధర లోపులోనే కొనుగోలు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది వానాకాలం మార్కెటింగ్ సీజన్ ఆరంభంలోనే ఈ స్థాయిలో ధరలు లభించడం అరుదని పలువురు రైతులు చెబుతున్నారు.

# రైతు భరోసా కేంద్రం, సచివాలయం ప్రారంభం

**చిలకలూరిపేట,నవంబర్9,ప్రభాతవార్త:** మండలంలోని రాజాపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, గ్రామ సచివాలయభవనాన్ని బుధవారంరాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదలరజినికి గ్రామంలోని మహిళలు, యువకులు, పార్టీనాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో జగనన్న ప్రవేశపెట్టిన



సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఎంత లబ్దిచేకూరిందో ముద్రించిన బుక్‌లెట్ ్ను ఇంటి యజమానులకు మంత్రి అందచేశారు. అన్ని విధాల ఆదుకుంటున్న జగనన్నకు రానున్న కాలంలో అందరూ అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, చిలకలూరిపేట జడ్‌పిటిసి కోడె సుధారాణి, యంపిపి దేవినేని శంకర రావు, గ్రామ పార్టీనాయకులు పాల్గొన్నారు.

# మంచినీటి చెరువు పరిశీలన

**చిలకలూరిపేట,నవంబర్9,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు త్రాగునీటిని అందిస్తున్న మంచినీటి చెరువులను బుధవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణలు పరిశీలించారు. అనంతరం చెరువురోడ్‌లో మంచినీటి పైప్‌లైన్ల లీకులను కూడా వారుపరిశీలించారు. లీకులను వెంటనే



సరిచేయమని ఇంజనీరింగ్ అదికారులను కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ ఎఇలు పాల్గొన్నారు.

# జెవివి ఆధ్వర్యంలో డాక్టర్ మధులతకు సత్కారం

**చిలకలూరిపేట,నవంబర్9,ప్రభాతవార్త:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇటీవల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో బహుమతి సాధించిన స్దానిక వైద్యురాలుడాక్ట్ర్ వై మధులతను బుధవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో జెవివి జిల్లా కమిటి కార్యదర్శి ఎవి శివయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ మానసిక వైద్యురాలుగా మంచిపేరు సంపాదించుకున్న డాక్ట్ర్ మధులత మరి ఎన్నో విజయాలు సాధించాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, రెడ్‌క్రాస్ మాజీ కార్యదర్శి చుక్కా విన్సెంట్‌పాల్. జెవివి డివిజన్ కోశాధికారి ఎ గురులింగం తదితరులు పాల్గొని డాక్టర్ మధులతను సత్కరించారు.

# రాష్ట్ర రహదారులపై గుంతలు పూడ్చలేని ప్రభుత్వం

## ఇప్పటంలో 'విస్తరణ' పేరుతో ఇళ్ల కూల్చివేత

**చిలకలూరిపేటటౌన్,నవంబర్9,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్లన్ని గుంటమయంగా మారి ప్రజలు నడవలేని పరిస్దితులలో పడుతున్న ఇబ్బందులు ప్రతిరోజు టీవిలలో, పత్రికలలో చూస్తున్నామని జనసేన నాయకుడు పెంటేల బాలాజి అన్నారు. వాటిని సరిచేయలేని ప్రభుత్వం ఇప్పటం గ్రామంలో కక్షగట్టి రోడ్డు విస్తరణ పేరుతో జనసేనసభకు తమ పొలాలను ఇచ్చారన్న అక్కసుతో వారికి చెందిన ఇళ్లను ప్రొక్లెయినర్‌తో పడగొట్టటాన్ని తీవ్రంగా ఖండించారు. రహదారి విస్తరణ అంటే ఆ ఊరికి వెళ్లేమొదటినుంచి ప్రారంభించాలి అని అన్నారు. రాష్ట్రాన్ని



దోచుకొని, దాచుకొనే పనిలో ఉన్న ప్రభుత్వం గురించి ప్రజలందరికి తెలుసునని ఆయన అన్నారు. దత్తపుత్రుడు అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను అంటున్న రాష్ట్ర మంత్రులు జైలు పుత్రుడు మీ అన్న ముఖ్యమంత్రిగా ఉండి ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తూ ప్రజలనూ,ప్రతిపక్షాలను హింసించి, తప్పుడు కేసులు పెట్టి రాక్షసానందం పొందుతున్నారని ఆయన అన్నారు. ఇకనైనా అబద్దాలు ప్రచారం చేయటం మానుకోవాలని వైసిపి నాయకులకుఆయన హితవు పలికారు.

# పురోహితుల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన

**చిలకలూరిపేట, నవంబర్ 9, ప్రభాతవార్త:** పట్టణంలోని పండరీపురంలో బుధవారం కార్తీకమాసం సందర్భంగా స్దానిక పురోహితుల ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధనకార్యక్రమాన్ని మల్లిఖార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉసిరి చెట్టువద్ద కోటి దీపోత్సవాన్ని బక్తి శ్రద్దలతో చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పురోహిత కుటుంబాలు, బంధువులు అందరూ పాల్గొన్నారు.



# సాతులూరులో డ్రోన్ సర్వే ప్రారంభం

**నాదెండ్ల,నవంబర్9,ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో బుధవారం డ్రోన్ సర్వే కార్యక్రమాన్ని నాదెండ్ల మండల మాజీ యంపిపి కంజుల వీరారెడ్డిఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు సింగారెడ్డి కోటిరెడ్డి, వైసిపి నాయకుడు కె వెంకటరెడ్డి, గద్దె కోటేశ్వరరావు, ఆంజనేయులు,



రావుల శ్రీనివాసరావు,బి రామకోటేశ్వర రావు, పోపూరి వింధ్యారాణి, కమ్మ సీతయ్య, పాటిబండ్ల రాజేశ్వరి, షేక్ బాజీ, యర్రం శ్రీనివాస్, పంచాయితి కార్యదర్శి టి రాఘవయ్య, యం రమేష్, వీఆర్‌ఒలు మురళీ, అంజలి, బి రత్నాకర్ రైతులు పాల్గొన్నారు.

# దిశయాప్‌తో మహిళలకు రక్షణ

**నకరికల్లు, నవంబర్ 9 ప్రభాతవార్త :** దిశయాప్‌తో మహిళలకు రక్షణ అని దిశ పోలీస్‌స్టేషన్ సి.ఐ.సుభాషిణి అన్నారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, డిఎస్పీ యు.రవిచంద్ర సూచనల మేరకు మంగళవారం నకరికల్లులో దిశయాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థినులకు నిర్వహించారు. మహిళలు, విద్యార్థినులు నైతిక విలువలను పాటించాలన్నారు. నీతి,



నిజాయితీతో నడుచుకోవాలన్నారు. ప్రేమ, ఆకర్షణలకు దూరంగా ఉండాలన్నారు. కుల వివక్షత వంటి వాటిని దగ్గరకు రానివ్వవద్దన్నారు. కష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. డయల్ 100కు ఫోన్ చేసి సమస్యలను తెలపాలని సి.ఐ.సుభాషిణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేళాంగిణిమేరీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# చేజర్లలో మంత్రి, ఎం.పి.పర్యటన

**నకరికల్లు, నవంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని చేజర్ల గ్రామంలో జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.1.5 కోట్లతో మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు – నేడు పథకం ద్వారా ఏ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్నారో



తెలిపారు. ప్రతి ఒక ్కరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇన్‌ఛార్జి భవనం రాఘవరెడ్డి, డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరెడ్డి, ఎంపిపి అనురాధ, వైస్ ఎంపిపి ప్రవీణ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, స్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్ రోహిణి, గ్రామ, మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణంలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**నరసరావుపేట టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త :** పట్టణంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం పర్యటించారు. తొలుత పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ కడియాల రమేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ సూచనల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా డాక్టర్




అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, శేఖర్, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఇటీవల గాయపడిన పార్టీ నాయకులు అత్తులూరి సుబ్బారావును డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మదర్‌థెరిస్సా వైద్యశాలలో చిన్నారికి విజయవంతంగా శస్త్ర చికిత్స

**నరసరావుపేట, నవంబర్ 9 ప్రభాతవార్త :** మదర్‌థెరిస్సా మల్టీస్పెషాలిటీ హాస్పటల్‌లో ఈపూరు మండలం ఇనిమెళ్ళ గ్రామానికి చెందిన శ్రీనివాసరావు కుమారుడు భార్గవరావుకు శస్త్ర చికిత్సను నిర్వహించారు. ప్రమాదవశాత్తు జారిపడటంతో చిన్నారి తలకు తీవ్రమైన గాయమైంది. దీంతో నరసరావుపేట మదర్‌థెరిస్సా వైద్యశాలకు చిన్నారిని తీసుకువచ్చారు. తలలో బలమైన గాయం కావడంతో శస్త్ర చికిత్స నిర్వహించారు. అదే విధంగా మెదడు, వెన్నుపూసలకు శస్త్ర చికిత్సలను ఛైర్మన్ డాక్టర్ నాగోతు



ప్రకాష్ పర్యవేక్షణలో నిర్వహించారు. తలలో గడ్డ కట్టిన భాగాన్ని తొలగించారు. కోలుకున్న చిన్నారి జన్మదిన వేడుకలను వైద్యశాలలోనే నిర్వహించారు.

# రెండవ వార్డులో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

**నరసరావుపేట, నవంబర్ 9 ప్రభాతవార్త :** పట్టణంలోని 2వ వార్డులో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం 2వ వార్డు పరిధిలోని ఐలాబజార్ ప్రాంతంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో 250 మందికి కాపు నేస్తం అందించడం జరిగిందన్నారు. వంద మందికి పైగా ఇళ్ళ పట్టాలను ఇచ్చామన్నారు. 80 మందికి రెండవ విడతలో ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రూ.70 లక్షలతో కాలువలు, రోడ్లు



నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. నరసరావుపేట పట్టణంలో జనవరి నాటికి టిడ్కో ఇళ్ళను అందిస్తామని తెలిపారు. అదే విధంగా అక్కడే మరో 500 మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా కేసానుపల్లి వద్ద ఆటోనగర్ నిర్మించేందుకు 44 ఎకరాలు సేకరించామన్నారు. ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రూ.కోటి 77 లక్షలతో పాఠశాల అభివృద్ధి

**నరసరావుపేట, నవంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను రూ.కోటి 77 లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. బుధవారం పాఠశాలలో రూ.84 లక్షలతో నిర్మాణం కానున్న ఏడు అదనపు తరగతి గదులకు ఆయన శంఖుస్థాపన చేశారు. 400 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్నట్లు తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పాఠశాల విద్యకు పెద్ద



ఎత్తున నిధులను కేటాయించారని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సకల సౌకర్యాలను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ – శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**కారంపూడి, నవంబరు 9 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్, పీఎంజేఏవై ఇళ్ల నిర్మాణం, జగనన్న స్వచ్ఛ సంకల్పం, వ్యవసాయం, ప్రజారోగ్యం తదితర వాటిపై చరి ్చంచనున్నట్లు చెప్పారు. మండల స్థాయి అధికారులు, పరిషత్ పరిషత్ ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

# అర్హులందరికీ పథకాలు ఇస్తున్నాం

## ఓర్వలేక టీడీపీ విష ప్రచారం చేస్తుంది- ఎమ్మెల్యే బొల్లా

**నూజెండ్ల,నవంబర్9,ప్రభాతవార్త:** మండలంలోని ముప ్పరాజువారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని ముప్పరాజువారిపాలెం గ్రామం నందు గడప–గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలవర్షం కురిపించి ఘన



స్వాగతం పలికారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఎమ్మెల్యే బొల్లా అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నేటి వరకు గ్రామాల అభివృద్ధికి సీఎం వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి వందల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. అర్హుత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత తమ వైకాపాదే అన్నారు. తెలుగుదేశం హయాంలో ముఖాలు చూసి పథకాలు ఇచ్చే వారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. వినుకొండ అభివృద్ధికి అడ్డుపడుతున్న జీ.వీకి వైకాపాను విమర్శించే హకు ్క లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు నిడమానూరు శ్రీను, మాధవి, కంచర్ల బాబు, పరిమి శేషు, శ్రావణి నాగరాజు, దాసి శ్రీను, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముప్పరాజు వెంకటేశ్వర్లు, ముల్లమూరి రామయ్య, దగ్గుపాటి రామాంజి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనాం భూముల రైతులకు మహర్దశ

## ఎమ్మెల్యే బొల్లా చొరవతో భూముల సర్వే

**నూజెండ్ల,నవంబర్9,ప్రభాతవార్త:** మండలంలోని వి. అప్పాపురం అగ్రహారం భూముల రి సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అగ్రహారం, ఈనాం భూములు సాగు చేసుకుంటున ్న రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా శాసనసభలో మాట్లాడి సర్వేకి అధికారులు చేత అనుమతి



తీసుకున్నామన్నారు. త్వరలోనే సర్వే పూర్తి చేసి రైతులకు హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పార్టీలకు అతీతంగా రైతులు సర్వేకు సహకరించాలని కోరారు. దీని ద్వారా గ్రామంలో సుమారుగా 2067 ఎకరాల ఈనాం భూమికి హక్కు కల్పించనున్నామన్నారు. అదే విధంగా పలు గ్రామాల్లోని ఈనాం, అగ్రహారం భూములు సాగు చేసుకునే రైతులకు భూమిపై శాశ్విత హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సర్వేలో భాగంగా భూమికి హద్దులు నిర్ణయించి ప్రతి రైతుకి సర్వే నంబరు కేటాయించి ఎఫ్ఎల్ఆర్ తయారు చేసి తదనంతరం ఆర్‌వోఆర్ తయారు చేయడం జరుగుతుందన్నారు. వీటినిపై అభ్యంతరాలు పరిశీలించిన తరువాత ఆర్ఎస్ఆర్ నమోదు చేసి ప్రభుత్వ అనుమతితో రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, తహశీల్దార్ మధుబాబు, ఎంపిడివో జిలానీభాషా, అధికారులు, సర్పంచ్‌లు కంచర్ల బాబు, పరిమి శేషు, రాజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థి మోహన్‌కు అభినందనలు

**బొల్లావల్లి, నవంబర్9, ప్రభాతవార్త:** నీట్ 2022లో 427 ర్యాంకు సాధించిన పేరూరుపాడు గ్రామానికి చెందిన విద్యార్థి ముప్పాళ్ళ మోహన్‌ను పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అభినందించారు. వినుకొండ పట్టణంలోని పార్టీ



కార్యాలయంలో విద్యార్థి మోహన్‌ను అభినందించి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ తరుపున రూ. 10వేలు స్కాలర్‌షిప్‌ను జీ.వీ అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, జరపాల గోవిందనాయక్, పెస్లా వెంకట నారాయణ, దాసరి కోటేశ్వరరావు, హనుమాన్‌నాయక్, అర్ధలపూడి శ్రీనివాసరావు, కాట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జూట్ బ్యాగ్‌ల తయారీపై మహిళలకు శిక్షణ

**శావల్యాపురం,నవంబర్9,ప్రభాతవార్త:** నాబార్డ్ సహకారంతో నేచురల్ హెల్త్‌కేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కారా ్యలయంలో 30మంది మహిళలకు ఉచిత జూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమం ఎంపిడివో సీతారామయ్య బుధవారం ప్రారంభించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని మహిళలు




ఆర్థికంగా బలపడాలని ఎంపిడివో అన్నారు. కార్యక్రమంలో హెల్త్ కేర్ సొసైటీ లీడర్ భగవాన్‌దాస్, ఏపీఎం వాసుబాబు, ఏపీవో రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో మేనేజర్ వైఖరిపై నిరసన

**వినుకొండ,నవంబర్9,ప్రభాతవార్త:** వినుకొండ ఆర్టిసి డిపో మేనేజర్ అవలంభిస్తున్న యూనియన్ పక్షపాత వైఖరి, నిరంకుశధోరణి,అక్రమ పనిష్మెంట్లకు వ్యతిరేకంగా ఏపీపిటిడి ఎంప్లాయిస్ యూనియర్ ఆధ్వర్యంలో గేట్‌మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి టిఎస్ రావు అధ్యక్షత




వహించగా డిపో అధ్యక్షులు డిజి విన్సెంట్ మాట్లాడుతూ డిఎం నిరంకుశ వైఖరి మార్చుకోవాలని లేకుంటే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.కె ఖాజా, కె. హరిబాబు, గుమ్మడి వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఎన్ రెడ్డి, సివిజి రెడ్డి, గణపవరం శ్రీను, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి విద్యాసంస్థల అధినేత అట్లూరి శాంతి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**నరసరావుపేట, నవంబర్ 9 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి విద్యాసంస్థల అధినేత అట్లూరి శాంతి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ



ఆసుపత్రిలోని రోగులకు పండ్లు అందించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యావసర సరుకులను అందించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కళాశాలలో ఫార్మసీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విభాగాలలో ప్రతిభ చూపినవారికి అట్లూరి శాంతి నగదు బహుమతులను అందజేశారు.



# 'హిట్ 2' నుంచి ఉరికే ఉరికే.. సాంగ్ ప్రోమో

టాలెంటెడ్ హీరో అడివి శేష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హిట్ 2'.. ఈచిత్రంలో ఆయన కూల్ పోలీస్ ఆఫీసర్‌గా కన్పించబోతున్నారు. శైలేష్ కొలను ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన డైరెక్షన్‌లో ఇంతకు ముందు రూపొంది ఘన విజయాన్ని సాధించిన హిట్ ది ఫస్ట్ కేస్ చిత్రానికి ఇది ఫ్రాంచైజీగా రూపొందింది. అడివి శేష్ ఇందులో కె.డి అనే పాత్రలో కన్పిస్తుంటే ఆయనకు జోడీగా ఆర్య అనే పాత్రలో మీనాక్షి చౌదరి నటించింది. ఈసినిమా డిసెంబర్ 2న వరల్డ్‌వైడ్‌గా భారీ రేంజ్‌లో విడుదల అవుతుంది.. గతవారం విడుదలైన హిట్ 2 టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు ఉరికే ఉరికే.. అనే రొమాంటిక్ సాంగ్‌తో ఆడియెన్స్‌ను అలరించబోతున్నారు. ఈ సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు. తొలిసారి మేకర్స్ ఉరికే ఉరికే .. వీడియో సాంగ్‌ను విడుదల చేస్తున్నారు.. అడివి శేష్ , మీనాక్షి చౌదరి మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. కచ్చితంగా ఫుల్ సాంగ్ ట్రీట్‌లా ఉండబోతోందని తెలుస్తోంది. బ్యూటిఫుల్ విజువల్స్, దానికి తగ్గట్టు మ్యూజిక్ ఎఫెక్ట్‌ను క్రియేట్ చేస్తున్నారు.. ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించిన ఈపాటకు కృష్ణకాంత్ సాహిత్యాన్ని అ ందించారు. ఇపుడు సిద్ శ్రీరామ్ శ్రావ్యమైన గొంతు వినటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నాచురల్‌స్టార్ నాని సమర్పణలో వాల్ పోస్టరన సినిమా బ్యానర్పఐ ప్రశాంతి త్రిపురనేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..

# ఆది సాయికుమార్ 'టాప్‌గేర్'

లవ్లీ హీరోగా ఆది సాయికుమార్ టాప్‌గేర్ అంటూ తన కెరీర్‌కు టాప్‌గేర్ వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆది సాయికుమారన ఇపుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు..డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈచిత్రం ఉండనుంది.. ఈచిత్రంతో ఆది సాయికుమార్‌మరోసారి తనసత్తా చాటనున్నారు. ఆదిత్యమూవీస్ , ఎంటర్‌టైన్ మెంట్స్ సమర్పణలో శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అన్ని హంగులతో ఈ టాప్‌గేర్ సినిమా



రాబోతోంది.. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి శశికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నివర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఓ డిఫరెంట్ పాయింట్‌ను టచ్ చేస్తూ రూపొందిస్తున్న ఈ సినిమాలో ఆది సాయికు మార్ టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుం డటం విశేషం.. ఆయన పోషించిన ఈ రోల్ సినిమాలో కీలకం కానుం దని మేకర్స్ తెలిపారు. ఇప్ప టికే విడుదలైన టైటిల్ లుక్, ఫస్ట్‌లుక్ , 3డి మోషన్ పోస్ట ర్, దీపావళి సందర్భంగా విడుదల చేసిన రొమాంటిక్ పోస్టర్‌కు విశేష స్పందన వచ్చిన సంగతి తెలిసిందే..ఆది సాయికుమార్‌కు జంటగా రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోం ది. ఈచిత్రం డిసెంబర్30న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తాజా అప్‌డేట్ ఇచ్చారు. షూ టింగ్ పూర్తయిందని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ కూడ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తు న్నారు. కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మా తగా, గిరిధర్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# సమంత చేయటంతో యాక్షన్ ఎలివేట్

**సమంత టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'యశోద'.. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. ఈ శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతోంది.. ఈసందర్భంగా దర్శక ద్వయం హరి, హరీష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



**మీరు తమిళంలో ఓరు ఇరవు, అంబులి, జంబులింగం సినిమాలు తీశారు.. ఐడియాస్, మేకింగ్ పరంగా కొత్తగా ఉంటాయి. ఎక్స్‌పరిమెంట్స్ కూడ. స్కేల్ పరంగా చూస్తే యశోద పెద్ద సినిమా దీని గురించి?**

స్కిల్ పరంగా చూస్తే చాలా డిఫరెన్స్ ఉంది. ఛాలెంజ్ పరంగా అయితే సేమ్.. మా తొలి సినిమా ఒరు ఇరవు లో హీరో హీరోయిన్లు ఉండరు. చూసే ప్రేక్షకులే హీరో,. అది పాయింట్ ఆఫ్ మూవీ కావటంతో డిఫరెంట్ ఛాలెంజ్ ఫేస్ చేశాం.. హరీష్ ఫాదర్ ఆ సినిమాకు నిర్మాత. యశోద విషయానికొస్తే, భారీ స్కేల్ చేశాం. కంటెంట్ పరంగా ఛాలెంజెస్ ఈసినిమాకు ఉన్నాయి.. కథా పరంగా ఎపుడూ కొత్త పాయింట్ చెప్పాలనేది మా ఉద్దేశ్యం.. కంటెంట్ ఎలా చెబుతున్నామనేది ముఖ్యం. ఇటువంటి కథకు అంత బడ్జెట్ అవసరం కదా.. సమంత ఇతర తారాగణం, సాంకేతిక నిపుణులు వచ్చినపుడు ఆటోమేటిక్‌గా పెరుగుతుంది..

**ఈసినిమాను మూడు నాలుగు కోట్లతో తీయాలనుకుంటే. బడ్జెట్ పెంచానని నిర్మాత చెప్పారుకదా.. రిస్కఅన్పించలేదా?**

తక్కువ నిర్మాణ వ్యయంలో సినిమా తీసేలా ఒక వెర్షన్ రెడీ చేశాం.. మేం స్క్రిప్టు రాసేటపుడు సమంత గారిని దృష్టిలో పెట్టుకుని రాశాం.. ఆవిడతో చేస్తామో? లేదో? తెలియదు.. అందుకని, తక్కువ బడ్జెట్‌లో చేసేలా రాసుకున్నాం.. శివలెంక కృష్ణప్రసాద్‌గారికి చెప్పినపుడు భారీస్థాయిలో ఎందుకు చేయకూడదు? అని అడిగారు. కంటెంట్ బావుంది గ్లోబల్ రీచ్ ఉంటుంది.. ఐదు భాషల్లో పాన్‌ఇండియా సినిమాగా చేద్దాం..అన్నారు. స్టార్ కాస్ట్ ఉన్నపుడు అలా చేయటం సాధ్యంఅవుతుంది.. సమంత గారిని కలిసిన తర్వాత భారీ స్కిల్ చేయాలనుకున్నాం.. మేం ఇద్దరం కలిసి డిస్కస్ చేసుకుని కథ రాశాం.. కంటెంట్ విషయానికొస్తే ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. పాన్ ఇండియా కాదు, పాన్ వరల్డ్‌లో ప్రేక్షకులకు కూడ కొత్తగా ఉంటుంది.. టెక్నికల్ పరంగా కమర్షియల్ సినిమాగా ఉంటుంది. వాస్తవ ఘటనల ఆధారంగా స్క్రిప్టు రాశారని సమంత చెప్పారు..

**ఇపుడు సరోగసీ పై ఎక్కువ చర్చ జరుగుతోంది.. స్క్రిప్టు రాసేటపుడు మీరేం ఆలోచించారు?**

సరోగసీ మెయిన్ స్టోరీ కాదు.. కథలో అదొక భాగమంతే.. అందుకే ఓపెన్‌గా చెప్పేశాం. సరోగసీ కంటే కథలో ఇంకా ఉంది.. వార్తల్లో చూసిన , చదివిన విషయాల ఆధారంగా స్క్రిప్టు రాశాం.. సినిమాచూసినపుడుక మీరు షాక్ అవుతారు.

**'యశోద' ఐడియా ఎవరిది?**

హరీష్ న్యూస్ చూసి దీనిపైమనం ఏమైనా చేద్దామా? అని అడిగారు మేం కలిసి స్క్రిప్టు డెవలప్ చేశాం.. కరోనా లాక్‌డౌన్‌లో చాలా టైమ్ లభించింది.. అపుడు ఇదంతా జరిగింది.

**ఇంటర్నేషనల్ సినిమా ఇన్స్పిరేషన్ ఏమైనా ఉందా?**

లేదు.. నో మూవీ రిఫరెన్స్. ఓన్లీ న్యూస్ రిఫరెన్స్..ప్రపంచంలో మన చుట్టూ ఏం జరుగుతుందో ఎవరికీ ఐడియా లేదు. కథను

**చెప్టంలోమీకు ఛాలెంజింగ్ అన్పించిన విషయాలు ఏంటి?**

న్యూస్ చూసి స్క్రిప్టు డెవలప్ చేసిన తర్వాత సస్పెన్స ఎలిమెంట్స్ యాడ్ చేశాం.. ఆ తర్వాత స్క్రిప్టు మరింత ఇంట్రెస్ట్‌గా మారింది.. నెక్ట్స్ ఏం జరుగుతుంది? అనే టెన్షన్ ప్రేక్షకుల్లో ఉంటుంది.

**తమిళంలో కాకుండా తెలుగులో ఎందుకు చేయాలనుకుంటున్నారు?**

తెలుగు చేయటానికి కారణం మా ఫ్రెండ్.. ఈ సినిమా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సెంథిల్‌గారు. ఫస్ట్‌వెర్షన్ రెడీచేస్తున్న సమయంలో ఆయన ప్రొడ్యూస్ చేయాలనుకున్నారు.. ఫస్ట్‌వెర్షన్ విన్నాక ఓపీనియన్ కోసం కృష్ణప్రసాద్‌గారికి ఫోనులో నేరేషన్ ఇచ్చారు. ఎస్పీబాలు గారి అంత్యక్రియలకు ఆయన చెన్నై వచ్చినపుడు మేం కలిశాం.. మా అందరికీ ఓకే అయితే ప్రొడ్యూస్ చేయాలనకుంటున్నట్టు తెలిపారు. ఈ కథ భారీస్థాయిలో తీసే బాగుంటుందని సెంథిళ్ ఓకే అన్నారు. ఆయన తన స్వార్థం చూసుకోకుండా కథ గురించి ఆలోచించారు. కృష్ణప్రసాద్‌గారు పాన్‌ఇండియా స్థాయిలో భారీగా తీద్దామని చెప్పటంతో అందకు తగ్గట్టు కథ రెడీ చేసి సమంతగారికి చెప్పాం.

**సమంతతో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది? సెట్స్‌లో ఆవిడ ఎలా ఉంటారు?**

ఎంత పెద్ద ఎమోషనల్ సీన్ అయినా సరే రెండు నిమిషాల సమయం అడుగుతారు. సెట్ అంతా సైలెన్స్ అయ్యాక ఈజీగా చేసేస్తారు.. గ్లిజరిన్ కూడ వాడరు. మేం ఏం కోరుకున్నామో.. అది ఈజీగా ఇచ్చేసేవారు. ప్రతి 20 నిమిషాలకు సినిమాలో ఒక మూవ్ ఉంటుంది.. సినిమా నెక్ట్స్‌లెవల్‌కు వెళుతుంది.. సర్‌ప్రైజ్‌లు షాకిస్తాయి.. మేం చేసిన సినిమాల్లో ఎమోషనల్ సీన్ ఇది.. మహిళలు మాతృత్వం గురించి చెప్పాం.. సినిమాలో డిఫరెంట్ షేడ్స్ ఉన్నాయి. ఆవిడ చాలా బాగా చేశారు.. మీకు ఓకేనా ?వన్‌మోర్ కావాలా? అని అడిగేవారు.

**సమంత హెల్త్ కండిషన్ వల్ల షూటింగ్ చేయటం ఇబ్బంది అయ్యిందా?**

పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరిగేటపుడు మాకు ఆ విషయం తెలిసింది. ఆవిడ వల్ల ఎపుడూ షూటింగ్ డిస్టర్బ్‌కాలేదు.. ఒక స్టంట్ సీన్ అద్భుతంగా చేశారు. ఆ రోజు సాయంత్రం ప్యాకప్ చెప్పేటపుడు ఆవిడకు జ్వరం ఉందని తెలిసింది.. ఆవిడకు వర్క్ అంటే అంత డెడికేషన్.. తన వల్ల ఎవరూ ఇబ్బంది పడకూడదని కోరుకుంటారు.. యానిక్ బెన్ రెండు, వెంకట్ మాస్టర్ మూడు స్టంట్ సీన్స్ చేశారు..

**యాక్షన్ సీన్స్ ముందే రాసుకున్నారా? లేదంటే ఫ్యామిలీ మ్యాన్2 చూశాక రాశారా?**

మేం స్క్రిప్టు రాసినపుడు యాక్షన్ సీన్స్ ఉన్నాయి. సమంతగారు ఉండటంతో అవి ఎలివేట్ అయ్యాయి..

**సరోగసీ మీద చాలా సినిమాలు వచ్చాయి.. ఇందులో కొత్తదనం ఏంటి? మెడికల్ మాఫియా కూడ ఉంటుందా?**

మెడికల్ మాఫియా తరహా సినిమా అనుకోవచ్చు.. సరోగసీ మీద చాలా సినిమాలు వచ్చాయి.. ఇపుడు ఆ టాపిక్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. మాకు అది సర్‌ప్రైజింగ్‌గా ఉంది. లాక్‌డౌన్‌లో చాలా మంది పేద మహిళలు డబ్బుల కోసం తమ గర్భాన్నా సరోగసీకి ఇచ్చారు. ట్విన్స్ పుడితే వాళ్లకు ఎక్కువ డబ్బులు వస్తాయి.. దానికి కూడ వాళ్లు ఓకే అనేవారు.

**సరోగసీ ఫెర్టిలిటీ సెంటర్ కోసం భారీ సెట్ వేశారని తెలిసింది. ఎందుకు?**

'ఈవా' అని సరోగసీ ఫెర్టిలిటీ సెంటర్‌కు పేరుపెట్టాం. ఆ పేరు ఎందకు పెట్టామో సినిమా చూస్తే అర్థమవుతుంది.. ఆ సెంటర్ గ్రాండ్‌గా ఉండాలని ఊహించుకున్నాం.. దానికోసం హైదరాబాద్ సిటీలో స్టార్ హోటల్స్ అన్నీ చూశాం.. మాకు షూటింగ్ చేయటానికి కొంచెం ఫ్రీడమ్‌కావాలి.. స్టార్ హోటల్స్ అంటే రిస్ట్రిక్షన్స్ ఉంటాయి. అపుడు నిర్మాతను అడిగితే సెట్ వేద్దామన్నారు. ఆర్ట్‌డైరెక్టర్ అశోక్‌గారితో జురాసిక్ పార్క్‌లా ఉండాలని చెప్పాం.. ఆయన అద్భుతమైన స్కెచ్ ఇచ్చారు. కృష్ణప్రసాద్‌గారు ఖర్చువిషయంలో రాజీ పడలేదు. పాన్‌ఇండియా కాబట్టి అన్ని రాష్ట్రాల ప్రజలు కనెక్ట్ అయ్యేలా ఉండాలనుకున్నాం.

**మెజారిటీ షూటింగ్ ఎక్కడ చేశారు?**

నానక్‌రామ్ గూడాలో సెట్స్‌వేశాం.. సినిమాలో మొత్తం 30,40 సెట్స్ ఉంటాయి.

**నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ గురించి?**

కథకు ఏం కావాలో అది ఇవ్వటమే కాదు. తెలుగు, తమిళం తెలిసినవాళ్లను ఎంపిక చేశారు. మాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. మణిశర్మ , మార్తాండ్ కె.వెంకటేష్, సుకుమార్, ప్రతి ఒక్కరూ వంద, రెండొందల సినిమాలు చేశారు మణిశర్మగారు మాక ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు.క్రియేటివ్ డైరెక్టర్ హేమాంబర్‌శాస్త్రిగారు (బుల్లిగారు)మాకు ఎంతో సపోర్ట్ చేశారు.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

ఎమోషన్‌తో కూడి థ్రిల్లర్ యశోద.. అని చెప్పొచ్చు. సినిమా మొత్తం చూశాక మాకు అదే అన్పించింది. ఈ విషయంలో రాజమౌళిగారు మాకు ఇన్స్పి రేషన్.. ఆయన ప్రతిసన్నివేశంలో ఎమోషన్ ఉండాలని చెబుతారు.

**శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో మరో సినిమా చేస్తున్నారని విన్నాం...**

ఆయనతో సినిమా ఉంది.. మేం కొంచెం టైం అడిగాం.. స్టోరీ ఐడియాస్ ఉన్నాయి.




# దిల్‌రాజు రిలీజ్ చేస్తున్న 'మసూద'

విజయవంతమైన బ్లాక్‌బస్టర్ చిత్రాల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపొందిన మూడోన చిత్రం మసూద.. హారర్, డ్రామా ఎంటర్‌టైనర్గఆ తెరకెక్కిన ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. రాహుల్ యాదవ్ నక్కా నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేస్తున్నారు. ఈ విషయం తెలిపేందుకు



బుధవారం హైదరా బాద్‌లో మీడియాతో మాట్లాడారు. నిర్మా త దిల్‌రాజు, చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడారు. దిల్‌రాజు మాట్లా డుతూ, రాహుల్ యాదవ్ ఇంతకు ముందు తీసిన రెండు సినిమాలకు నేను అభిమానిని అన్నారు. కొత్త నిర్మాత మల్లీరావా తో గౌతమ్‌న పరిచయం చేశాడని అన్నారు. తర్వాత ఏజంట్ సాయిశ్రీనివాస ఆత్రేయతో స్వరూప్‌ను దర్శకుడిగా, నవీన్ పోలిశెట్టిని హీరోగా పరిచయంచేశాడని అన్నారు. ఆ రెండు చిత్రాలకు నేను అభిమానిని అని అన్నారు. రాహుల్ అభి రుచిగల నిర్మాత అన్నారు. ఆయన నిర్మించి మసూద చిత్రాన్ని మా ఎస్‌విసి ద్వారా రిలీజ్ చేయబో తున్నామని అన్నారు. నవంబర్ 18న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో హీరో తిరువీర్, హీరోయిన్ కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, సంగీత దర్శకుడు ప్రశాంత్, సినిమాటోగ్రాఫర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిసీన్ సర్‌ప్రైజ్ చేసేలా ఉంటుంది:

**వైవిధ్యమైన చిత్రాలతో హీరోగా తనకో ప్రత్యేకత సంతరించుకున్నారు హీరో ఉదయ్ శంకర్.. ఆయన నటించిన తాజా చిత్రం నచ్చింది గాళ్ ఫ్రెండూ... జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రాన్ని శ్రీరామ్ ఆర్ట్స్ పతాకంపై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. దర్శకుడు గురుపవన్ రూపొందిచారు. ఈసినిమా ఈనెల 11న విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో హీరో ఉదయ్ శంకర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

దర్శకుడు గురుపవన్ నాకు మంచి మిత్రుడు. ఆయన రూపొందించి తొలిసినిమా ఇదే మా కథ చూసి ఫోన్‌చేశాను.. గురు సినిమాలో నువ్వు చెప్పాలనుకున్నది చూపిం చావు.. నువ్వు సినిమా ను తెరకెక్కించిన తీరు బాగుందన్నాను. థ్రిల్లర్‌తో సాగే ఒక మంచి లవ్‌స్టోరీ చేయాలనే ఆలోచన నాలో ఉండేది.. ఈ విషయాన్ని గురు పవన్‌కు చెబితే తనో కథ తయారు చేసుకున్నారు. నాలుగేళ్ల క్రితమే ఈ కథను నాకు చెప్పారు.. మేం సినిమా చేసే టైమ్‌కు అది మరింత మెరుగైన స్క్రిప్టుగా తయారుచేశారు. ఓటిటిలు వచ్చాక ఆడియెన్స్ అప్‌డేట్ అయ్యారు కదా.. వారికి కూడ నచ్చేలా తీర్చిదిద్దారాయన. సూర్యోదయం, సూర్యాస్తమయం మధ్య 12 గంటల్లోల జరిగే కథ ఇది. ఉదయం 5 గంటలకు మొదలై..సాయంత్రం 6 గంటలకు పూర్తవుతుంది.. దేశ భద్రతలకు సంబంధించిన ఒక సోషల్ ఇష్యూ కూడ ఇందులో చర్చించాం. విశాఖలో అవుట్‌డోర్‌లోనే 95శాతం షూటింగ్ చేశాం.. ఈచిత్రంలో రాజారాం అనే పాత్రలో నటించాను.. అతనో అమ్మాయిని ప్రేమి స్తాడు.. ఆమె వెంట పడతాడు.. వీళ్ల ప్రేమ కథ ఇలా సాగుతుంటే.. వాళ్లిద్దరికీ తెలియని ఓ ప్రమాదం వారిని వెంటాడుతుంది.. అది ప్రేక్షకులకు తెలుస్తుంది.. నాయిక పాత్రలో జెన్నిఫర్ఇమ్మాన్యుయేల్ చాలాబాగా నటించింది. ఈసినిమాలో ఇఫ్ ఐ డై అనే ఒక యాప్ గురించి చర్చించాం... యుద్ధ సమయంలో సైనికులు తాము చనిపోతున్న పరిస్థితు ల్లో దేశ భద్రతకు సంబంధించిన రహస్యాలను లేదా ముఖ్య విషయాలను ఉన్నతాధికారులకు, నాయకులకు పంపించేలా ఒక వాచ్ డిజైన్ చేశారు. ఆ వాచ్‌లో ఈ యాప్ ఉంటుంది.. ఇది నిజంగానే ప్రయోగదశలో ఉన్న యాప్.. మరో రెండు మూడేళ్లఓల ఇది అందుబాటులోకి రావచ్చు. ఈ యాప్ పేథ్యంగానే కథ సాగుతుంది.. ద్వితీయార్థంలో అనేక మలుపులు వస్తాయి. ప్రతిసీన్ మరో దానితో కనెక్ట్ అయి ఉం టుంది. ఒక్కటి చూడకున్నా.. ఇక్కడ ఏం జరిగింది అని అన్పిస్తుంది.. షేర్‌మార్కెట్ గురించిన పాత్రలు సన్నివేశాలుంటాయి..యాక్షన్, థ్రిల్లర్, హ్యూమర్ వంటి అంశాలను ఇష్టపడతాను.. రొమాంటిక్ సీన్స్ చేయటానికి ఇబ్బంది పడుతుంటా.. ఒక పూటలో జరిగే కథ కాబట్టి సినిమా మొత్తం ఒకటే కాస్ట్యూమ్స్ లో కన్పిస్తాను.. హీరోకి ఒకఫాంటసీ సాంగ్ ఉంటుంది.. దీన్ని గోవాలో చిత్రీకరించాం.. ఈ పాట ఎక్కడా అసభ్యత లేకుండా శృంగారభరితంగా ఉంటుంది. నటుడు మధునందన్ సోదరుడు మోహన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నా. సంక్రాంతికి ఆ చిత్రాన్ని ప్రారంభిస్తాం.. ఈసినిమా కూడ థ్రిల్లర్‌తో కూడిన ప్రేమ కథతో తెరకెక్కిస్తాం.



# బిగ్గెస్ట్ బయోపిక్ ఆఫ్ ఇండియా 'విజయానంద్'



కృషి ఉంటే మనుషుల ఋషులవుతారు. మహా పురుషులవుతారు. అని చెప్పే ఇన్స్పిరేషన్ పర్స నాలిటీస్ చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో విజయ్ శంకేశ్వర్ ఒకరు. ఆయన జీవన ప్రయాణం సాధించిన విజయాలను గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే..సామాన్యుడిగా తన జీవితాన్ని ప్రారంభించి ఓ పెద్ద లాజిస్టిక్ కంపెనీకి అధినేతగా ఎదిగి ఎందరికో ఆదర్శప్రా యుడిగా నిలిచారాయన. ఆయన జీవితాన్ని విజయానంద్.. అనే సినిమాగా రూపొందిస్తున్నారు ..ఇండియాలో వన్ ఆఫ్‌ది బిగ్గెస్ట్ బయోపిక్‌గా ప్రేక్షకులను సినిమా అలరించనుంది.. దేశంలో అతిపెద్ద లాజిస్టిక్ కంపెనీల్లో ఒకటైన వీఆర్ఎల్‌కు సంబంధించి వీఆర్ఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఇప్పటికే లాజిస్టిక్ రంగంతోపాటు మీడియా సహా పలు రంగాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకుంది.. ఇపుడు విఆర్ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్ బ్యానర్‌లో సినీరంగలోకి అడుగుపెడు తున్నారు.. ఈ బ్యానర్‌లో రూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ విజయానంద్.. డిసెంబర్ 9న భారీస్థాయిలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతోంది.. ఆనంద్ శంకేశ్వర్ సమర్పణలో విఆర్ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిషికా శర్మ దర్శకత్వంలో ఆనంద్ శంకేశ్వర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ శంకేశ్వర్ పాత్రలో నిహాల్ నటించారు.. అనంత్‌నాగ్, వినయ ప్రసాద్, వి.రవిచంద్రన్, ప్రకాష్ బెలవాడి, అనీష్ కురివిల్లా తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికార డెమొక్రాట్లకు షాక్!

## వెల్లడిస్తున్న సర్వేలు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికార డెమొక్రాట్లకు షాక్ తగిలే అవకాశం ఉంది. ప్రతినిధుల సభపై రిపబ్లికన్లకు నియంత్రణ లభించే అవకాశం ఉన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికలు జరిగిన చాలా చోట్ల రిపబ్లికన్ల జోరు కనిపిస్తోంది. డెమోక్రాట్ల ఆధీనంలో ఉన్న చాలా సీట్లు రిపబ్లికన్లకు దక్కే అవకాశం ఉంది. ఇదే జరిగితే ప్రతినిధుల సభ ఆధిపత్యం రిపబ్లికన్లకు దక్కి బైడెన్ కార్యవర్గ అజెండా అమల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. కాకపోతే ద్రవ్యోల్బణం కారణంగా ఎన్నికలకు ముందు డెమొక్రాట్లు భావించినంత ఘోరమైన ఫలితాలు మాత్రం రావని సర్వేలు చెప్పడం అధికారిక పార్టీకి కాస్త ఊరటనిస్తోంది. ఇక పెన్సిల్వేనియా, జార్జియా, నెవాడ, అరిజోనాల్లో సెనెట్ ఎన్నికల ఫలితాలు మాత్రం ఉత్కంఠను రేకెత్తించే అవకాశాలున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ల తరపున అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న ఫ్లోరిడా గవర్నర్ రోన్ డిసాంటిస్ ఈసారి విజయం దక్కించుకుంటారని ఓ వార్తాసంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈసారి అమెరికా మధ్యంతర ఎన్నికల్లో దాదాపు 46 మిలియన్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభలో మొత్తం 435 స్థానాలకు, సెనేట్‌లో మూడోవంతు అంటే 35 స్థానాలకు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ల ఎన్నికకు ఓటింగ్ జరిగింది. సాధారణంగా అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికారిక పార్టీ ఎప్పుడూ అధిక సీట్లు సాధించదు. కానీ అమెరికాలో అబార్షన్లపై సుప్రీంకోర్టు తీర్పు కారణంగా ఈ సారి గండం గట్టెక్కుతామని డెమోక్రాట్లు ఆశించారు. కానీ అధిక ద్రవ్యోల్బణం వారి ఆశలను దెబ్బతీసింది.

# అభివృద్ధికి శత్రువుగా మారిన కాంగ్రెస్



## హిమాచల్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**సిమ్లా, నవంబరు 9:** దేశంలో అభివృద్ధికి ప్రధాన శత్రువుగా కాంగ్రెస్ పార్టీ మారిందని ప్రధానిమోడీ ధ్వజమెత్తారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని పలుచోట్ల ర్యాలీలు నిర్వహించిన ప్రధాని మట్లాడుతూ బిజెపి అభివృద్ధి సూత్రంతోనే ముందుకువెళుతుందని, తన పార్టీని మరోసారి ఎన్నికచేసుకున్న పక్షంలో హిమాచల్‌ప్రజలకు రెండు ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. చివరి నాలుగు ఎన్నికల సభల్లో మాట్లాడిన మోడీ చివరిగా హమీర్‌పూర్ జిల్లాలోని సుజన్‌పూర్‌లో మాట్లాడారు. హిమాచల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్రోహంచేసిందన్నారు. 2017వరకూ ఇక్కడ ప్రభుత్వం నడిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రజలకు ద్రోహంచేసిందని ధ్వజమెత్తారు. 2014లో ప్రధానిగా బాద్యతలు స్వీకరించినప్పటి నుంచి రాష్ట్రాలప్రగతికి దోహదంచేసే ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీకి అధికారం ఇస్తే కేంద్రంలో తమ ప్రభుత్వాని రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టకుండా అడ్డుతగులుతుందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రజలు తనకు సహకరిస్తే మరింతగా ప్రజలకోసం పాటుపడతామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ వచ్చిన ప్రత్యామ్నాయ ప్రభుత్వాల సాంప్రదాయానికి రాష్ట్రప్రజలు బ్రేక్ వేయాలని ఆయన కోరారు. సహజంగానే కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి శత్రువని ఆయన చెప్పారు. బిజెపి ఒక్కటే హిమాచల్‌ను అభివృద్ధిలో మరింత ఉన్నతస్థాయికి తీసుకెళుతుందని అందువల్లనే బిజెపి మరోసారి రాష్ట్రంలో పాలన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హిమాచల్‌లో బిజెపి వస్తే కేంద్రంనుంచి కూడా మేలుజరుగుతుందని, అందువల్ల డబుల్ ప్రయోజనాలుంటాయని సుజన్‌పూర్ ర్యాలీలో పేర్కొన్నారు. 2017లో జైరామ్‌ఠాకూర్ ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత తమ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పథకాలు చేపట్టామన్నారు. ప్రతిపక్షం ప్రస్తుతం అస్థిరత్వం, అవినీతి, కుంభకోణాల్లో చిక్కుకుందని అన్నారు. కాంగ్రాలోని చంబిలోయలో జరిగిన మొదటి సమావేశం నుంచి మోడీ కాంగ్రెస్‌పై విరుచుకు పడ్డారు. కాంగ్రా జిల్లాలోనే రాష్ట్ర అసెంబ్లీకి సంబంధించి ఎక్కువస్థానాలున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌కు సుస్థిర, శక్తివంతమైన ప్రభుత్వం కావాలని అందులోను డబుల్ ఇంజన్ ప్రభుత్వం కావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర నాయకులు ఎప్పుడూ రాష్ట్రానికి వచ్చిన సందర్భాలు లేనేలేవని ప్రజాసమస్యలపై దృష్టిపెట్టిన పాపానపోలేదని దుయ్యబట్టారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారని, లోక్‌సభలో కూడా ఎప్పుడూ రాష్ట్ర సమస్యలు ప్రస్తావించలేదన్నారు. ప్రతిపక్షంలోనే తన బాధ్యతను విస్మరించిన కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఇంకేం చేస్తుందని ఆయనప్రశ్నించారు. అందువల్లనే హిమాచల్‌ప్రజలు కాంగ్రెస్‌ను ప్యాక్‌చేసి పంపించేందుకు సిద్ధం అయ్యారని పేర్కొన్నారు. మెరుపుదాడులను విమర్శించిందని, ఆర్మీచీఫ్‌ను విమర్శించిందని, వన్‌ర్యాంక్ వన్‌పెన్షన్‌కు తన అభిప్రాయమే వెల్లడించలేదని వీటన్నింటినీ దశాబ్దాలుగా కాంగ్రెస్ పెండింగ్‌లో ఉంచిందన్నారు. ఇటీవలి ఉప ఎన్నికల్లోకూడా కాంగ్రెస్ ఒక్కస్థానం కూడా సాధించలేక పోయిందన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాలేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి గ్యారంటీ ఇస్తుందని, అస్థిరత్వం, అభివృద్ధికి అడ్డంకులు కల్పిస్తుందన్నారు. కుటుంబపాలనలో ఇవన్నీ వేళ్లూనుకున్నాయని ఆయన ధ్వజమెత్తారు. అవినీతితో ఊగుతూ హిమాచల్ అభివృద్ధిని విస్మరించారని నిర్లక్ష్యంచేసారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు 2014నుంచి 2017 వరకూ కేవలం పదిఇళ్లు మాత్రమే కట్టారని, అదే 2017 తర్వాత పదివేల ఇళ్లను బిజెపి నిర్మించి పేదలకు అందించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో హిమాచల్‌కు రాష్ట్రవాటా నిధులు 40శాతంగా ఉండేవని, బిజెఇప అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 10శాతానికి తగ్గించామని అన్నారు. హిమాచల్‌వంటిచిన్న రాష్ట్రాలకు ఇలాంట ఇభారీ సాయం అవసరమన్నారు.

# మూడునెలల తర్వాత సంజయ్‌రౌత్‌కు బెయిల్

**ముంబయి, నవంబరు 9:** మనీలాండరింగ్‌కేసులో మూడునెలల కిందట అరెస్టు అయిన శివసేన నేత ఎంపి సంజయ్‌రౌత్‌కు న్యాయస్థానం బెయిల్ మంజూరుచేసింది. రౌత్ పిటిషన్లను పలుసార్లు కొట్టివేసిన కోర్టు ఆయనకు తాజాగా ప్రత్యేకకోర్టు బెయిల్‌మంజూరుచేసింది. మహారాష్ట్రలో ఎన్‌డిఎనుంచి శివసేనబయటకు వచ్చి కాంగ్రెస్, ఎన్‌సిపిలతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయడంలో రౌత్ కీలకభూమిక పోషించారు. ఉద్ధవ్‌కు కుడిభుజంగా వ్యవహరిస్తున్నారు. రౌత్ బెయిల్ పిటిషన్‌పై గతనెల 21న విచారణముగించిన ప్రత్యేక న్యాయస్థానం తీర్పును రిజర్వులో ఉంచుంది. తాజాగా బుధవారం ఉత్తర్వులు జారీచేసిన ప్రత్యేక కోర్టు బెయిల్



మంజూరుచేస్తున్నట్లుప్రకటించింది. పత్రాచాల్ కుంభకోణంలో సంజయ్‌రౌత్‌కు ప్రమేయం ఉందని ఆరోపిస్తూ ఆగస్టు ఒకటవ తేదీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయన్ను కస్టడీలోకి తీసుకుంది. అంతకుముందు రౌత్‌కు ఈకేసులో ఇడిరెండుసార్లు సమన్లుజారీచేయగా ఆయన మాత్రం విచారణకు హాజరుకాలేదు. రాజకీయ కక్షసాధింపుల్లోభాగంగానే తనపై తప్పుడు కేసు బనాయించారని రౌత్ ఆరోపించారు. శివసేనపై పట్టుకోసం ఉద్ధవ్‌ఠాక్రే ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని వర్గాలమద్య తీవ్రపోరు కొనసాగుతున్న తరుణంలో రౌత్‌ను ఇడి అరెస్టుచేసింది. ఠాక్రేశిబిరానికి వాణిగా నిలిచిన సంజయ్‌రౌత్ ఎంవిఎ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత షిండేవర్గం బిజెపితో జతకట్టడాన్ని వ్యతిరేకించారు. సంజయ్‌రౌత్ అరెస్టుపై సిఎం ఏక్‌నాథ్‌షిండే మాట్లాడుతూ ఒకవేళ ఆయన నిర్దోషి అయితే ఇడికి ఎందుకు భయపడుతున్నట్లు అని ప్రశ్నించారు. అర్ధరాత్రివేళ సంజయ్‌రౌత్‌ఖు ఆయన నివాసంలో అరెస్టుచేయడంతో మద్దతుదారులు భారీ ఎత్తున నిరసనకు దిగారు. సంజయ్‌రౌత్‌నుచూసి గర్వపడుతున్నామని, ఇది మనందరినీ నాశనంచేసే కుట్ర అని మనకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తొక్కేయాలి ఇలాంటి ఆలోచనలతోనే ప్రతీకార రాజకీయాలుసాగుతున్నాయని బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపులకోసం కేంద్రంలోని బిజెపి సర్కారు దర్యాప్తుసంస్థలను దుర్వినియోగంచేస్తోందని కాంగ్రెస్‌సహా ఇతర విపక్షాలన్నీ మండిపడుతున్నాయి.

# మేరీలాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఆంధ్ర మహిళ

**మేరీల్యాండ్(యుఎస్ఎ), నవంబరు 9:** అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రం లెఫ్టినెంట్ గవర్నర్‌గా తొలిసారి భారత సంతతికి చెందిన మహిళ ఎన్నికై చరిత్ర సృష్టించారు. కాట్రగడ్డ అరుణ మిల్లర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఘనవిజయం సాధించారు. అరుణ స్వస్థలం కృష్ణాజిల్లాలోని వెంట్రప్రగడ. అరుణ కృష్ణాజిల్లాలోనేజన్మించారు. 1972లో వారికుటుంబం అమెరికాకు వెళ్లి స్థిర



పడింది. అరుణ తండ్రి కాట్రగడ్డ వెంకట రామారావు ఐబిఎంలో పని చేసారు. అరుణ మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసారు. 1990లో తన స్నేహితుడు మిల్లర్‌ను వివాహం చేసుకున్నారు. రిపబ్లికన్లకు గట్టిపోటీ ఉన్న మేరీల్యాండ్‌లో డెమొక్రాట్లు పాగావేసారు. వెస్‌మూర్, అరుణ మిల్లర్ డెమొక్రాట్ అభ్యర్థులుగా బరిలోకి దిగారు. మేరీల్యాండ్‌నుంచి అత్యున్నతపదవికి ఎన్నికైన మొదటి నల్లజాతీయుడు వెస్‌మూర్. రిపబ్లికన్ అభ్యర్థి డాన్‌కాక్స్‌పై 2:1 తేడాతో గెలిచారు. వీరిద్దరి ఎన్నికల్లో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, కమలా హ్యారిస్‌లు కూడా ప్రచారంచేసారు. మేరీల్యాండ్‌లోని భారతీయ అమెరికన్‌లు పార్టీలకు అతీతంగా అరుణకు మద్దతుగా నిలిచారు. జస్దీప్‌సింగ్ జస్సీ వంటిప్రముఖులు సహా రిపబ్లికన్ మద్దతుదారులు కొందరు ఆమెకు మద్దతుగా వచ్చినిధులుకూడా సేకరించారు. ప్రస్తుతం అమెరికాలో మధ్యంతర ఎన్నికల కోలాహలం నడుతోసంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి అమెరికన్ కాంగ్రెస్‌కు ఎన్నికలు నిర్వహిస్తారు. అమెరికా అధ్యక్షుడి నాలుగేళ్లపదవీకాలం మధ్యలో అంటే ఎన్నికైన తేదీనుంచి రెండేళ్లలో ఈ ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ అధ్యక్షుడిగా ఎన్నిక రెండేళ్లు కావడంతో ఈ ఎన్నికలు అనివార్యం అయ్యాయి.

# నేపాల్‌ని వణికించిన భూకంపం - ఆరుగురు మృతి

**కట్మాండు, నవంబరు 9:** నేపాల్‌లో భారీ భూకంపం సంభవించింది. పశ్చిమ నేపాల్‌లో బుధవారం తెల్లవారుజామున 6.6 తీవ్రతతో సంభవించిన భూకంపం ఆ దేశాన్ని కుదిపేసింది. ఈ భూకంపం వల్ల ఇళ్లు కూలిపోవడంతో దాదాపు ఆరుగురు మృతిచెందినట్లుగా తెలిసింది. ప్రమాదంలో మరో ఐదుగురు గాయపడ్డారు. భూకంప తీవ్రత కారణంగా సుమారు 8 ఇళ్లు కూలిపోయాయి. భూకంప కేంద్రం దోటి జిల్లాలోని ఖప్తాడ్ నేషనల్ పార్క్‌లో కేంద్రీకృతమై ఉంది. అంతకుముందు పశ్చిమ నేపాల్ మంగళవారం రాత్రి 9.07 గంటలకు 5.7 తీవ్రతతో ప్రకంపనలు, రాత్రి 9.56 గంటలకు మరో 4.1 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయి. వరుస భూకంపనల నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. చాలా మంది ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు వచ్చి, రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ఆరు బయటే గడిపారు. భూకంపం ధాటికి ఆరుగురు మృతి చెందినట్లు నేపాల్ హోం మంత్రిత్వ శాఖ అధికారి ప్రతినిధి ఫణీంద్ర పోఖరెల్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఐదుగురిని దోటిలోని జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పోఖరెల్ వివరించారు. భూకంపం ధాటికి ఒక పోలీసు పోస్టు, ఎనిమిది ఇళ్లు కూలిపోయాయి. భూకంపం సమయంలో దెబ్బతిన్న ఇళ్ల శిధిలాల కింద చిక్కుకుని బాధితులందరూ మరణించారని దోటిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో తాత్కాలిక చీఫ్, డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భోలా భట్టా తెలిపారు.



ఇక భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు నేపాల్ ఆర్మీ, నేపాల్ పోలీసు సిబ్బందిని రంగంలోకి దించారు. నేపాలీ ఆర్మీ అధికార ప్రతినిధి నారాయణ్ సిల్వాల్ మాట్లాడుతూ, గ్రౌండ్ రెస్క్యూ టీం సంఘటనా స్థలానికి చేరుకుందని, సమీపంలోని సుర్ఖేత్, నేపాల్ గంజ్ పట్టణాల్లో రెండు హెలికాప్టర్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. నేపాల్‌లోని భూకంప కేంద్రం భూకంప తీవ్రత 6.6గా నమోదైంది. యూరో పియన్- మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ భూకంపం తీవ్రత 5.6గా ఉందని అంచనా వేసింది. రాజధాని ఢిల్లీలో భూమి కంపించింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక పలు చోట్ల 20 సెకన్లపాటు ప్రకంపనలు వచ్చాయి. ఆ ప్రభావంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టరు స్కేలుపై 1.6 తీవ్రత నమోదైంది.

# 63.85 కోట్లకు చేరిన ప్రపంచ వైరస్ బాధితులు 66.08 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 63.85 కోట్ల మందికిపైగా కరోనా సోకి వారిలో 66.08 లక్షలమంది చనిపోయారు. మరో 35,699 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.47 లక్షలమంది చనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 22.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.37 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.82 కోట్లమందికికరోనాసోకి 15.56 లక్షలమందిచనిపోయారు. మరో 7806మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.91 లక్షలమంది చనిపోయారు. మరో 9170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.70 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.33 లక్షలమందిచనిపోయారు.

# క్రికెటర్ రవీంద్ర జడేజా భార్యకు బిజెపి టికెట్!

**న్యూఢిల్లీ, నవంబరు9:** ప్రధాని మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో కొద్దిరోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు దేశ రాజకీయాలను ఆకర్షిస్తున్నాయి. అధికార బిజెపిని ఢీకొట్టేందుకు ఆప్ విస్తృత ప్రచారం చేస్తోంది. ఈ క్రమంలో బుధవారం అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లను బిజెపి ఖరారు చేయనుంది. ఆ నిమిత్తం పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. కాగా, ఈ అభ్యర్థుల తుది జాబితాలో టీమిండియా క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రీవాబా జడేజా పేరు వినిపిస్తోంది. ఆమెకు టికెట్ దక్కే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రీవాబా జడేజా మెకానికల్ ఇంజనీర్. ఆమె 2016లో రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన కర్ణిసేన నాయకురాలైన రీవాబా మూడు సంవత్సరాల క్రితం బిజెపిలో చేరారు. ప్రముఖ రాజకీయ నేత హరిసింగ్ సోలంకికి రీవాబా దగ్గరి బంధువు. ఇదిలా ఉంటే గుజరాత్‌లో రెండు దశాబ్దాలకు పైగా బిజెపి అధికారంలో ఉంది. ఈ సారి కూడా దానిని నిలబెట్టుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే కొందరు సీనియర్లు, సిట్టింగ్ అభ్యర్థులు, 75 యేళ్లు దాటినవారిని పక్కనబెట్టనుందని ఆ వర్గాలు తెలిపాయి. మాజీ



ముఖ్యమంత్రి విజయ్ రూపానీ, మాజీ ఉప ముఖ్యమంత్రి నితిన్ పటేల్‌కు కూడా టికెట్ దక్కే అవకాశాలు లేవని తెలుస్తోంది.

అలాగే కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిన హార్దిక్ పటేల్, అల్పేశ్ ఠకోర్ టికెట్లు దక్కించుకోనున్నట్లు సమాచారం. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన ఈ కమిటీ సమావేశమవుతుంది. ఇక డిసెంబర్ ఒకటి, ఐదు తేదీల్లో రెండు దశల్లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల ఎనిమిదిన ఫలితాలు వెల్లడికానున్నాయి.

# బ్రిటన్ విద్యాశాఖ మంత్రి గవిన్ విలియమ్సన్ రాజీనామా

## ప్రధాని రిషి సునాక్‌కు తప్పని రాజీనామాల పర్వం!

**వాషింగ్టన్, నవంబరు9:** బ్రిటన్ రాజకీయాల్లో ఇప్పుడు మంత్రుల రాజీనామాలు పరిపాటిగా మారాయి. బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ కేబినెట్ నుంచి మొదలైన మంత్రుల రాజీనామాలు మొన్నటి లిజ్ ట్రస్ కేబినెట్‌లోనూ కొనసాగాయి. ఆ తరహా ముప్పేమీ తనకు ఉండబోదన్న భావన కలిగించిన రిషి సునాక్ కేబినెట్‌లోనూ రాజీనామాల పర్వం మొదలైపోయింది. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ పదవీ బాధ్యతలు చేపట్టిన 2 వారాల్లోనే ఆయన కేబినెట్‌లోని ఓ మంత్రి తన పదవికి రాజీనామా చేశారు. సాటి ఎంపిని బెదిరించారన్న ఆరోపణలతో రిషి సునాక్ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న గవిన్ విలియమ్సన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. అంతేకాకుండా తనపై వచ్చిన ఆరోపణలు నిజమేనని కూడా ఆయన ఒప్పుకున్నారు. ఇక తనపై జరిగే విచారణకు కూడా సహకరిస్తానని గవిన్ వెల్లడించారు. సాటి ఎంపిని బెదిరిస్తూ టెక్స్ట్ మెసేజ్ పంపారంటూ ఓ మీడియా సంస్థ గవిన్‌పై ఇటీవల ఓ కథనాన్ని రాసింది. ఈ కథనంపై చర్చ జరుగుతుండగానే ఓ సివిల్ సర్వెంట్ కూడా గవిన్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తన కార్యాలయ సిబ్బందిపైనా గవిన్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తన సిబ్బందిపై గవిన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసేవారని, కిటికీల్లో నుంచి దూకి చావండి అంటూ బెదిరించేవారని ఆ సివిల్ సర్వెంట్ చెప్పుకొచ్చారు. ఇక తనపై వరుసగా ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో గవిన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు.




# ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు 2 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,509కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది

# తమిళనాడులో నకిలీ బ్యాంకు దాడులు చేసి మూసేసిన పోలీసులు

## చెన్నైతో పాటు తొమ్మిది చోట్ల బ్రాంచీలు

**చెన్నై, నవంబరు 9:** నకిలీ నోట్లను తయారు చేయడం పాత ట్రెండ్. ఇప్పుడు లేటెస్ట్‌గా తమిళనాడులో ఓ కేటుగాడు ఏకంగా నకిలీ బ్యాంకునే తెరిచాడు. ఉద్యోగులను నియమించుకుని బ్యాంకును ఏమాత్రం తీసిపోకుండా కార్యకలాపాలు చేపట్టాడు. ఖాతాలు తెరిచి, డిపాజిట్లు తీసుకున్నాడు. మరో తొమ్మిది బ్రాంచీలను తెరిచి విజయవంతంగా దందా కొనసాగించాడు. దాదాపు యేడాదిపాటు నిరాటంకంగా నడిచిన బ్యాంకులు ఆర్‌బిఐ ఫిర్యాదుతో మూతపడ్డాయి. వివరాల్లోకి వెళితే..తమిళనాడుకు చెందని చంద్రబోస్ అనే యువకుడు చెన్నైలో ఓ బ్యాంకును తెరిచాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు 'గ్రామీణ రైతుల సహకార బ్యాంకు' అని పేరు పెట్టాడు. లండన్లఓ చేసిన ఎంబియే డిగ్రీ, గత ఉద్యోగ అనుభవంతో పకడ్బందీగా బ్యాంకును ఏర్పాటు చేశాడు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి తమ బ్యాంకును గర్తింపు ఉందని చూపించుకునేందుకు ఓ నకిలీ సర్టిఫికెట్‌ను తయారు చేశాడు. మిగతా బ్యాంకుల తరహాలోనే డిపాజిట్, విత్‌డ్రా స్లిప్పులు, స్టాంపులతో పాటు సిబ్బందిని నియమించుకుని బ్యాంకును నడిపించాడు. ఉద్యోగం ఇవ్వడానికి కూడా రూ.2లక్షల నుంచి రూ.7 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిసింది. చెన్నైలో తన ప్రయోగం సక్సెస్ కావడంతో రాష్ట్రంలోని మరో ఎనిమిది జిల్లాల్లో బ్రాంచీలు తెలిచాడు. మొత్తంగా 46 మందిని మేనేజర్లు, క్యాషియర్లు, క్లర్కుల పేరుతో నియమించుకున్నాడు. కొత్త ఖాతాలను తెరవడంతో పాటు, డిపాజిట్ల పేరుతో రూ.2 కోట్ల వరకు ప్రజల నుంచి వసూలు చేశాడు. తమిళనాడులో నడుస్తున్న ఈ బ్యాంకు వ్యవహారం రిజర్వ్ బ్యాంకు దృష్టికి వెళ్లింది. దీంతో ఈ బ్యాంకుకు గుర్తింపు లేదని, ఫోర్జరీ



సర్టిఫికెట్‌తో బ్యాంకును తెరిచారని పోలీసులకు ఆర్‌బిఐ తెలిపింది. ఆర్‌బిఐ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన చెన్నై, మధురై, సాలెం, ఈరోడ్, నమక్కల్, కల్లాకురిచి, పెరంమలూర్, వృద్ధాచలం, తిరువన్నామలైలోని బ్యాంకు బ్రాంచీలపై దాడులు చేశారు. ఉద్యోగులతో పాటు బ్యాంకును ఏర్పాటు చేసిన చంద్రబోస్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిపాజిటర్ల నుంచి సేకరించిన నగదును ఐసిఐసిఐ బ్యాంకులో జమ చేసినట్లు వెల్లడించడంతో ఆ ఖాతాను సీజ్ చేశారు. ప్రస్తుతం అందులో రూ.56 లక్షలు ఉందని పోలీసులు చెప్పారు. బ్యాంకు బ్రాంచీలను అన్నింటినీ మూసేసినట్లు చెన్నై సిటీ పోలీస్ కమిషనర్ శంకర్ జివాల్ వివరించారు.

# ఈ గవర్నర్ మాకొద్దు.. తొలగించండి: డిఎంకె



**చెన్నై, నవంబరు 9:** తమిళనాడు గవర్నర్, అధికార డిఎంకె మధ్య కొన్నాళ్లుగా ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోంది. వారి మధ్య ఘర్షణ వాతావరణం ముదిరి తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము చెంతకు చేరింది. గవర్నర్ ఆర్‌ఎన్ రవి శాంతి భద్రతలకు ముప్పంటూ రాష్ట్రపతికి రాసిన లేఖలో డిఎంకో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ప్రజలకు సేవ చేయనీకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేసింది. ఆయన ప్రకటనలు ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెంచే విధంగా ఉన్నాయని, కొన్ని ప్రసంగాలు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయిన అందులో పేర్కొంది. ఆయన రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండేందుకు అనర్హులని, వెంటనే తొలగించాలని ఆ లేఖలో పేర్కొంది. పలు బిల్లులు గవర్నర్ వద్దే ఆగిపోవడం, ప్రైవేట్ కార్యక్రమాల్లో సనాతన ధర్మం, ద్రావిడం గురించి గవర్నర్ రవి చేసిన వ్యాఖ్యలు రుచించకపోవడంతో డిఎంకె, దాని మిత్రపక్షాలు చర్యలను బహిరంగంగానే ఖండిస్తున్నాయి. ఆమోదం పొందాల్సిన బిల్లులు 20 వరకూ ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు.



# మన్మోహన్ సంస్కరణలే భారత్‌కు దిక్సూచి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, నవంబరు9:** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌కు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మన్మోహన్ ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను ఉద్దేశిస్తూ గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో పేద వర్గాలకు లబ్ధి చేకూర్చే ఉదారవాద ఆర్థిక విధానాల్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఓ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 1991లో ఆర్థిక మంత్రి హోదాలో మన్మోహన్ చేపట్టిన సంస్కరణలు భారత్‌కు కొత్త మార్గాన్ని చూపెట్టాయని గడ్కరీ కొనియాడారు. ఆ సమయంలో తాను మహారాష్ట్రలో మంత్రిగా ఉన్నానని సంస్కరణల వల్లే రోడ్ల నిర్మాణానికి భారీ ఎత్తున నిధుల్ని సమీకరించగలిగానని గుర్తుచేసుకున్నారు. రైతులు, పేదల కోసం మరిన్ని ఉదారవాద సంస్కరణల్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధికి ఎలా దోహదం చేస్తాయో చెప్పడానికి చైనాయే ప్రత్యక్ష ఉదాహరణ అని గడ్కరీ అన్నారు. అలాగే భారత్ ఆర్థికంగా వేగవంతమైన వృద్ధి సాధించాలంటే మరింత మూలధన పెట్టుబడి కావాలని తెలిపారు. రోడ్లు, రహదారుల నిర్మాణానికి ఎన్‌హెచ్ఎఐ సామాన్య ప్రజల నుంచి కూడా నిధులు సమీకరిస్తోందని గడ్కరీ తెలిపారు. ప్రస్తుతం కేంద్ర రోడ్డు, రహదారుల శాఖ 26 కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మిస్తోందని, నిధులకు ఎలాంటి కొరత లేదని పేర్కొన్నారు. రోజుకు 60 కిలోమీటర్ల రహదారుల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ప్రస్తుతం ఎన్‌హెచ్ఎఐకి ఏటా రూ.40 వేల కోట్ల టోల్ రెవెన్యూ వస్తోందని,అది 2024 ఆఖరు కల్లా రూ.1.40 లక్షల కోట్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ - యశ్వంతపూర్ - సికింద్రాబాద్ యశ్వంతపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 9 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్–యశ్వంతపూర్–హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు : హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15, 22 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 9:05 గంటలకు బయల్దేరి సికింద్రాబాద్ 9:35/45, కాచిగూడ 10:10/15, ఉందానగర్ 10:45/47, షాద్‌నగర్ 11:02/04, జడ్చర్ల 11:34/35, మహబూబ్ నగర్ అర్ధరాత్రి 12:03/05, వనపర్తి రోడ్ 12:35/36, గద్వాల 01:19/20, కర్నూలు 02:48/50, ద్రోణాచలం (డోన్) 04:05/10, అనంతపురం 06:15/17, ధర్మవరం 07:18/20, హిందూపురం 08:20/22, యలహంక 10:04/05, యశ్వంతపూర్‌కు బుధవారం ఉదయం 10:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలోయశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు ఈ నెల 16, 23 తేదీల్లో ప్రతి బుధవారం సాయంత్రం 3:50 గంటలకు యశ్వతపూర్ నుంచి బయల్దేరి యలహంక 04:06/08, హిందూపురం 05:20/21, ధర్మవరం 06:33/35, అనంతపురం 07:05/07, ద్రోణాచలం (డోన్) రాత్రి 09:15/20, కర్నూలు 10:08/10, గద్వాల 11:39/40, వనపర్తి రోడ్ అర్ధరాత్రి 12:11/12, మహబూబ్ నగర్ 12:58/1:00, జడ్చర్ల 1:20/22, షాద్‌నగర్ 02:00/01, ఉందానగర్ 02:00/01, ఉందానగర్ 02:45/47, కాచిగూడ 03:15/20, సికింద్రాబాద్ తెల్లవారుజామున 04:15/20, హైదరాబాద్‌కు గురువారం ఉదయం 5:45 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్– యశ్వంతపూర్– సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు : సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07233 ప్రత్యేకెక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10, 17, 24 తేదీల్లో ప్రతి గురువారం రాత్రి 9:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి కాచిగూడ 10:10/15, ఉందానగర్ 10:45/47, షాద్‌నగర్ 11:02/04, జడ్చర్ల 11:34/35, మహబూబ్ నగర్ అర్ధరాత్రి 12:03/05, వనపర్తి రోడ్ 12:35/36, గద్వాల 01:19/20, కర్నూలు 02:48/50, ద్రోణాచలం (డోన్)04:05/10, అనంతపురం ఉదయం 06:15/17, ధర్మవరం 07:18/20, హిందూపురం 8:20/22, యలహంక 10:04/05, యశ్వంతపూర్‌కు శుక్రవారం ఉదయం 10:50 గంటలకు చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 11, 18, 25 తేదీల్లోప్రతి శుక్రవారం మధ్యాహ్నం 03:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక 04:06/08, హిందూపురం 05:20/21, ధర్మవరం 06:33/35, అనంతపురం 07:05/07, ద్రోణాచలం (డోన్)09:15/20, కర్నూలు 10:08/10, గద్వాల 11:39/40, వనపర్తి రోడ్ అర్ధరాత్రి 12:11/12, మహబూబ్‌నగర్ 12:58/1:00, జడ్చర్ల 1:20/22, షాద్‌నగర్ 02:00/01, ఉందానగర్ 02:45/47, కాచిగూడ 03:15/20, సికింద్రాబాద్‌కు శనివారం తెల్లవారుజామున 04:15 గటలకు చేరుకుంటుంది.

# సభ విజయవంతమే మనందరి లక్ష్యం కావాలి

## వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పిలుపు



**విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త:** ఈ నెల 12న విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిల భారీ బహిరంగ సభను విజయవంతం చేయడమే లక్ష్యం కావాలని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ప్రభుత్వ అతిథిగృహంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేసేందుకు శాయశక్తులా కృషిచేయాలని కోరారు. విశాఖ, అనకాపల్లి జిల్లాలోని 13 నియోజకవర్గాలకు ఇప్పటికే వాలంటీర్లు చేరుకున్నారన్నారు. వివిధ ప్రాంతాలకు చేరుకున్న 500 మంది వాలంటీర్లు అక్కడి ఇన్‌చార్జిలతో, క్షేత్ర స్థాయి నాయకులను సంప్రదించి ఆయా ప్రాంతాల నుంచి ప్రజలను బహిరంగ సభకు వాహనాల్లో తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషిస్తారన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా సృష్టించిన యాప్‌లో వాహనాలు వివరలు, ఎంతమంది ప్రజలు తరలిస్తున్నదీ అప్‌లోడ్ చేసి కంట్రోల్ రూంకి పంపిస్తారని పేర్కొన్నారు. కంట్రోల్ రూం నుంచి ఆయా ప్రాంతాల పరిశీలకులకు, ఇన్‌చార్జిలకు, నియోజకవర్గ ఎమ్మెల్యేలకు సమాచారం అందుతుందని వివరించారు. ఏ ఏ ప్రాంతాల నుంచి ఎంతమంది వస్తున్నది ఖచ్చితమైన సమాచారం ఉండాలని అన్నారు. 11వ తేదీ సాయంత్రం 7.30 గంటలకు ప్రధాని విశాఖకు చేరుకుంటారని రాత్రికి చోళా అతిథి బంగ్లాలో బస చేస్తారని వివరించారు. 12వ తేదీ ఉదయం ప్రధాని బహిరంగ ప్రధాని బహిరంగ సభకు చేరుకునే గంట ముందుగానే వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు బహిరంగ సభకు చేరుకునేటట్టు చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు దృష్ట్యా వాహనాల్లో వస్తున్న వారికి ఈ విషయం చేరవేయాలని పేర్కొన్నారు. 3 లక్షల మంది బహిరంగ సభకు తరలిరావాలన్నది మనందరి లక్ష్యమని, ఈ మేరకు శక్తి వంచనలేకుండా కృషిచేయాలని కోరారు. సుమారు రూ.11 వేల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ.. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు అదీప్‌రాజు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీలు వంశీకృష్ణయాదవ్, వరుదు కళ్యాణి, రవీంద్రబాబు, తూర్పు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్, మాజీ మంత్రి బాలరాజు, ఎస్ఆర్ గోపీనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

అనంతరం పోలీసు కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇతర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. తిరిగి మధ్యాహ్నం ప్రభుత్వ అతిథిగృహంలో ప్రధాని సభ ఏర్పాట్లు, ఇతర అంశాలకు సంబంధించి మంత్రి అమర్‌నాథ్, జీవీఎంసీ కమిషనర్ హరి వెంకటకుమారితో కలిసి జీవీఎంసీ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు వెళ్లి అక్కడి జరుగుతున్న ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించారు.



# జెసి ప్రభాకర్‌రెడ్డి తీరుపై ఐఎఎస్ అధికారుల సంఘం ఖండన

## - కలెక్టర్ తీరు అభినందనీయం

**అనంతపురం, నవంబర్ 9: ప్రభాతవార్త బ్యూరో** నవంబర్ 7, 2022న స్పందన సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ నాగలక్ష్మిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన బెదిరింపు ప్రవర్తన, అవమానకరమైన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ఐఎఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది.



అఖిల భారతస్థాయి అత్యంత కఠినమై, పారదర్శకమైన, విశ్వసనీయమైన ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడిన ఒక ఐఎఎస్ అధికారి పబ్లిక్ సర్వెంట్ అని అసోషియేషన్ గుర్తుచేశారు. నాగలక్ష్మి బాధ్యత గల, సమర్ధవంతమైన అధికారిగా క్యాడర్‌లో పేరు పొందారు. ఐఎఎస్ అధికారి లేదా ఏదైనాప్రభుత్వ సేవకుడి చర్య/నిర్ణయానికి సంబంధించి ఎవరైనా వ్యక్తికి ఫిర్యాదులుంటే, అతను/ఆమె ఉన్నత అధికారులకు లేదా తగిన సంస్థలకు ప్రాతినిధ్యం చేయవచ్చు. అందువల్ల ఒక ఐఎఎస్ అధికారికి లేదా మరే ఇతర ప్రభుత్వోద్యోగికి వ్యతిరేకంగా బహిరంగంగా వాగ్వాదానికి దిగడం మంచిది కాదు. ప్రత్యేకించి అటువంటి పరిస్థితుల్లో సంయమనం పాటించడానికి వారి ప్రవర్తనా నియమాలకు కట్టుబడి ఉన్నప్పుడు, ఈ పరిస్థితిలో కలెక్టర్, జాయింట్‌కలెక్టర్ ప్రదర్శించిన సంయమనాన్ని ఆంధ్రప్రదేశ్ ఐఎఎస్ అధికారుల సంఘం అభినందిస్తోంది. జిల్లాఉద్యోగులు తమకలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌కు కృతనిశ్చయంతో మద్దతు ఇచ్చినందుకు ప్రశంసించారు.

# రాష్ట్ర విధ్వంసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిపోతారు : నారా లోకేష్

**మంగళగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రస్తుతం జేసిబి పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి నారా లోకేష్ బుధవారం అభిప్రాయపడ్డారు. నిర్మాణం కోసం కాదు. రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్ళను కూల్చిన గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామంలో లోకేష్ పర్యటించారు. ఇళ్ళు కూలిన గ్రామస్తులను పరామర్శించిన అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. దెబ్బతిన్న రోడ్లను బాగు చేయలేని జగన్ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్ళను కూల్చివేయడం నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఒక రాజకీయ నాయకుడు నిరుద్యోగులకు ఉపాధి కల్పించి పేదలకు ఇళ్ళు కట్టించి ఆనందిస్తుంటే సైకోలా ప్రవర్తిస్తున్న జగన్‌రెడ్డి మాత్రం కూల్చివేతలతో ఆనందిస్తున్నారు. టిడిపి నేతలు అయ్యన్న పాత్రుడు, సబ్బం హరి ఇళ్ళ కాంపౌండ్ వాల్ కూలగా, గీతం వర్సిటీ కాంపౌండ్ వాల్ కూడా నేలమట్టమైంది. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరిని ఆంధ్రప్రదేశ్ విధ్వంసానికి రాజధానిగా మార్చారని వ్యాఖ్యానించారు. అంతర్గత రోడ్లను 120 అడుగులుకు విస్తరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టనప్పుడు ఈ గ్రామంలో దీని అవసరం ఏంటని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ఎక్కువ మంది గ్రామస్తులు టిడిపి ఓటు వేయగా, గ్రామస్థులు జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను గ్రామంలో సభ నిర్వహించేందుకు అనుమతించడమే ఇందుకు కారణం, అంతకు ముందు గ్రామస్థులు లోకేష్‌కు తమ కష్టాలను వివరించారు. కేవలం రాజకీయ ప్రతీకారంతోనే ప్రభుత్వం ఇలా చేస్తుందని ఆరోపించారు. గ్రామస్తులకు టిడిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని త్వరలోనే సహాయక చర్యలు చేపడతామని లోకేష్ హామీ ఇచ్చారు. --ఇప్పటం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్... ఇప్పటం గ్రామంలో నారా లోకేష్ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్ళి కరపత్రం పంచుతూ ప్రజల కష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. చెత్తపన్ను పేరుతో ప్రజల్ని వేదిస్తున్నారు. చెత్త పన్ను కట్టకపోతే సంక్షేమ కార్యక్రమాలు ఆపేస్తాం...నీటి కనెక్షన్ కట్ చేస్తాం అని బెదిరించడం దారుణం అన్నారు. అడ్డగోలుగా పన్నులు పెంచి ప్రజల్ని హింసిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజల ఆదాయం పెరగలేదు..విద్యుత్ చార్జీలు, ఇంటిపన్ను, ఆర్టీసీచార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా కుడి చేత్తో పది రూపాయలు ఇచ్చి ఎడమ చేత్తో జగన్ రెడ్డి వంద రూపాయలు కొట్టేస్తున్నారని విమర్శించారు.



జగనన్న క్రీడా సంబరాలను ప్రారంభిస్తూ బ్యాటింగ్ చేస్తున్న ఉదయభాను

# జగనన్న క్రీడోత్సవాల జిల్లా జోనల్ రాష్ట్రస్థాయి విజేతలకు రూ.1 లక్ష నుండి రూ.50 లక్షల నగదు బహుమతులు

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :** యువత, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న క్రీడోత్సవాలను చేపట్టిందని, ప్రోత్సాహకంగా విజేతలకు రూ.1 లక్ష నుండి రూ.50 లక్షల నగదు బహుమతులు ప్రధానం చేస్తామని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలులోని ఏపిజె అబ్దుల్‌కలాం ఇండోర్ స్టేడియం వద్దగల క్రీడా మైదానంలో ఏపి క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న జగనన్న క్రీడోత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా 2021–22 విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు అదే పాఠశాలలోని ఉపాధ్యాయులు మాలోతు శ్రీహరి తన తలిదండ్రులు మాలోతు మక్యానాయక్, బోడమ్మల జ్ఞాపకార్థం ఉదయభాను చేతుల మీదుగా జ్ఞాపికలు బహూకరించారు. అలాగే జాతీయస్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల్లో కాంశ్య పతకం సాధించిన మంగొల్లు గ్రామానికి చెందిని విద్యార్థిని శిరీషను అభినందించారు. కాగా ఈకార్యక్రమంలో క్రీడల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, రాష్ట్ర హజ్‌కమిటి చైర్మన్ షేక్ గౌస్‌లాజమ్, సమాఖ్య అధ్యక్షురాలు మునిహెర, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకుల శ్రీకాంత్, ఆవాల భవానిప్రసాదు, లాహోరి బద్దునాయక్, మోరె బాబీ, సిఐ అడపా నాగమురళి, ఎస్ఐ బివి రామారావు, చేని కుమారి, ముసిని రాజ్యలక్ష్మి, హెచ్ఎం ఏ మాధవీలత, పిడిలు నాగేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు, పిఇటీలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వెళ్లి రక్తదానం చేసిన తండ్రి కొడుకులు

**జగ్గయ్యపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :** మనుషుల్లో మానవత్వం ఇంకా సజీవంగా ఉందని, ఆపదలోవున్న వారిని నిస్వార్ధంగా ఆదుకునేందుకు సహృదయత ఉంటే చాలునని నిరూపిస్తూ ప్రాణాపాయ స్థితిలోవున్న వ్యక్తిని సకాలంలో రక్తదానంచేసిన తండ్రికొడుకుల ఆదర్శవంతమైన సంఘటన ఇది. నేడు ఎవరికి వారు జీవించటమే ప్రధానంగా, విచ్ఛిన్నం అవుతున్న కుటుంబాలు, కనుమరుగవుతున్న మానవత్వం గురించి కళ్ళముందు కన్పిస్తుండగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి డెంగ్యూ జ్వరంతో ప్లెట్‌లెట్స్ సంఖ్య పడిపోగా విషమ పరిస్థితిలో తెలంగాణాలోని ఖమ్మం పట్టణంలో చికిత్స పొందుతున్నాడు. అయితే అత్యవసరంగా ప్లెట్‌లెట్స్ అందించాల్సి వుండటంతో అవసరమైన గ్రూపు రక్తం కోసం కుటుంబ సభ్యులు ఇబ్బందిపడ్డారు. జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యులు కూచిపూడి శ్రీకాంత్, ముల్లంగి రాకేష్, శ్యామల వాసుదేవరెడ్డి, శ్యామల శ్రీనివాసరెడ్డి, రావూరి మహేష్, బరిగెల వినోద్, చక్కా సుధాకర్, గ్రూపు అడ్మిన్ సింగపూర్ ఉద్యోగి, సామాజికవేత్త జూనెబోయిన అర్జునరావు తదితరులు రక్తం కోసం విశేషకృషిచేశారు. అదే గ్రామానికి చెందిన కూచిపూడి సుధాకర్, ఆయన కుమార్డు ప్రవీణ్ ఈవిషయం తెలుసుకున ఇరువురు ఖమ్మం వెళ్ళి రక్తాన్ని దానంచేసి మంచితనం, మానవత్వాలను పాదుకొల్పారు.



# ఇప్పటంలో మరో వైఎస్సార్ విగ్రహం తొలగింపు



**తాడేపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఇప్పటంగ్రామంలో రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగంగా రెండో వైఎస్సార్ విగ్రహం స్వచ్ఛందంగా బుధవారం తొలగించడం జరిగిందని వైసీపీ తాడేపల్లి మండల యువజన విభాగ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి అన్నారు. రోడ్ల విస్తరణకు సంబంధించి అడ్డంకుల తొలగింపులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహమా?

ఎన్టీఆర్ విగ్రహమా అనేది కాదని అవసరమైతే గ్రామంలోని ప్రజలందరం కూర్చొని మాట్లాడుకొని రోడ్డువిస్తరణకు ఆటంకంగా ఉన్న దేవాలయాలను కూడా స్వచ్ఛంధంగా తొలగించుకుంటామని ప్రత్యామ్నాయంగా మరో స్థలంలో ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. అంతేకానీ ఎవరికో భయపడి తొలగించడం లేదని స్పష్టం చేశారు.

# వైవియూకు న్యాక్ ఎ గ్రేడ్ : విసి సూర్యకళావతి

**వైవీయూ, నవంబర్ 09, ప్రభాతవార్త:** యోగి వేమన విశ్వవిద్యాలయానికి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) 3.13 సిజిపిఏతో ఏ గ్రేడ్ రావడంతో వైవీయూ మరింత అభివృద్ధి చెందుతుందని ఉపకులపతి ఆచార్య మునగాల సూర్యకళావతి అన్నారు. బుధవారం స్థానిక సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో కులసచివులు ఆచార్య దుర్భాక విజయరాఘవప్రసాద్, ఐక్యూఎసి సంచాలకులు ఆచార్య ఎమ్.వి శంకర్, సభ్యులు సుబ్రహ్మణ్యంశర్మ, జయంతి కశ్యప్, సుదర్శన్‌రెడ్డి, ప్రజా సంబంధాల సంచాలకులు డాక్టర్ ఎస్‌వి సుబ్బారెడ్డితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశ్వవిద్యాలయానికి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం ఈనెల 2 నుంచి 4వ తేదీ వరకు విశ్వవిద్యాలయాన్ని సందర్శించిందని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి న్యాక్ ఉత్తమ ర్యాంకు సాధనకు చేసిన కృషికి ఫలితం ఏ గ్రేడ్ అని ఇది అందరి సమిష్టి కృషి అన్నారు. రిజిస్ట్రార్ విజయ రాఘవప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విద్యా ప్రమాణాలు ఉన్నందుకు వైవీయూకు న్యాక్ ఏ గ్రేడ్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కీలక సభ్యులు గంగిరెడ్డి, సుభోస్‌చంద్ర, విజయలక్ష్మీ, మాధవి, అనుప్రసన్న, బ్రౌన్ గ్రంథాలయ బాధ్యులు మూల మల్లికార్జునరెడ్డి, పిఆర్‌ఓ విభాగం నుండి డాక్టర్ తుమ్మలూరు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ కోణంలోనే మోడీ రామగుండం పర్యటన

## సిఎం కెసిఆర్‌ను పద్ధతి ప్రకారం ఆహ్వానించలేదు

## జాతీయ రహదారులను ప్రధాని ప్రకటించాలి: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 9:** ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రాష్ట్ర ముఖ్యమంత్రికి గానీ ప్రధాని కార్యక్రమాలపై సంప్రదింపులు జరపాలన్న పిఎంఓ అనుసరించకపోవడం బాధాకరమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం మంత్రుల



నివాసంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్యేలు బండ ప్రకాశ్, రవీందర్‌రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్ పలువురు కార్పొరేషన్ చైర్మన్లతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని పద్ధతి ప్రకారం ఆహ్వానించకపోవడం, కావాలని నిరోధించడం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర సంకుచిత మనస్తత్వానికి నిదర్శమని వినోద్‌కుమార్ తప్పుపట్టారు. కేవలం రాజకీయ కోణంలో ప్రధాని నరేంద్రమోడీ రామగుండం వస్తున్నారని వినోద్ ఆక్షేపించారు. ప్రోటోకాల్ పాటించకపోవడం ప్రధానికి ఇది కొత్తకాదని, గతంలో కరోనా సందర్భంగా భారత్ బయోటెక్ పరిశ్రమలో వ్యాక్సిన్ ఉత్పత్తి పరిశీలనకు వచ్చిన సమయంలో కూడా సిఎం కెసిఆర్‌ను నిరోధించారని ఆయన గుర్తు చేశారు. సిఎం కెసిఆర్ ప్రధాని మోడీ కార్యక్రమానికి హాజరు కావడం లేదని కొంత మంది పనికట్టుకుని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటా(ఈక్విటీ) ఉందని, ఈ ఎరువుల కర్మాగారానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, నీటి సరఫరా చేస్తోందని వినోద్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని తిరిగి తెరిపించేందుకు టిఆర్ఎస్ ఎంపీలు, తాను కలిసి పార్లమెంట్‌లో పోరాడామని ఆయన గుర్తు చేశారు.

ఇది కొత్త కర్మాగారం కాదని, మూతపడ్డ కర్మాగారం తిరిగి ఏడాది క్రితం ఉత్పత్తి ప్రారంభం అయిందని తెలిపారు. కాగా, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జాతీయ రహదారులను రామగుండం పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

భద్రాచలం–సత్తుపల్లి రైల్వేలైన్‌ను ఈనెల 12న ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితం చేయనున్నారని, అయితే ఈ రైల్వే లైన్ కోసం మొత్తం రూ. 927.94 కోట్లు వ్యయం కాగా, తెలంగాణ ప్రభుత్వం సంస్థ అయిన సింగరేణి రూ.618.55 కోట్లు ఖర్చును భరించిందని ఆయన తెలిపారు.

రామగుండం నుంచి మణుగూరు వయా భూపాలపల్లి మేడారం రైల్వేలైన్‌ను ప్రధాని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఆత్మకూరులో న్యాయ అవగాహన సదస్సు

**మాచర్ల, నవంబరు 9 ప్రభాతవార్త:** దుర్గి మండలంలోని ఆత్మకూరు మోడల్ స్కూల్‌లో బుధవారం మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మధుబాబు ఆధ్వర్యాన న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధుబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. న్యాయ సలహాలు కోసం తమను సంప్రదించవచ్చన్నారు. అలాగే బాల్య వివాహాలు, విద్యా హక్కు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వడ్డే ఏడుకొండలు, ప్రిన్సిపాల్ రేవతి తదితరులు పాల్గొన్నారు.



## అవసరమైన మేరకే పురుగు మందులు వాడాలి

### ఉద్యానవన శాఖాధికారి సురేష్

**వెల్దుర్తి, నవంబరు 9 ప్రభాతవార్త:** బొప్పాయిలో రసం పీల్చు పురుగుల నివారణకు విచాక్షణా రహితంగా పురుగు ముందులు వాడవద్దని, అవసరమైన మేరకు మాత్రమే వినియోగించాలని ఉద్యానవన శాఖాధికారి సురేష్ సూచించారు. బుధవారం మండలంలోని పట్లవీడు గ్రామంలో పర్యటించి బొప్పాయి, మిరప పంటలను ఆయన పరిశీలించి రైతులకు సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. రసం పీల్చు పురుగుమందుల నివారణకు నీలి, పసుపు రంగు జిలుగు అట్టలను ఎకరానికి 30 చొప్పున పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాధ, రైతులు పాల్గొన్నారు.



## మహారుద్ర యాగానికి తరలిరండి

### 18 నెలలుగా అహోరాత్ర రుద్రయాగం

**మాచర్ల, నవంబరు 9 ప్రభాతవార్త:** గురజాల మండలంలోని దైదలో వేంచేసియున్న శ్రీఅమరలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో పరబ్రహ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న మహారుద్ర యాగానికి తరలిరావాలని పరబ్రహ్మ శ్రీ కాశీవిశ్వనాధస్వామి తెలిపారు. బుధవారం పట్టణంలోని ట్రస్ట్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కరోనా నివారణ, రైతులు పాడి పంటలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ 18 నెలలుగా నిర్విరామంగా సాగుతున్న ఈ యాగ క్రతువు డిసెంబరు 8వ తేదీతో ముగియనున్నట్లు చెప్పారు. డిసెంబరు 2 నుంచి 7 రోజులపాటు విశేష పూజా కార్యక్రమాలు ఉంటాయని, చివరి రోజున పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు తెలిపారు. మహారుద్రయాగ నిర్వహణతో కరోనా నివారణ సాధ్యమైందని కాశీ విశ్వనాధస్వామి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట బాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

### : డాక్టర్ రామచంద్రారెడ్డి

**మాచర్ల, నవంబరు 9 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిందేమీ లేదని, రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్‌పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఏరోజైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై ప్రశ్నించారా అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకుంటే అభివృద్ధి శూన్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. ఆయన వెంట షేక్ బాబు, పుల్లారెడ్డి, రాగిడి ప్రతాప్‌బాబు తదితరులు ఉన్నారు.



## ఆటో బోల్తా : మహిళ మృతి

**మాచర్ల క్రైం, నవంబరు 9 ప్రభాత వార్త:** ఆటో బోల్తా పడిన సంఘటనలో మహిళ మృతి చెందగా, ఐదుగురికి గాయాలైన సంఘటన రెంటచింతల మండలం తుమ్మకోట వద్ద బుధవారం జరిగింది. తుమ్మకోటకు చెందిన పొట్టిపోగు ముత్యాలమ్మ (50) వివిధ పనుల నిమిత్తం మాచర్ల పట్టణానికి వచ్చి ఆటోలో తిరుగు ప్రయాణమైంది. మాచర్ల నుంచి ఆటో జమ్మలమడక మీదుగా తుమ్మకోట పయనమవగా గ్రామ శివారులోని మడేలయ్య ఆలయం వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతిచెందగా ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రెంటచింతల పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని క్షతగాత్రులను గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సమీర్‌బాషా తెలిపారు.



ముత్యాలమ్మ (ఫైల్‌ఫోటో)

## రెజ్లింగ్ పోటీలకు అంబేద్కర్ గురుకుల విద్యార్థినులు

**విజయపురిసౌత్, నవంబర్ 9 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు విజయపురిసౌత్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ బుధవారం తెలియజేశారు. గుంటూరు జిల్లా అచ్చంపేటలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 విభాగంలో ఆరుగురు విద్యార్థినులు విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. స్కూల్‌గేమ్స్‌లో గెలుపొందిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ బాలకృష్ణతో పాటు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం, పిఈటి జయశ్రీ, పి.డి.షేక్.మహబూబ్ సుభానిలు అభినందించారు.



## వైకాపా సీనియర్ నాయకులు వెంకటరెడ్డి మృతి

**విజయపురిసౌత్, నవంబర్ 9 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ వైకాపా సీనియర్ నాయకులు అల్లు వెంకటరెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వ్యవసాయ సలహామండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, మత్స్యకారుల అధ్యక్షులు ముసలయ్య, జూకూరి వెంకటరామయ్య, బూడిద శ్రీను, తంగిరాల రామిరెడ్డి, వీరారెడ్డి, పెరుమాళ్ళ వెంకటరామయ్య, మస్తాన్, పూరి తదితరులు వెంకటరెడ్డి గృహానికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## వీరాపురం రైతు భరోసా కేంద్రం పరిశీలన

### జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ కె.సాయి మార్కొండ రెడ్డి

**పిడుగురాళ్ళ, నవంబర్ 9, ప్రభాతవార్త:** పిడుగురాళ్ళ మండలంలోని వీరాపురం రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ కె.సాయి మార్కొండ రెడ్డి బుధవారం సందర్శించారు. గ్రామ రైతులతో సమావేశమై ప్రభుత్వం అందించే పధకాలగురించి వివరించారు. ప్రభుత్వ పధకాలు సక్రమంగా రైతులకు అందుతున్నాయా లేదా ఆరా తీసారు. రైతులు పండించిన పంట అమ్ముకొనేందుకు ప్రభుత్వం ధాన్యానికి మంచి ధర కల్పించిందని ప్రతి ఒక్క రైతు రైతు భరోసా కేంద్రంలోధాన్యం కొనుగోలుకై నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో పిడుగురాళ్ళ మండల వ్యవసాయ అధికారి యన్.శ్రీనివాస్‌రెడ్డి, పిడుగురాళ్ళ జడ్పిటిసీ జంగా వెంకటకోటయ్య, వీరాపురం గ్రామ సర్పంచ్ సుంకరవిజయరామారావు, ఎంపిటిసీ రమేష్, పిడుగురాళ్ళ మండల అభివృద్ధి కమిటి ఛైర్మన్ ముడేల వెంకటేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ సహాయకులు శ్రీమతి ప్రియాంక మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## జూనియర్ సివిల్ కోర్టు నందు న్యాయ అవగాహనా సదస్సు

**పిడుగురాళ్ళ, నవంబర్ 9, ప్రభాతవార్త:** న్యాయ సేవలు దినోత్సవం సందర్భంగా బుధవారం పిడుగురాళ్ల పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్డు నందు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ యమ్.మురళీగంగాధర్‌రావు న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించ డం జరిగింది. ఈ సదస్సులో ప్రజలకు ఉచిత న్యాయ సహాయం పొందడానికి ఎవరెవరు అర్హులో ఏవిధంగా పొందవచ్చునో అని న్యాయపరమైన అంశాలు తెలియజే సారు. మరియు లీగల్ సర్వీసెస్ అధారిటి యొక్క ముఖ్య ఉద్వేశం గూర్చి తెలియజేసారు. ఇంకా ఈ సదస్సులో సీనియర్ న్యాయాధికారి వై.వెంకటేశ్వర్లు సివిల్ చట్టాల గురించి కోపూరి వెంకటేశ్వర్లు, క్రిమినల్ చట్టాల గురించి గణపతినీ డి.రమేష్ ఉచిత న్యాయ సేవల గురించి పి.నవ్య మహిళా చట్టాల గురించి తెలియజేసారు. ఈ సదస్సులో పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.



## రైతు భరోసా కేంద్రాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**దాచేపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త:** రైతు భరోసా కేంద్రాలు అందించే సేవలను పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ శ్రీసాయి మార్కొండరెడ్డి అన్నారు. మండలంలోని నడికూడి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు అందించే పథకాలు, సేవల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యాక్రమం లో రైతులు వారికి ఇండివిడ్యువల్‌గా తైవాన్ స్ప్రేయర్స్ కావాలని తెలియజేసారు. ఈ సాయి మార్కండరెడ్డి రైతులు తెలియజేసిన సమస్యల గురించి వివరంగా తెలుగుకొన్నారు. ఈ సమస్యలన్ని పరిష్కరించే విధంగా బోర్డు మీటింగ్‌లో చర్చిస్తామన్నారు. ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయధికారిణి డి.పాపకుమారి మాట్లాడుతూ పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ గురించి అదేవిధంగా వివిధ పంటలలో ఆశించే తెగుళ్ళు వాటి నివారణ గురించి తెలియజేసారు. ఈ కార్యాక్రమంలో దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్మన్ మునగా రమాదేవి భర్త పున్నారు. జడ్పిటీసీ మూలగొండ్ల కృష్ణకుమారి భర్త ప్రకాష్‌రెడ్డి, అగ్రి అడ్వైజర్ బోర్డు కన్వీనర్ జాకీర్‌హుస్సేన్ మాజీ జెడ్పిటీసీ శివన్నారాయణ, అన్ని గ్రామాల విఏఏలు, విహెచ్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.



## 'పెద్దనోట్ల రద్దు దేశ జనానికి ఒకపెద్ద పీడకల'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 8, ప్రభాతవార్త :**

పెద్దనోట్ల రద్దు దేశ జనానికి ఒక పెద్ద పీడకల, నవంబర్ 8కి ఈ కార్యక్రమానికి ఆరేళ్ళు పూర్తయిన సందర్భంగా అవగాహన సంస్థ ఆధ్వర్యంలో చర్చ నిర్వహించారు. పెద్దనోట్ల రద్దు జనానికి ఒక పెద్ద పీడకల అని, పాలకుల ఘోరవైఫల్యం అని ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలేవి నెరవేరకపోగా నల్లధనం నిల్వదారులకే పెద్దనోట్ల రద్దు ఉపయోగపడిందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా గోష్టిలో పాల్గొన్న విశ్లేషకులు, మేధావులు అభిప్రాయపడ్డారు. చర్చలో విద్యావేత్తలు, విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ పెద్దనోట్ల రద్దు లక్ష్యం సాధించబడిందా; అనే అంశంపై ఆరు సంవత్సరాల తర్వాత ఐదుగురు జడ్జిలతో కూడిన సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఏర్పాటైందని తీరు ్ర తీరు తెన్నులు ఎలా ఉన్నప్పటికీ పెద్దనోట్ల రద్దు నిర్ణయ ఫలితాలు పర్యవసానాల మంచిచెడ్డల గురించి జరిగే చర్చలో అనేక అంశాలు వెలుగులోనికి వసా్తయన్నారు. విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ కార్డులు, యుపిఐ లావాదేవీలు పెంచేందుకు ఏ దేశంలో కూడా ఇలా పెద్దనోట్ల రద్దు వంటి పిచ్చి పనులు చేయలేదన్నారు. చర్యలో వెంకటరత్నం, సుబ్బారెడ్డి ప్రసంగించారు.




## సిఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**గుంటూరు క్రైం, నవంబరు 9, ప్రభాతవార్త:**

ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లును బుధవారం జిల్లా కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు జిల్లా స్థాయి అధికారులతో కలసి పోలీసు పేరేడ్ గ్రౌండ్, మెడికల్ కాలేజి, వెంకటేశ్వర విజ్ఞాన మందిరాన్ని వారు సందర్శించారు. తొలుత పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో



హెలిపాడ్‌ను పరిశీలించారు. అనంతరం వెంకటేశ్వర విజ్ఞాన మందిరానికి, మెడికల్ కళాశాలనుసందర్శించారు. వైద్య కళాశాలలో పైలాన్ ఆవిష్కరణ ప్రదేశాన్ని పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో కార్యక్రమాల నిర్వహణ, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు గురించి సమీక్షించారు.

**నగరంలో ట్రాఫిక్ మళ్లింపు**

సీఎం సభ సందర్భంగా నగర ప్రాంతంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు ట్రాఫిక్ డీఎస్పీ రమణకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమెన్స్ కళాశాల నుంచి హిందూ కళాశాల, వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వైపు ఎలాంటి వాహనాల రాకపోకలకు అనుమతిలేదన్నారు. అలాగే బస్టాండ్, మార్కెట్ వైపు నుంచి హిందూ కళాశాల వైపు వాహనాలరాకపోకలకు అనుమతి లేదన్నారు. కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ నుంచి జిల్లా కోర్టు, రమేష్ హాస్పటల్ వైపుకు వాహనాల అనుమతి లేదని సూచించారు. కంకరగుంట బ్రిడ్జి మీదగా వచ్చే వాహనాలను కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ నుంచి కలెక్టర్ బంగ్లా మీదగా మస్తాన్ దర్గా, ఎత్తురోడ్డు వైపుకు మళ్లిస్తున్నట్లు సూచించారు. అరండల్‌పేట వైపు నుంచి వచ్చే వాహనాలుఉమెన్స్ కళాశాల మీదగా నాజ్ సెంటర్, కృష్ణమహల్ రోడ్డు నుంచి జిన్నా టవర్ మీదగా బస్టాండ్ వైపుకు మళ్లించనున్నట్లు డీఎస్పీ వివరించారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం సీఎం సభ అయిపోయేంత వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆయన వెల్లడించారు.

## 'వికాస' ఎన్నికల ప్రచారం ముమ్మరం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 9, ప్రభాతవార్త :**

ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తామంటూ వర్సిటీలో ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు స్పష్టం చేస్తున్నారు. ఈ నెల 11వ తేదిన జరగనున్న వికాస ఎన్నికలకు బరిలో నిలిచిన గులాబీ ప్యానల్, రెండాకుల ప్యానల్ అభ్యర్థులు ప్రచారం వేగం పెంచారు. ఉద్యోగుల ఉన్న విభాగాలకు వెళ్ళి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ముఖ్యంగా గులాబీ ప్యానల్ అభ్యర్థులు ఒక గుంపుగా కదులుతూ అందర్ని ఆకట్టుకుంటున్నారు. ఉదయం ఆయా గ్రామాల్లో ఓటర్లుగా ఉన్న ఉద్యోగుల ఇళ్ళకు వెళ్ళి ప్రచారం చేస్తున్నారు. అనంతరం యూనివర్సిటీకీ వచ్చి ఓట్లు అర్థిస్తున్నారు. ప్రచారంలో రెండాకుల ప్యానల్ కూడా తమదైన శైలిలో ప్రచారం చేస్తుంది. అయితే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగుల ప్రచారంలో గులాబీ ప్యానల్ ముందుందని వార పోటీలో నిలిచిన అభ్యర్థులందరూ కలసి ప్రచారం చేస్తున్నారని అది వారికి కలిసొచ్చే అంశంగా పేర్కొంటున్నారు. నిరంతరం ఓట్ల వేటలో అభ్యర్థులు ఉండడం గమనార్హం ఉద్యోగ సంక్షేమం కు యూనివర్సిటి పాలకుల నుంచి స్నేహపూర్వక వాతావరణం క ల్పించి సమస్యల పరిష్కారానికి నిరంతరం అహర్నిశలు కృషిచేస్తామంటున్నారు. ఎల ్లప్పుడూ అందుబాటులో ఉంటామంటూ హామీలు ఇస్తున్నారు. ఇక రెండాకుల ప్యానెల్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇదే క్రమంలో తమకు ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఉద్యోగులకు పాలకులకు మధ్య మంచి సంబంధాలు ఏర్పాటుచేస్తామని పేరొ ్కంటున్నారు. కాగా శుక్రవారం జరిగే వికాస ఎన్నికల్లో గతంలో మాదిరి గులాబీ గుభాళిస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తున రెండాకుల ప్యానల్ కూడా విజయవకాశాలు మాకు ఉన్నాయంటూ ప్రచారం చేస్తున్నారు.



## జస్టిస్ చంద్రచూడ్‌కు 'అవగాహన' అభినందన

**గుంటూరు కల్చరల్, నవంబర్ 9, ప్రభాతవార్త :** నిబద్ధత, నిజాయితీ, ప్రగతిశీలత కలి ్గన న్యాయమూర్తిగా ప్రఖ్యాతిచెందిన జస్టిస్ ధనుంజయ యశ్వంత్ చంద్రచూడ్ భారత సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా న్యాయవ్యవస్థను వెలెత్తి చూపలేని ఉన్నతస్థితిలో ఆయన నిలపగలరని దేశప్రజలందరూ ఆశిస్తున్నారని అవగాహన సంసథ సభ్యులు అశాభావం తెలిపారు. సీనియర్ అర్థశాస్త్ర అధ్యాపకులు సిహెచ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థ సారధిగా భాద్యత చేపట్టిబోతున్న జస్టిస్ చంద్రచూడ్ పై పెద్ద బాధ్యతే ఉందని దేశప్రజలు ఆయనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. విశ్రాంత అధికారి కెవైడి మల్లేశ్వరరావు మాట్లాడుతూ చంద్రచూడ్ ఇప్పటివరకు అన్ని స్థాయిల్లోనూ తన ప్రగతిశీల భావాన్ని తన వాదనల్లో తీర్పుల్లోనూ ప్రతిఫలిస్తూనే ఉన్నారన్నారు. సమావేశంలో నాయకులు మురళీకృష్ణ, సిహెచ్ ప్రసాద్‌లు ప్రసంగించారు.




## కవి కులగురువు మహాకవి కాళిదాసు

### : డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మీ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 9, ప్రభాతవార్త :**

సంస్కృత సాహిత్య వినీలాకాశంలో ధృవతారగా వెలిగిన మహాకవి కాళిదాసు కవి కుల గురువుగా విఖ్యాతి నారి ్జంచాలని ప్రముఖ సాహితీవేత్త రచయిత్రి డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక హిందూ కళాశాల సంస్కృత విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ సంస్కృత కవి దిగ్గజం మహాకవి కాళిదాసు జయంతి ఘనంగా జరిపారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ పిఎం ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న డాక్టర్ నాగరాజ్యలక్ష్మీ మాట్లాడుతూ సంస్కృతంలో కాళిదాసు రచించిన కావ్యాలలో రఘువంశము, కుమార సంభవము, నాటకాల్లో అభిజ్ఞాన శాకుంతలము ప్రఖ్యాతి గాంచాయిన చెప్పారు. కాళిదాసు తన రచనలలో ఉపమాలంకార ప్రయోగాలు చేయడంలో సిద్ధహస్తులను ప్రశంసించారు. కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ యల్లాప్రగఢ మల్లికార్జునరావు, అధ్యాపకులు డాక్టర్ ఆలూరి నటరాజకుమారి ,మతుకుమల్లి తపతీ కిరణ్ సంస్కృత, తెలుగు విభాగాల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.



## 'విద్యార్థులు ఎన్‌సిసిలో చేరాలి'

**పెదనందిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త :**

కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ పెదనందిపాడు కళాశాలకు బుధవారం 23(ఎ) బెటాలియన్ ఎన్‌సిసి చీరాల కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతం ఆదేశాల మేరకు పెదనందిపాడు పిఎఎస్ కాలేజికి బిహెచ్‌ఎంపి ఢిల్లేశ్వరరావు హవిల్దార్ రిషిపాల్, ఎన్ సిసి ఆఫీసర్ కెప్టెన్ పాతూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2022-23విద్యా సంవత్సరంలో ఎన్‌సిసి న్యూ ఎన్‌రోల్ మెంట్ బుధవారం కళాశాలలో కొందరు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఎన్‌సిసిలో చేరడం వలన క్రమశిక్షణ, నాయకత్వం విలువలు పెరుగుతాయని, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కెప్టెన్ పాతూరి శ్రీనివాస్ వివరించారు. పిఎఎస్ కళాశాల సీనియర్ షేక్ మహబూబ్ సుభాని 2019సంవత్సరంలో ఎన్‌సిసి సర్టిఫికేట్ సాధించడం వలన ఆర్మీ జాబ్‌కు ఈవెంట్స్ మెడికల్ రాత పరీక్ష లేకుండా ఉద్యోగం సాధించాడు. అలానే ముగ్గురు ఎన్‌సిసి విద్యార్థులు 2022సంవత్సరంలో నెల్లూరు లో జరిగిన ఆర్మీ ర్యాలీలో ఈవెంట్స్ మెడికల్ అయిపోయి ఈనెల 13న జరగనున్న రాత పరీక్షకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఎన్‌సిసికి సహాయ సహకారాలు అందిస్తున్న కళాశాల ప్రెసిడెంట్ కాళహస్తి సత్యనారాయణ ఏఎస్‌పి రిటైర్డ్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ లావు రత్తయ్య, ట్రెజరర్ లావు ఆదిశేషయ్య, కళాశాల పాలకవర్గ సభ్యులు ప్రిన్సిపాల్ జి.వీరరాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ కె.ప్రతాప్‌కుమార్, ఎన్‌సిసి అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు.



## 'ఎస్సీ,ఎస్టీ జాతీయ ఆర్థికాభివృద్ధి సంస్థలను పునఃప్రారంభించాలి'

**గుంటూరు విద్య, నవంబర్ 9, ప్రభాతవార్త :**

జాతీయ సఫారి కర్మచారి ఆర్థికాభివృద్ధి సంస్థ, జాతీయ ఎస్సీ ఆర్థికాభివృద్ధి సంస్థలను తిరిగి ప్రారంభించాలని దళిత బహుజన రిపోర్ ్స సెంటర్ ప్రతినిధులు చుక్క శామూ ్యల్ అనిల్‌కుమార్, మాతంగి హేమలత, రాజశేఖర్, డిస్ట్రిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డి.చంద్రనాయక్‌లు కలసి ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కుంభ రవిబాబుకు బుధవారం బుడంపాడు గ్రామంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమరి ్పంచారు. శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎసీ ్స, ఎస్టీ బాల బాలికలకు ప్రత్యేక గురుకుల డిగ్రీ కళాశాలల నిర్మాణానికి రూ.100కోట్ల నిధులు కేటాయించాలని, గ్రామస్థాయిలో స్మశాన వాటికలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను బడ్జెట్లో కేటాయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సాగుదారుల చట్టం 2019పటిష్టంగా అమలుచేసి ఎసీ ్స, ఎస్టీ కౌలు రైతులందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్టీలు మరియు చిత్తు కాయితాలు ఏరుకొని జీవనం కొనసాగిస్తున్న వారితో కలసి ఛైర్మన్‌కు వినతిపత్రాన్ని సమరి ్పంచడం జరిగింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14